
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
అమరావతి కృష్ణా
గురువారం 31 ఆగస్టు 2017

● అర్జున జ్యోతికి ఘన స్వాగతం



ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీగా వస్తున్న జ్యోతి సురేఖకు అభినందనలు తెలుపుతున్న యువతులు
7



20

ఆశాజనకం

- పూర్తికావచ్చిన ఖరీఫ్ రుణాలు
- 3,700 కోట్ల పంట రుణాల పంపిణీ
- అరకొరగానే కౌలు రుణాలు
- ఇంకా రెండు నెలలే గడువు



ఈ ఏడాది ఖరీఫ్ రుణాలు లక్ష్యాలకు తగ్గట్టుగా ఆశాజనకంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో మొత్తంగా రూ.4,500 కోట్ల పంట రుణాలు రైతులకు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ. 3,700 కోట్ల మేర పంపిణీ పూర్తయింది. సాధారణ పంట రుణాల పంపిణీ ముందంజలో ఉండగా కౌలు రైతులకు మాత్రం అరకొరగానే బ్యాంకు రుణాలందుతున్నాయి. అక్టోబరుతో గడువు ముగియనున్నందున రుణ పంపిణీ మరింత వేగవంతం కావాల్సి ఉంది.
3 లో

రేషన్ కార్డుల పునరుద్ధరణ



- జిల్లాలో 1,637 కార్డులు..
- గుంటూరు జిల్లాలో 4,823
- ఆరు సూత్రాలతో రద్దయిన కార్డుల పరిశీలన
- ప్రజల అభ్యర్థన మేరకు ద్విచక్ర వాహనదారులకు ఊరట

ఆరు పాయింట్ల పరిశీలన (సిక్స్ పాయింట్ వెరిఫికేషన్) ప్రక్రియలో భాగంగా అమరావతి రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తొలగించిన రేషన్ కార్డులను తిరిగి పునరుద్ధరిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ బుధవారం నిర్ణయం తీసుకుంది. జిల్లాలో 1,637 రేషన్ కార్డులను, గుంటూరు జిల్లాలో 4,823 రేషన్ కార్డులను పునరుద్ధరించింది. కృష్ణాజిల్లాకు సంబంధించి మొత్తం 3,824 మంది కుటుంబ సభ్యులు, గుంటూరు జిల్లాకు సంబంధించి 12,027 మంది కుటుంబ సభ్యులు చౌక డిపోల నుంచి యథావిధిగా నిత్యావసరాలను తీసుకునే వెసులుబాటును కల్పిస్తూ పౌరసరఫరాల శాఖ బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది.
7 లో

వర్షార్పణం



తడవటంతో మొలకలు

భారీగా దెబ్బతిన్న పెసర, మినుము

● బూజు పట్టి రంగు మారిన గింజలు ● గింజల నుంచి మొలకలు
● రూ.15 కోట్లకు పైగా నష్టం ● రైతు కంట కన్నీరు

అధిక వర్షాల వల్ల జిల్లాలో పెసర, మినుము రైతులకు 15 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. పంట కోయాల్సిన తరుణంలో మూడు వారాల నుంచి రోజూ పడుతున్న వర్షాలు నట్టేట ముంచాయి. పంట పుష్కలంగా పండినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. తేమ ఆరకపోవటం వల్ల కాయలు బూజు పట్టాయి. గింజల రంగు కూడా మారిపోయింది. గింజల నుంచి మొలకలు వచ్చాయి. ఇళ్లకు చేరాల్సిన పంట సర్వనాశనం కావటంతో రైతులకు కన్నీళ్లు మిగిలాయి. చేల నుంచి బస్తాలతో తీసుకువెళ్లాల్సిన రైతులు పెసర, మినుము గింజలను ఏరుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.
19 లో



బూజు పట్టి రంగు మారిన పెసలు



చలో .. సింగపూర్ !

- అంతర్జాతీయ సర్వీసులకు తొలి అడుగు ...
- స్కూట్ ఎయిర్ వేస్ ఆసక్తి !
- సీఎంఓ కార్యాలయానికి ప్రతిపాదన
- ఎయిర్‌పోర్టు అధికారులతో త్వరలో సమావేశం

6

వనామీ
మృత్యువాత



వాతావరణం మార్పులతో ఆక్వా రైతు కుదేలు
12

పీఏసీఎస్‌లకు మైక్రో ఏటీఎంలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) అన్నిటికీ త్వరలో మైక్రో ఏటీఎంలను అందచేయనున్నట్లు ఆప్కాబ్ వైస్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడలోని సహకార కేంద్ర బ్యాంక్‌లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పీఏసీఎస్‌లకు మైక్రోఏటీఎంల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని 435 పిఏసీఎస్‌లకు గాను తొలివిడతగా 50 పీఏసీఎస్‌లకు మైక్రో ఏటీఎంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో ఏటీఎంల ద్వారా రోజుకు రూ 50 వేల వరకు నగదు లావాదేవీలు నిర్వహించుకునే అవకాశం ఉందన్నారు. అయితే ఒక ఖాతాకు రూ 5000 మేరకే పరిమితి విధించామని తెలిపారు. ప్రధానంగా నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి మైక్రో ఏటీఎంలు ఉపకరిస్తాయని తెలిపారు. నాబార్డ్ జనరల్ మేనేజర్ రఘుపతి, ఆప్కాబ్ ఎండీ తులసి ప్రసాద్, ఆప్కాబ్ జీఎం భానుప్రసాద్, కృష్ణా డీసీసీబీ డీజీఎం ఎన్.రంగ ప్రసాద్, ఏజీఎం ప్రభ పాల్గొన్నారు.

'సంపద కేంద్రాలు' ఏర్పాటు చేయాలి : కలెక్టర్

విజయవాడ : గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు ఏర్పాటు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారు. అమరావతి కన్వెన్షన్‌లో బుధవారం మండల స్థాయి అధికారులకు ఘన వ్యర్థ పదార్థాల కేంద్రాల ఏర్పాటుపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించే సాలిడ్ వేస్ట్ ప్రాసింగ్ కేంద్రాలు అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కేంద్రాలను వర్మీ కంపోస్టు కేంద్రాలుగా ఉపయోగించి పంచాయతీల ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కేంద్రాలతో పంచాయతీలకు లక్షల్లో ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామ సభలు నిర్వహించి సంపద కేంద్రాల ప్రాధాన్యతను వివరించాలన్నారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు భూములు కేటాయించి, జిల్లా వ్యాప్తంగా 970 గ్రామ పంచాయతీల్లో డిసెంబర్ నాటికి ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ ఎడిషనల్ కమిషనర్ పి.ఆర్. సుధాకర్, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవో ఎం.చక్రపాణి, పి.సాయిబాబు, ఎస్.హరీష్, మండల ఎంపీడీఓలు, తాహసీల్దార్లు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బంగారుతల్లి ఎక్కడ?

- 2013 కాంగ్రెస్ హయాంలో పథకం ప్రారంభం
- రెండేళ్ల నుంచి నిలిచిన సేవలు
- టీడీపీ హయాంలో మా ఇంటి మహాలక్ష్మిగా మార్పు
- గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోకి మారుస్తూ జీవో
- తమకు ఆదేశాలు అందలేదంటున్న మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు



(నూజివీడు టౌన్): పుట్టిన ఆడబిడ్డను తల్లిదండ్రులు భారంగా భావించకుండా బంగారుతల్లి పుట్టిందన్న భావన కల్పించాలనే ఉద్దేశంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన బంగారుతల్లి పథకం నేడు వన్నె తగ్గుతోంది. నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి 2013 ఆగస్టులో బంగారుతల్లి పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం అదే సంవత్సరం మేనెల 1వ తేదీ నుంచి అమల్లోకి రాగా ప్రతి ఆడబిడ్డకు వర్తించేలా రూపొందించారు. అనంతరం కొన్ని నెలలకే ఆ పథకం మసకబారింది. ఆ పథకంలో మొదటి విడత పేరును నమోదుచేసుకున్నవారికి నిధులు మంజూరవ్వగా రెండోవిడత నమోదుచేసుకున్న వారికి ఎటువంటి ప్రోత్సాహం అందలేదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం బంగారుతల్లి పథకాన్ని మా ఇంటి మహాలక్ష్మిగా మార్చి గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోకి మారుస్తూ జీవోను జారీచేసింది. అయితే గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు మా ఇంటి మహాలక్ష్మి పథకం మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలోకి వెళ్ళిందని తల్లిదండ్రులకు చెప్తుండగా మాకు ఎటువంటి ఆదేశాలు అందలేదని, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో సంబంధిత పథకం ఎవరిపరిధిలో ఉందో తెలియక తల్లిదండ్రుల్లో అయోమయ పరిస్థితి నెలకొంటోంది. అయితే గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోని బంగారుతల్లికి సంబంధించిన వెబ్‌సైట్ గత రెండుసంవత్సరాలుగా నిలిచిపోవడం విశేషం.



పథకం తీరు ఇదీ

బిడ్డపుట్టిన వెంటనే ఈ పథకం కింద 21రోజుల్లో పేరు నమోదు చేయించాలి. అలా నమోదు చేయించిన వెంటనే బిడ్డ తల్లి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం రూ.2,500 జమ చేస్తోంది. బిడ్డకు రెండుసంవత్సరాలు వచ్చేవరకు ఏడాదికి వెయ్యిచొప్పున రూ.2వేలు, మూడుసంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు ఏడాదికి రూ.1500 చొప్పున అందజేస్తారు. పాఠశాలలో చేరిన తరువాత 1 నుంచి 5వ తరగతి వరకు ఏటా రూ.2వేలు విద్యార్థిని పేర బ్యాంకు ఖాతాలో జమవుతాయి. 6,7,8 తరగతుల్లో రూ.2వేలు, 9,10 తరగతులు చదివే సమయంలో సంవత్సరానికి రూ.3వేలు ఇస్తారు. బిడ్డ 21 సంవత్సరాలు పూర్తి అయ్యేసరికి ఈ పథకం కింద మొత్తం రూ.2,05,000 లబ్ధి చేకూరుతుంది.

రెండున్నర ఏళ్లుగా నిలిపివేత

నూజివీడు క్లష్టర్‌పరిధిలోని ఆగిరిపల్లి, బాపులపాడు, గన్నవరం, ముసునూరు, నూజివీడు మండలాల్లో మొత్తం బంగారుతల్లి పథకం కింద రూ.3,353 మంది లబ్ధి చేకూరగా, ఈ పథకం మహాలక్ష్మిగా రూపాంతరం చెందిన తరువాత 2015 మార్చినుంచి వెబ్‌సైట్ పనిచేయటం లేదు. బిడ్డపుట్టిన 21రోజుల్లోపు పేరు నమోదుచేస్తేనే పథకం మంజూరుకు అర్హత లభిస్తుంది. నేటికి ఆ పథకం వెబ్‌సైట్ పనిచేయకపోవడంతో నూజివీడు ఐసీడీఎస్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు మండలాల్లో ఇప్పటికి 3,900మంది చిన్నారులు ఈ పథకం ద్వారా ఎటువంటి లబ్ధిని పొందలేకపోయారు.

మా ఇంటిమహాలక్ష్మి సమాచారం లేదు

మా ఇంటి మహాలక్ష్మి పథకం మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోకి మారినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి మావద్ద ఎటువంటి సమాచారం లేదని, గ్రామీణాభివృద్ధిశాఖ (వెలుగు) ఏరియా కోఆర్డినేటర్ జీవనజ్యోతి పేర్కొన్నారు. మరోవైపు తమకు సైతం ఎటువంటి ఆదేశాలు లేవని, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ మంగమ్మ సైతం పేర్కొనటం విశేషం.

అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు పరశురామయ్య

- ఆర్థిక సాయం అందించే దాతల కోసం ఎదురుచూపు
- ముఖ్యమంత్రిని కలిసే ఆలోచనలో గ్రామపెద్దలు


జాతీయస్థాయిలో విజేతగా నిలిచిన కొల్లాటి పరశురామయ్య

కృత్తివెన్ను : అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు మండల యువకుడు ఎంపికై, తన సత్తాను చాటుకున్నాడు. మండల పరిధిలోని మాట్లం గ్రామానికి చెందిన కొల్లాటి పరశురామయ్య వాలీబాల్ ఆటలో అంచలంచెలుగా ఎదిగి, ఔరంగాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ఆడి, విజయం సాధించినట్లు ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. ఈ విజయంతో థాయ్‌లాండ్‌లో జరిగే అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. మాట్లం హైస్కూల్‌కు చెందిన పూర్వవిద్యార్థి పరశురామయ్య వాలీబాల్ ఆటలో అంతర్జాతీయ స్థాయికి వెళ్ళటం తమకెంతో సంతోషం కలిగిస్తుందని, ఆ పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. అయితే పేదరికంలో ఉన్న పరశురామయ్య అంతర్జాతీయస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే స్థోమత లేక దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నట్లు సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. త్వరలో గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రిని కలిసే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. దాతలెవరైనా ముందుకొచ్చి, సహాయం అందిస్తారన్న ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : సెప్టెంబర్ 10 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 27 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం:అక్టోబర్ 30వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను గురువారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

ఆశాజనకం....

● పూర్తికావచ్చిన ఖరీఫ్ రుణాలు ● 3700 కోట్ల పంట రుణాలు పంపిణీ
● అరకొరగానే కౌలు రుణాలు ● ఇంకా రెండు నెలలే గడువు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం) ఈ ఏడాది ఖరీఫ్ రుణాల పంపిణీ మెరుగ్గానే ఉంది. అక్టోబరుతో గడువు ముగియనున్న నేపథ్యంలో రుణ పంపిణీ మరింత వేగవంతం కావాల్సి ఉంది. ఖరీఫ్ సాగుతో పాటు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడికి బ్యాంకు రుణాలు సమకూరుతున్నాయి. ఫలితంగా గతం కంటే మిన్నగా ఈ ఏడాది పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుత సీజన్‌లో 3.30 లక్షల హెక్టార్లలో సాధారణ సాగు జరగాల్సి ఉండగా ఇప్పటికే మూడు లక్షల హెక్టార్లకు పైబడిన విస్తీర్ణంలో సాగుపూర్తి కావడం గమనార్హం. ముఖ్యంగా వరి (సార్వా) సాగు లక్ష్యానికి చేరువలో ఉంది.

వరి పంట సాధారణ సాగు విస్తీర్ణం 2.35 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటికి 2.29 లక్షల హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయి. మిగిలిన విస్తీర్ణంలో పత్తితో పాటు ఇతర పంటలు సాగు చేస్తున్నారు.

సాగుకు తగ్గట్లుగా...

సాగుకు తగ్గట్టుగానే పంట రుణాల పంపిణీ కానవస్తోంది. ఖరీఫ్‌లో 4500 కోట్ల పంట రుణాలు లక్ష్యం కాగా ఇప్పటికి 3700 కోట్లు పంపిణీ చేశారు. 4 లక్షలకు పైబడిన రైతులకు రుణాలు అందాయి. మొత్తం 4500 కోట్లలో అత్యధికంగా సాధారణ పంట రుణాలు, టర్మ్‌లోన్స్ అధికంగా ఉన్నాయి. సాధారణ పంట రుణాలు (భూ యజమానులుగా ఉన్న రైతులకు ఇచ్చే పంటరుణాలు) ఈ ఖరీఫ్‌లో 3210 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2961 కోట్లు పంపిణీ చేశారు. ఈ రుణాలు పొందిన రైతుల సంఖ్య 3.68 లక్షలుగా ఉంది. అలాగే టర్మ్‌రుణాలు (గోల్డు లోన్స్) ప్రస్తుత సీజన్‌లో ఇప్పటివరకు 663 కోట్ల రూపాయలను 28,408 మంది రైతులకు అందజేశారు. ఈ రెండు రకాల పంపిణీ ఆశాజనకంగానే ఉండగా కౌలు రుణాలే అరకొరగా ఉన్నాయి.

కౌలు రుణాలు నామమాత్రమే

ఖరీఫ్‌లో భాగంగా కౌలు రైతులకు పంపిణీ చేయాల్సిన బ్యాంకు రుణాలు మొక్కుబడి కార్యక్రమంగా జరుగుతోంది. ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నప్పటికీ కౌలుదార్లకు పంటరుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు అంతగా ముందుకు రావడం లేదు. ఏళ్ళ తరబడి ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. వీరి కోసం ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం కానరావడం లేదు. కౌలుదార్లకు నేరుగా పంట రుణాలు ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకర్లు చెప్పడంతో అందుకు ప్రత్యామ్నయ మార్గాలు చూపడం జరిగింది. దానిలో భాగంగానే దాదాపు 2010 నుంచి కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు పంపిణీ చేస్తున్నారు. ఆ కార్డులు సైతం అరకొరగా పంపిణీ కావడం, వాటిపట్ల బ్యాంకర్లు అంతగా స్పందించక పోవడం వంటి అంశాలు చోటు చేసుకుంటున్నాయి. ఆ కార్డులతో పాటు ఇపుడు కౌలుదార్లకు నేరుగా వ్యవసాయశాఖ అధికారులే బ్యాంకు రుణాలకు అవసరమైన గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నారు. సంబంధిత కార్డులు పుష్కలంగా జారీ చేసినా బ్యాంకు రుణాలు మాత్రం గడప దాటడం లేదు. ప్రస్తుత పంపిణీ ఇందుకు నిదర్శనంగా ఉంది.

ఖరీఫ్‌లో సుమారు 550 కోట్ల రూపాయలు కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 20.19 కోట్లు మాత్రమే పంపిణీ జరిగింది. రెవెన్యూశాఖ పంపిణీ చేయాల్సిన రుణ అర్హత గుర్తింపు కార్డులు సైతం లక్ష్యానికి తగ్గట్టుగా జరగలేదు. 65 వేల కార్డులు లక్ష్యం కాగా వాటిలో 35 వేల కార్డులు మాత్రమే పంపిణీ చేశారు. వీరిలో బ్యాంకులు కనికరించి రుణాలు ఇచ్చిన వారి సంఖ్య కేవలం 3862 గా ఉంది. వీరికిగాను 16.17 కోట్లు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ద్వారా నేరుగా పంపిణీ జరుగుతున్న కౌలు గుర్తింపుకార్డులు లక్ష్యానికి మించి పంపిణీ చేసినా రుణాలు మాత్రం నామమాత్రంగానే అందుతున్నాయి. ఈ కార్డులు ప్రస్తుత సీజన్‌లో 50 వేల మంది కౌలు రైతులకు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ఉండగా ఇప్పటికే 52 వేల కార్డులు పంపిణీ జరిగింది.

కార్డుల పంపిణీ ఘనంగా ఉండగా రుణ పంపిణీ మాత్రం డల్‌గా ఉంది. 52 వేల మందిలో 4679 మంది కౌలు రైతులకు ఇప్పటి వరకు 14.02 కోట్ల బ్యాంకు రుణాలు అందించారు. వీటితో పాటు రైతుమిత్ర గ్రూపులకు అరకొరగానే రుణ పంపిణీ జరుగుతోంది. జిల్లాలో పదివేల గ్రూపులు లక్ష్యం కాగా ఇప్పటికి రుణాలు పొందిన గ్రూపుల సంఖ్య 2265 గా ఉంది. ఈ గ్రూపులకు బ్యాంకుల నుంచి పంపిణీ చేసిన రుణాలు 49.12 కోట్లుగా ఉన్నాయి.

ఖరీఫ్ రుణ లక్ష్యాలు - పంపిణీ (కోట్లలో)

రుణాలు	లక్ష్యం	పంపిణీ	రైతులసంఖ్య
సాధారణరుణాలు	3210	2961	368078
గోల్డు రుణాలు	-	663	28408
కౌలురుణాలు	550	20.19	8541
రైతుమిత్రగ్రూపులు	7680	49.12	29349

మూడు షిఫ్టుల్లో పనిచేయండి

పాములలంకలో వైద్యులకు డీఎంఅండ్‌హెచ్‌వో సూచన



ప్రత్యేక వైద్య శిబిరంలో రోగులను పరామర్శిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో శాస్త్రి

పాములలంక(తోట్లవల్లూరు): మండలంలోని పాములలంక ప్రత్యేక వైద్య శిబిరంలో మూడు షిఫ్టుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని డీఎంఅండ్‌హెచ్‌వో టి.వి.ఎస్.ఎన్. శాస్త్రి అన్నారు. పాములలంక ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. డాక్టర్ గోపాలనాయక్‌తో మాట్లాడి గ్రామంలో పరిస్థితులపై చర్చించారు. జ్వరాలు తగ్గుముఖం పట్టాయని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలనాయక్ వివరించారు. బుధవారం 30 మంది ఓపీ రోగులు రాగా ఇద్దరు మాత్రమే జ్వరం బాధితులు నమోద య్యారని చెప్పారు. ఇద్దరిని విజయవాడ తరలించామని తెలిపారు. అయితే డాక్టర్లు మూడు షిఫ్టులుగా పనిచేసి వైద్య సేవలందించాలని శాస్త్రి సూచించారు. డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని చెప్పారు. మందులు సమృద్ధిగా ఉన్నాయని శాస్త్రి చెప్పారు. గ్రామంలో జ్వరాలు అదుపులోనే ఉన్నాయని, ప్రజలు భయపడాల్సిన పరిస్థితులు లేవని భరోసా ఇచ్చారు.

బిల్లుల చెల్లింపులో ఆంక్షలు లేవు

జిల్లా ట్రెజరీ అధికారి నాగమహేష్

అవనిగడ్డ: ప్రాధాన్యత క్రమంలో అంశాలను బట్టి బిల్లులు చెల్లిస్తామని, బిల్లుల చెల్లింపుకు ఎలాంటి ఆంక్షలు లేవని జిల్లా ట్రెజరీ అధికారి వి.నాగమహేష్ తెలిపారు. బుధవారం స్థానిక సబ్‌ట్రెజరీ కార్యాలయంలో రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 18 ట్రెజరీలు పనిచేస్తున్నాయని, జిల్లాలోని బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాత భవనాల మరమ్మతులకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని, స్థలం కేటాయిస్తే కొత్త భవనాలు నిర్మించటానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మైలవరం, విస్సన్నపేట, ఉయ్యూరులో సబ్ ట్రెజరీ కార్యాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయం రికార్డుల వివరాలను ఎస్‌టీవో సురేష్‌ను అడిగి తెలుసుకున్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా ట్రెజరీ అధికారి వి.నాగమహేష్ నాగమహేష్

ఏఎన్ఆర్ కళాశాల స్వయం ప్రతిపత్తి పరిశీలనకు

యూజీసీ బృందం రాక



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు

గుడివాడ (రాజేంద్ర నగర్): అక్కినేని నాగేశ్వరరావు కళాశాల 67 సంవత్సరాలుగా వివిధ రకాల కోర్సులతో విద్యావ్యాప్తికి కృషి చేస్తూ ప్రస్తుతం స్వయంప్రతిపత్తి హోదాకు దరఖాస్తు చేసుకోవడంతో సెప్టెంబరు 1, 2 తేదీల్లో యూజీసీ బృందం రానున్నట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ పర్వతనేని నాగేశ్వరరావు, కోశాధికారి కె.ఎస్. అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంకరులు తెలిపారు. స్థానిక కళాశాలలో బుధవారం స్వయంప్రతిపత్తి ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూజీసీ బృందం ఛైర్మన్, బెంగుళూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన ఆచార్య బి. తిమ్మెగౌడ, సభ్యులు మధురై కామరాజు యూనివర్సిటీ ఆచార్యులు రామసామిరామరాజు, డిబి జైన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.పి. పంకజ, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్. గీతాంజలి, కృష్ణా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ వైకె . సుందరకృష్ణ, యూజీసీ కార్యాలయం నుంచి గుల్షన్‌కుమార్, శ్రీజలు సెప్టెంబరు 1, 2 తేదీల్లో కళాశాలను సందర్శిస్తారన్నారు. కళాశాలలో వసతులను, కోర్సులను కూలంకషంగా పరిశీలిస్తారన్నారు. కళా శాలకు స్వయంప్రతిపత్తి హోదా కల్పించ డానికి అర్హత ఉందా లేదా అని విశ్లేషిస్తారన్నారు.

బాస్కెట్‌బాల్ జిల్లా జట్టుకు స్టేడియం క్రీడాకారుల ఎంపిక



బాస్కెట్‌బాల్ విజేతలతో స్టేడియం కమిటీ

గుడివాడ (రాజేంద్రనగర్): విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో ఈ నెల 23న జరిగిన అండర్ -14, అండర్ - 17, అండర్- 19 బాస్కెట్‌బాల్ స్కూల్ గేమ్స్ జిల్లా జట్టు ఎంపికలో గుడివాడ ఎన్‌టీఆర్ స్టేడియం క్రీడాకారులు ఏడుగురు జిల్లా జట్టుకు ఎంపికైనట్టు స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ విన్నమనేని సాంబశివరావు చెప్పారు. స్థానిక స్టేడియంలో జిల్లా జట్టుకు ఎంపికైన వారిని బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ -19 బాలుర విభాగంలో మట్టా పవన్‌కుమార్, మూడెడ్ల యశ్వంత్, మరియలేకర్ సుధీర్, అండర్ -19 బాలికల విభాగంలో మానికొండ నవ్యశ్రీ పాల్గొని ఎంపికయ్యారు. వీరు సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు పశ్చిమ గోదావరి జిల్లా నారాయణపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారన్నారు. అలాగే అండర్ -17 విభాగంలో జాన్‌హెన్రి, అండర్ -14 పంతంగి చరణ్, చీకటి తన్వీర్‌లు ఎంపికయ్యారన్నారు. వీరు నూజివీడు, నరసరావుపేటలలో జరిగే పోటీల్లో జిల్లా తరఫున ఆడతారన్నారు. ఎంపికైన క్రీడాకారులను, కోచ్ జె మల్లికార్జునరావును స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖరరావు, సభ్యులు అడుసుమిల్లి శ్రీనివాసరావు, కె. రంగప్రసాద్, మేనేజర్ సత్యనారాయణ అభినందించారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: అర్జున్‌రెడ్డి, కోమల: వివేకం, కమల్: జయ జానకి నాయక, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: జయ జానకి నాయక, **రామకృష్ణ:** అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: సెప్టెంబర్ 3 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: సెప్టెంబర్ 1న

(ఆగస్టు 30వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

వాడవాడలా విఘ్నేశ్వరునికి విశేష పూజలు




అవనిగడ్డలో స్వామికి పూజలు చేస్తున్న కృష్ణకిషోర్ దంపతులు, అశ్వారావుపాలెంలో మహిళలు..

మోపిదేవి: గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో చవితి పందిళ్ల వద్ద స్వామివారు విశేష పూజలందుకుంటున్నారు. పెదప్రోలు, కప్తానుపాలెం, వెంకటాపురం, పెదకళ్లేపల్లి గ్రామాల్లో భక్తులు స్వామికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. పెదప్రోలు బుధవారం నిమజ్జనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామిని ఉంచి గ్రామపుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మోపిదేవి వార్పు వద్ద కృష్ణానదిలో నిమజ్జనం గావించారు.

విఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్..

అవనిగడ్డ: స్థానిక రెండో వార్డులో విఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిరిలో బొల్లిశెట్టి తాండవ కృష్ణకిషోర్ - శివనాగదేవి దంపతులు అర్చకుడు త్రొవ్వి వెంకట నాగసత్యనారాయణ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను చెన్నగిరి సత్యనారాయణ పర్యవేక్షించారు. పలువురు భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

కుంకుమ పూజలు..

అశ్వారావుపాలెం ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకునికి బుధవారం అర్చకుడు సనకా లక్ష్మణదాసు ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

పులిగడ్డ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఉత్సవ పందిరిలో పలువురు భక్తులు స్వామికి పూజలు నిర్వహించారు. ఎం.వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

కన్నులపండువగా నిమజ్జనోత్సవం

స్థానిక గుర్రప్ప చెరువు వద్ద గల కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిమజ్జన కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. చిన్నారులు గులాములు చల్లుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం కొత్తపేట వద్ద కృష్ణానదిలో స్వామిని నిమజ్జనం చేశారు.

అంగరంగ వైభవంగా ఊరేగింపు

చల్లపల్లి: గణేశ ఉత్సవాల ముగింపు సందర్భంగా పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం ఊరేగింపులు సందడిగా జరిగాయి. స్థానిక ప్రధాన సెంటర్లోని శ్రీలక్ష్మీ గణపతిస్వామి దేవాలయం వద్ద ఉత్సవాలు ముగియగా, టాక్సీ ఓనర్స్..వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. నారాయణరావునగర్, రామానగరం విద్యుత్ ఈఆర్‌వో కార్యాలయం వద్ద గణేశ ఉత్సవాలు ముగియగా, ఊరేగింపుల అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చే ఊరేగింపులతో చల్లపల్లి సందడిగా మారింది.

విఘ్నేశ్వర సహస్ర నామ పారాయణం..

నాగాయలంక: స్థానిక ప్రసన్న గణపతి ఆలయ ప్రాంగణంలోని ఉత్సవ పందిరిలో స్వామి 60వ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆరోరోజైన బుధవారం శ్రీ సంకర్షణ భజనామండలి సభ్యులు విఘ్నేశ్వర సహస్ర నామ, లక్ష్మీ సహస్రనామ స్తోత్ర పారాయణం రాగయుక్తంగా ఆలపించారు. నర్సాపురం గ్రామవాసి బి.నాగమణి చెప్పిన పురాణ కథాకాలక్షేపం ప్రేక్షకులను అలరించింది.

కోడూరు..

కోడూరు : నవరాత్రి పర్వదినాలు పురస్కరించుకుని కోడూరు ప్రధాన సెంటర్‌లోనూ, మెరకగౌడపాలెం, పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లోని గణనాథునికి తహసీల్దార్ నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

విద్యాగణపతికి అభిషేకాలు

లక్ష్మీపురం (చల్లపల్లి): లక్ష్మీపురంలో స్వయం భువుగా వెలిసిన శ్రీమహా విద్యాగణపతి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. గణపతికి బుధవారం ప్రీతికరమైన రోజు కావటంతో విద్యాగణపతికి విశేష పూజలు జరిపారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా చలువ పందిరిని ఏర్పాటుచేసి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కేసీపీ సీవోవో జి.వెంకటేశ్వరరావు..అనూరాధ దంపతులు, దింటకుర్తి రవికుమార్ దంపతులు, చంద్ర దుర్గాబాబు దంపతులు విద్యాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



స్వామికి పూజలు చేస్తున్న సీవోవో వెంకటేశ్వరరావు దంపతులు



బురదమయంగా ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న జనసేన నాయకుడు రాయపూడి

విద్యార్థుల అవస్థలు పట్టించుకోరా?

● అధ్వానంగా పాఠశాల ప్రాంగణం

అవనిగడ్డ: స్థానిక రెండో వార్డు సుగాలి కాలనీలో ప్రాథమిక పాఠశాల ప్రాంగణం బురదమయంగా మారటంతో విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముందని జనసేన నాయకుడు, న్యాయవాది రాయపూడి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పాఠశాల ప్రాంగణం ఎదురుగా అధ్వానంగా ఉన్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ, వర్షాకాలంలో ఖాళీ స్థలం బురదమయంగా మారటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై సర్పంచ్, కార్యదర్శికి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయిందని విచారం వ్యక్తం చేశారు.

బాలికల జనాభా పెరిగేందుకు కృషి చేయాలి

అవనిగడ్డ: ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు అన్నారు. పూర్ణశక్తి కేంద్ర కో-ఆర్డినేటర్ పులవర్తి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులతో



ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పూర్ణశక్తి కేంద్రం నిర్వాహకులు

బుధవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, లింగనిర్ధారణ పరీక్షల ద్వారా అబార్షన్ చేయించుకునే సంస్కృతికి దిగజారడం దురదృష్టకరమన్నారు. అవనిగడ్డ మండలంలో ఆడపిల్లల జనాభా పెరుగుదలకు తోడ్పాటునివ్వాలని కోరారు. పూర్ణశక్తి కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

లడ్డూ ప్రసాదం రూ.37 వేలు



లడ్డూ ప్రసాదం దక్కించుకున్న వీరబాబు..రాజేష్



లడ్డూను కైవసం చేసుకున్న గంగాధరరావు

చల్లపల్లి: స్థానిక ప్రధాన సెంటర్లో శ్రీలక్ష్మీ విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చవితి పందిరిలో 27కిలోల లడ్డూ ప్రసాదానికి మంగళవారం రాత్రి వేలం నిర్వహించగా, రూ.37,226 ధర పలికింది. మెండ చింపయ్య కుమారులు వీరబాబు, రాజేష్‌లు లడ్డూను సొంతం చేసుకున్నారు. వారిని ఆలయ కమిటీ పెద్దలు సన్మానించారు. లడ్డూదాత ఎస్‌వీకే బేకరీ నిర్వాహకులు పూషడపు శ్రీనివాసరావు చేతులమీదుగా లడ్డూను పాటదారులకు అందజేశారు. లడ్డూలో గణపతి, లక్ష్మీదేవి వెండి ప్రతిమలను ఉంచారు. కమిటీ పెద్దలు సురేంద్ర, రేవతి వెంకటేశ్వరరావు, అర్చకులు శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంకలో రూ.33 వేలు

నాగాయలంక : 60వ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్థానిక ఉత్సవ పందిరిలో బుధవారం లడ్డూ ప్రసాద వేలంపాటను నిర్వహించారు. అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెందిన గుంటూరు గంగాధరరావు రూ.33 వేలకు కైవసం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండవ బాలవర్ధిరావు, తలశిల వెంకట చిదంబరరావు, చిట్టా సాంబశివ రావు, గోలి కోటేశ్వరరావు, తలశిల వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో రూ.19వేలు

అవనిగడ్డ: స్థానిక మూడో వార్డు కోదండ రామాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉత్సవ పందిరిలో వినాయకుని చేతిలో ఉంచిన లడ్డూకు బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. అవనిగడ్డకు చెందిన మాదివాడ త్రినాథ్ రూ.19 వేలకు లడ్డూ కైవసం చేసుకున్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి మీ భూమి'

అశ్వారావుపాలెం(అవనిగడ్డ రూరల్): అశ్వారావు పాలెం పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మీ ఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆసియా నాయక్ మాట్లాడుతూ, భూ సమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముగ్గురికి పట్టాదారు పాస్‌పుస్తకాలను ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏవో పి.శుభహారిక, వీఆర్వోలు పాల్గొన్నారు. 18 దరఖాస్తులను స్వీకరించారు.

సీపీఎస్ రద్దు చేయాలి

చల్లపల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ సలహాదారు తమ్ము నాగరాజు డిమాండ్ చేశారు. బుధ వారం స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద మిలియన్ మార్చ్ గోడపత్రికలను ఆవిష్కరించారు. సీపీఎస్ ఉద్యోగులంతా సెప్టెంబరు 1న విజయవాడలో జరిగే భారీ శాంతి ర్యాలీకి హాజరు కావాలని కోరారు. ఎంఈవో వి.మురళీకృష్ణ, టీఎన్‌యుఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కైతేపల్లి దాస్, పి.దుర్గాప్రసాద్, బి.కిషోర్‌బాబు, శాంతిలక్ష్మి, భవానీ పాల్గొన్నారు.

జాబ్‌మేళా 4న

అవనిగడ్డ రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 4న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సునీతాశర్మ బుధవారం తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల యువతీ యువకులు జాబ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరపత్రాలతో హాజరు కావాలని ఆమె సూచించారు.

నాణ్యమైన భోజనం వడ్డించండి

అశ్వారావుపాలెం (అవనిగడ్డ రూరల్): అశ్వారావుపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వండిన అన్నం పరిశీలించారు. బియ్యంలో పొట్టు ఎక్కువగా ఉందన్న విషయాన్ని గుర్తించి ఇకపై ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా బాగా కడిగిన బియ్యంతో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. హెచ్ఎం బి.బాలాజీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జింక్, వేపనూనె పంపిణీ

ఘంటసాల: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద చంద్రన్న రైతు క్షేత్రం పథకం కింద ఎంపిక చేసిన రైతులకు నూరుశాతం రాయితీపై జింక్, వేపనూనెను బుధవారం పంపిణీ చేశారు. కొత్తపల్లికి చెందిన రైతులకు 10 హెక్టార్లలోపు ఉన్న 15 మందికి వేపనూనె, జింక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు ఏవో మురళీకృష్ణ సలహాలు, సూచనలు ఇచ్చారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాన్ని తెలియజేశారు. సర్పంచ్ మూల్పూరి శ్రీదేవి, ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు, ఎంపీపీ అందె సూర్యభవాని, జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఏఈవో నాగప్రసాద్, ఎంపీఈవోలు శ్రీనివాస్, కృపారాణి, అందె జగదీష్, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

నాని.. నోరు అదుపులో ఉంచుకో: యార్లగడ్డ

చల్లపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అవాకులు..చవాకులు పేలుతున్న గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నోటిని అదుపులో ఉంచుకోవాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు హితవు పలికారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో చంద్రబాబుపై నోటికొచ్చినట్లు మాట్లాడి ఘోర పరాజయంతో భంగపడ్డ వైసీపీ అధినేతను చూసైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. నానికి తెలుగుదేశం పార్టీ ద్వారా చంద్రబాబే రాజకీయ భిక్ష పెట్టిన విషయాన్ని మర్చిపోయి స్వార్థం కోసం అవినీతి నాయకుని పంచన చేరి ముఖ్యమంత్రిపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇకనైనా హుందాగా వ్యవహరించాలని అన్నారు.

పేదలకు భరోసా.. చంద్రన్న బీమా!

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పేదలకు ఎంతో వెన్నుదన్నుగా నిలుస్తోంది. 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ చంద్రన్న బీమాలో సభ్యులుగా అర్హులు. అసంఘటిత రంగ కార్మికులు, ఇతర అనేక రంగాలలో పనిచేస్తున్న ప్రతి కుటుంబానికి చంద్రన్న బీమా భరోసాగా నిలుస్తోంది.

(మోపిదేవి)

చంద్రన్న బీమాను రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్యాకేజీగా సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీవనజ్యోతి, బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ఆమ్‌ఆద్మీ బీమా యోజన, అన్ని పథకాలను కలపి చంద్రన్న బీమాగా ప్రభుత్వం ప్రకటించింది. బీమాలో నమోదు కాబడిన కార్మికులకు సహజ మరణం సంభవిస్తే ప్రస్తుతం రూ.30 వేలు ఆయా కుటుంబాలకు అందిస్తున్నారు. ప్రమాదం ద్వారా పూర్తి అంగవైకల్యం కలిగితే రూ.5 లక్షలు అందజేస్తున్నారు. పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.2.50 లక్షలు నామినిగా ఉన్న ఆ కుటుంబానికి అందజేస్తున్నారు.

సభ్యులు ఎవరైనా మరణిస్తే వెంటనే సమీపంలోని బీమా మిత్ర, ఇందిరాక్రాంతి పథం, వెలుగు సభ్యుల ద్వారా కాల్‌సెంటర్‌కు సమాచారం అందించాల్సి ఉంటుంది. కాల్ సెంటర్ నుంచి బీమా మిత్రకు సమాచారం వచ్చిన ఐదు గంటలలోనే మృతుడి కుటుంబాలకు మట్టి ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.5 వేలు అందజేస్తున్నారు. అనంతరం మృతుడికి సంబంధించిన ఆధార్, నామినీ బ్యాంక్ ఖాతా, పాలసీదారునికి సంబంధించిన ధ్రువపత్రాలు,



మరణ ధ్రువపత్రాల కలర్ జిరాక్స్ కాపీలను మూడు రోజుల్లో సమర్పించాల్సి ఉంటుంది. నెలరోజుల వ్యవధిలోపల బీమా నగదు మొత్తం ఆయా కుటుంబసభ్యుల ఖాతాల్లో నమోదవుతుంది.

మండలంలో చంద్రన్న బీమాలో మొత్తం 16,455

త్వరలో సహజ మరణానికి రూ.2 లక్షలు
బి.రమేష్, ఏపీఎం

చంద్రన్న బీమాలో నమోదు కాబడి సహజ మరణం పొందిన సభ్యులకు ప్రభుత్వం రూ.2 లక్షల బీమా సౌకర్యాన్ని త్వరలో అమలు చేయనుంది. 59 సంవత్సరాలలోపు మరణిస్తే సహజ మరణం కింద, ప్రమాద బీమాలో 69 సంవత్సరాల వరకు బీమా సౌకర్యం కల్పించటం జరుగుతుంది. బీమాలో సభ్యులు కానీ కుటుంబాలను కొత్తగా చేర్చుకునే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తాం.

- **మోపిదేవి మండలంలో 16,455 మంది సభ్యులు**
- **56 మందికి రూ.35.03 లక్షల లబ్ధి**
- **సహజ మరణానికి రూ.30 వేలు**
- **ప్రమాదంలో మృతిచెందితే రూ.5 లక్షలు**

మంది సభ్యులు ఉన్నారు. 2016 అక్టోబర్ నుంచి 2017 ఆగస్టు 15 వరకు 51 మంది సహజ మరణం, ప్రమాదవశాత్తు నలుగురు, పాక్షిక అంగవైకల్యంతో ఒకరికి బీమా నగదును అందించారు. మొత్తం 56 మందికి రూ.35.03 లక్షలు లబ్ధిచేకూరింది. 2017-18 లో ఇప్పటివరకు 27 మందికి నగదు అందించారు.

ఊరటనిచ్చింది
మురాల నాంచారమ్మ, రావివారిపాలెం



రావివారిపాలెంకు చెందిన మురాల శ్రీనివాసరావు 2017 మార్చిలో లారీ ప్రమాదంలో మరణించాడు. ధ్రువపత్రాలన్నీ సమర్పించటంతో 20 రోజుల్లో నామినీగా ఉన్న మృతుడి భార్య నాంచారమ్మకు రూ.5 లక్షలు బ్యాంక్ ఖాతాలో జమచేశారు. నాంచారమ్మ, కుమారుడు గోపినాథ్‌లు ఇద్దరూ మూగవారు. చంద్రన్న బీమా నగదు ఎంతో ఊరటనిచ్చినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

ఆసరాఇచ్చింది
నాదెళ్ల జనార్ధనరావు, చిరువోలు



2017 ఏప్రిల్‌లో చిరువోలు గ్రామానికి చెందిన నాదెళ్లపాండు అనారోగ్యంతో సహజమరణం చెందగా, భర్త జనార్ధనరావుకు చంద్రన్న బీమా ద్వారా రూ.30 వేలు వచ్చింది. అనారోగ్యం కారణంగా భార్య మరణించగా, ప్రభుత్వం నుంచి వచ్చిన బీమా నగదు ఆసరాగా నిలిచింది.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ ఖాదర్‌బాషా

320 మందికి బ్లడ్ గ్రూప్ పరీక్షలు

అవనిగడ్డ: స్థానిక ఎస్‌వీఎల్.క్రాంతి కళాశాలలో మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్, స్థానిక శారదా మెడికల్ యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బ్లడ్ గ్రూపు నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని డీఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రక్తదానం చేయాలంటే ప్రతి ఒక్కరూ ముందుగా తమది ఏ గ్రూపో తెలుసుకుని ఉండాలన్నారు. ఎన్‌ఆర్‌ఐ హాస్పటల్ వైద్యులు తుంగల శ్రీనివాస్.. ఆహార నియమాలు, రక్తగ్రూపుల గురించి ఈ సందర్భంగా వివరించారు. కళాశాలకు చెందిన 320 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి వారి గ్రూపులను తెలియపర్చారు. మెడికల్ షాపు యజమాని కొల్లిపర రాధాకృష్ణ, కొండవీటి ఈశ్వరరావు, కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తోట నరసింహారావు, దివిసీమ గ్రామీణ వైద్యుల సంఘ అధ్యక్షుడు వంగర శేషగిరిరావు, మన అవనిగడ్డ గ్రూప్ సభ్యులు ఇమ్మిడిశెట్టి వెంకటేష్, శేషుబాబు, అశోక్, టెక్నిషియన్లు బొంతు రాము, పవన్‌లు పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్రం: సీపీఎం

చల్లపల్లి: రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్నాయని సీపీఎం దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు విమర్శించారు. బుధవారం స్థానిక ప్రధాన సెంటర్‌లోని మాధవి స్కిల్ షోరూమ్ వద్ద జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న నారాయణరావు మాట్లాడుతూ, ఒకే పన్ను, ఒకే దేశం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానం చిరువ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికులకు పెనుభారంగా మారిందన్నారు. 17 రకాల పన్నులు, 23 రకాల సెస్‌లకు ప్రత్యామ్నాయంగా ఒకే పన్ను, ఒకే దేశం విధానాన్ని ప్రవేశపెట్టినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొందని, 5 నుంచి 28 శాతం వివిధ రూపాల్లో అర్థంకాని విధంగా జీఎస్టీ మోపిందని వాపోయారు. విదేశాల్లో ఆరు నుంచి 10 శాతం ఒకే రకమైన పన్ను విధానం ఉందని తెలిపారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ బిల్లుకు సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కార్యదర్శి వెనిగళ్ల వసంతరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో వర్తక సంఘం నాయకులు వరదా హరిగోపాల్, సీపీఎం నేతలు యద్దనపూడి మధు, అన్నం గగారిన్, వైసీపీ నేతలు ముత్యాల చిట్టబ్బాయ్, మాలంపాటి సీతారామయ్య పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న సీపీఎం డివిజన్ కార్యదర్శి నారాయణరావు

'చలో గన్నవరం' జయప్రదం చేయండి

చల్లపల్లి : ఒకే దఫా రైతు రుణమాఫీ కోరుతూ సెప్టెంబర్ 7న నిర్వహించతలపెట్టిన చలో గన్నవరం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం దివి ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గొరిపర్తి రామారావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక చండ్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు రుణమాఫీ ఓ ఫార్సుగా మారిందని విమర్శించారు.

చెరువుల ఆదాయం రూ.52 వేలు

కోడూరు: కోడూరు పంచాయతీ పరిధిలోని చేపల చెరువులకు బహిరంగ వేలం నిర్వహించగా రూ.52,100 ఆదాయం లభించినట్టు కార్యదర్శి డేగల ఝాన్సీలక్ష్మి తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన వేలంలో 11 చెరువులకుగాను, 8 చెరువులకు పాటదారులు లేకపోవడంతో వాయిదా వేయగా, నరసింహపురం, వేటపాలెం, స్వతంత్రపురం చెరువులకు వేలం ద్వారా రూ.52,100 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. త్వరలో మిగిలిన చెరువులకు వేలం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ దాసరి విమల, ఉపసర్పంచ్ జరుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మండల సమావేశం రేపు

నాగాయలంక: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. ఎంపీపీ బి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, జడ్పీటీసీ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సూర్యభవాని

ఘంటసాల : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అందె సూర్యభవాని పేర్కొన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , ప్రభుత్వం పేదలకు పక్కా గృహాలు మంజూరు చేస్తుందన్నారు. అర్హులైన వారందరికీ గృహాలు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో చంద్రన్న బాట కార్యక్రమం ద్వారా రహదారుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయటం జరిగిందన్నారు. ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు మాట్లాడుతూ, ఖరీఫ్ ప్రారంభంలో వ్యవసాయ పనులకు నీటికొరత కారణంగా కొంత ఇబ్బంది కలిగినప్పటికీ నేడు పట్టిసీమ, వర్షాధార నీటితో మండలంలో 90 శాతంకుపైగా వరినాట్లు పూర్తి చేసుకోవటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 16 అంశాలపై సమీక్ష నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్, తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు, హౌసింగ్ డీఈ భానూజీరావు, ఈవోపీఆర్‌డీ సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా శివరామకృష్ణ

అవనిగడ్డ: యూటీఎఫ్ మండల అధ్యక్షునిగా బి.శివరామకృష్ణ ఎన్నికయ్యారు. ఇప్పటివరకు పనిచేసిన పి.వి.ఆంజనేయులు నాగాయలంక మండలానికి బదిలీ కావటంతో బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఈ ఎన్నిక ప్రక్రియను నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కనకరావు తెలిపారు. సిహెచ్.రాజగోపాల్‌రావు, ఎస్.శ్రీనివాసరావు, డివి. ఆచార్యులు, టి.చలపతిరావు, వి.రామబ్రహ్మం, సింహాద్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు సాగునీరందించండి

కోడూరు: మండల పరిధిలో శివారు గ్రామాలైన ఊటగుండం, రామకృష్ణాపురం, ఇరాలి, బసన్నపాలెంలలో పంట భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని పలువురు గ్రామస్థులు బుధవారం తహసీల్దార్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎగువ ప్రాంతంలో కాలువలకు నీటి ప్రవాహం తగ్గించడంతో చివరిభూములకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నట్టు పేర్కొన్నారు.

చలో.. సింగపూర్..!



- అంతర్జాతీయ సర్వీసులకు తొలి అడుగు
- స్కూట్ ఎయిర్‌వేస్ ఆసక్తి
- సీఎంవో కార్యాలయానికి ప్రతిపాదన
- ఎయిర్‌పోర్టు అధికారులతో త్వరలో సమావేశం
- అరబ్ ఎమిరేట్స్‌కు విమాన సర్వీసు
- కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చర్చలు
- ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా కాలుమోపనున్న సర్వీసులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
అమరావతి రాజధానికి తలమానికమైన విజయవాడ ఎయిర్‌పోర్టులో ఒకవైపు అంతర్జాతీయ టెర్మినల్ బిల్డింగ్ ముస్తాబవుతుంటే .. మరోవైపు అంతర్జాతీయ విమాన సర్వీసులకు మార్గం సుగమం అవుతోంది. అంతర్జాతీయ హోదా వచ్చిన తర్వాత విదేశాలకు విమాన సర్వీసులు తిరగటానికి అవసరమైన కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ శాఖల ఏర్పాటుకు చకచకా పనులు జరుగుతుండగా, విదేశాలకు విమాన సర్వీసులు తిప్పటానికి సింగపూర్, గల్ఫ్ దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. సింగపూర్‌కు చెందిన ప్రైవేటు విమానయాన సంస్థ 'స్కూట్ ఎయిర్‌వేస్' నేరుగా విజయవాడకు సర్వీసు నడపటానికి రాష్ట్రప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు గతంలో సింగపూర్ వెళ్లినపుడు అక్కడి నుంచి విమాన సర్వీసులు నడపటానికి ఉన్న అవకాశాల మీద చర్చించారు. సింగపూర్‌లో ఉన్న స్థానిక విమానయాన సంస్థలకు ఏపీలోని నూతన రాజధానిలోని విజయవాడ విమానాశ్రయానికి ఉన్న వనరులు, అవకాశాలకు సంబంధించి సమాచారాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో సింగపూర్‌కు చెందిన స్కూట్ ఎయిర్‌వేస్ సంస్థ తాజాగా సర్వీసును నడపటానికి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తోంది. సీఎంవో కార్యాలయ స్థాయిలో ప్రస్తుతం ఈ విమాన సర్వీసు రాకకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తర ప్రక్రియ జరుగుతోంది. ఇంకా విజయవాడ ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులతో ఈ సంస్థ సంప్రదింపులు జరపలేదు. త్వరలోనే ఈ సంస్థ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)లతో సంప్రదింపులు చేయనున్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాత ఎయిర్‌పోర్టు అధికారులతో కూడా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎప్పుడు సమావేశమయ్యేది వివరాలు తెలియాల్సివుంది. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్కూట్ ఎయిర్‌వేస్ సంప్రదింపులు జరపటానికి మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఇప్పటికప్పుడు విమాన సర్వీసు నడిపితే ప్రయాణికులు ఆస్థాయిలో లేకపోతే నష్టపోతామన్న భావనతో ప్రభుత్వం నుంచి తగిన గ్యారంటీని ఈ సంస్థ కోరుతున్నట్టు సమాచారం. ప్రాంతీయ కనెక్టివిటీలో భాగంగా తిరుపతి, కడప, హైదరాబాద్‌లకు సర్వీసులు నడుపుతున్న దేశీయ విమానయాన సంస్థ ట్రూజెట్‌కు రాష్ట్రప్రభుత్వం మినిమం గ్యారంటీ ఇస్తోంది. ఆ స్థాయిలో సీట్లు బుక్ కాకపోతే గ్యారంటీ ఇచ్చిన సీట్ల వరకు తిరిగి ఆ సంస్థకు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తోంది. ఇదే తరహాలో సింగపూర్‌కు చెందిన స్కూట్ ఎయిర్‌వేస్ కూడా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. ఈ ప్రక్రియ ప్రభుత్వ స్థాయిలో ఉండటం వల్ల ఇంకా ఒక కొలిక్కి రాలేదు. త్వరలోనే దీనికి సంబంధించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గల్ఫ్‌దేశమైన అరబ్ ఎమిరేట్స్‌కు కూడా విమాన సర్వీసు నడటానికి మార్గం సుగమం అవుతోంది. కేంద్రప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనలు జరుగుతున్నాయి. అరబ్ ఎమిరేట్స్‌తో కేంద్రప్రభుత్వ ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా ఆ దేశానికి సంస్థ ఆసక్తి చూపిస్తోంది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు ప్రత్యేకంగా తీసుకుని అరబ్ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటు సింగపూర్, అటు అరబ్ ఎమిరేట్స్‌కు విమానాలు ఏకకాలంలో ప్రారంభమైతే.. దక్షిణ, తూర్పు ఆసియా దేశాలకు విమానాలు నడుస్తున్నట్టు అవుతుంది.

చెన్నైకు ఎయిర్ ఇండియా విమానం

ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకు నూతన సర్వీసును సెప్టెంబర్ నుంచి ప్రారంభించబోతోంది. ఇప్పటి వరకు ఉదయం, సాయంత్రాలలోనే చెన్నైకు విజయవాడ నుంచి విమానాలు ఉన్నాయి. ఎయిర్ ఇండియా సర్వీసుతో మధ్యాహ్నం కూడా ఎయిర్‌పోర్టు నుంచి సర్వీసు ప్రారంభం అవుతుంది. చెన్నై నుంచి ఉదయం 10.55 గంటలకు విజయవాడ బయలు దేరుతుంది. విజయవాడకు మధ్యాహ్నం 12.25 కల్లా చేరుకుంటుంది. తిరిగి ఇక్కడి నుంచి 12.35కు సర్వీసు బయలు దేరుతుంది. చెన్నైకు 1.55 కల్లా చేరుకుంటుంది. ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుస్తుంది.


గన్నవరం విమానాశ్రయంలో అంతర్జాతీయ టర్మినల్ భవనం

రాజధానిలో కేటుగాడు!



- సచివాలయం, రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిలువుదోపిడీ
- ఆటోడ్రైవర్ల పిల్లలే టార్గెట్
- రూ. లక్షల్లో కాజేసి ఉడాయింపు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఆ కేటుగాడి వయసు 30 నుంచి 35 సంవత్సరాల మధ్యన ఉంటుంది. జిల్లాలో ఒక సీనియర్ ప్రజాప్రతినిధికి అనుచరుడిగా చెప్పుకొంటూ సచివాలయం, రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు వలవేసి జిల్లా కేంద్రంలో అందినకాడికి దండుకొంటు న్నాడు. అనుమానం రాకుండా ఉండేందుకు ఫోన్ నెంబర్, బ్యాంకు అకౌంట్ నెంబర్లు కూడా ఇస్తున్నాడు. ఎన్నిరోజులైనా ఉద్యోగం ఇప్పించకపోవడంతో తాము మోసపోయామని గుర్తిస్తున్న బాధితులు లబోదిబోమంటున్నారు. ఆటోడ్రైవర్లను, వారి పిల్లలను టార్గెట్‌గా చేసుకొని ఈ మోసకారి నైసుగా దోచేస్తున్నాడు.

ఆటోలు నడుపుకొంటూ జీవనం సాగించే 40 నుంచి 50 ఏళ్ల వయసున్న డ్రైవర్లకు ఈ మోసగాడు వల విసురుతున్నాడు. ఆటో ఎక్కి ఫోన్‌లో డ్రైవర్‌కు వినిపించేలా వేరొకరితో సంభాషిస్తున్నట్లు నటిస్తాడు. ఆ సంభాషణలో ప్రధానంగా రైల్వే, సచివాలయంలో ఉద్యోగాలు ఉన్నాయని పదేపదే ఉచ్ఛరిస్తాడు. తనకు ఎలాంటి నగదు ఇవ్వాల్సిన పని లేదని, సంబంధిత మేనేజర్‌కు కొంతమొత్తం ముట్టజెబితే ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగం మీ పిల్లాడి సొంతం అని నమ్మిస్తున్నాడు. తొలుత రైల్వేలో ఉద్యోగం ఉందని చెబుతాడు. ఆ ఉద్యోగానికి రూ. 10లక్షల వరకు ఖర్చు అవుతుందని, అయితే జీతం స్టార్టింగే నెలకు రూ. 50వేల పైగా ఉంటుందని పేర్కొంటాడు. తాము అంత పెట్టలేమన్న వాళ్లతో సచివాలయంలో టెండర్స్ ఆఫీసులో మేనేజర్ కింద అసిస్టెంట్ పోస్టు ఉన్నదని, దానికి నెలకు రూ.18,500 జీతం వస్తుందని నమ్మబలుకుతాడు. ఇందుకు రూ.లక్ష వరకు తనకు ఇస్తే సరిపోతుందని చెబుతుండటంతో ఆటోడ్రైవర్లు నమ్ముతున్నారు. తాము పడుతున్న కష్టం తమ పిల్లలు పడకూడదన్న ఉద్దేశంతో ఆ కేటుగాడికి రెండు, మూడు దఫాలుగా డబ్బులు చెల్లించారు. పిల్లాడి విద్యార్హతల సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. తీరా ఆ కేటుగాడు అందినకాడికి నగదు లాగేసుకొని ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ చేస్తున్నాడు.

తన పేరు బాలుకుమార్ చౌదరిగా ఆ కేటుగాడు పరిచయం చేసుకుంటాడు. తాను ఫలాన అధికార పార్టీ ప్రజాప్రతినిధికి పర్సనల్ అని నమ్మిస్తాడు. నాయకులతో దిగిన ఫొటోలు చూపిస్తుండటంతో అమాయక నిరుద్యోగులు, ఆటోడ్రైవర్లు అతని మాటలు నమ్మి వలలో చిక్కుకొంటున్నారు. కొరిటెపాడు ప్రాంతానికి చెందిన ఒక ఆటోడ్రైవర్ కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని ఇప్పటివరకు నాలుగు దఫాలుగా రూ. 70వేలు కాజేశాడు. రెండు రోజుల క్రితం ఆ ఆటోడ్రైవర్ ఎలాగొలా ఆ కేటుగాడిని పట్టుకొని గట్టిగా నిలదీయడంతో మీ డబ్బులు మీకు తిరిగి ఇచ్చేస్తానని చెప్పి ఏటీఎం కార్డు నెంబర్ అడిగాడు. మాయమాటలు చెప్పి సీవీవీ నెంబర్ కూడా తెలుసుకొని బ్యాంకు అకౌంట్‌లో ఉన్న నగదు మొత్తాన్ని లాగేశాడు. ఈ మోసగాడి ఫోన్ నెంబర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అకౌంట్ నెంబర్ బాధితుల వద్ద ఉండటంతో వాటి ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సంసిద్ధమయ్యారు.

రాష్ట్రానికి పేరుతెస్తా

● ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతిసురేఖ ● ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

ఎయిర్‌పోర్టు(గన్నవరం): అర్జున్ అవార్డు సాధించటం ఎంతో సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులు సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా చాటుతానని ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతిసురేఖ అన్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా అర్జున అవార్డు అందుకున్న అనంతరం ఆమె బుధవారం సొంతగడ్డపై కాలుమోపారు. ఈ సందర్భంగా గన్నవరం ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడారు. తన విజయానికి తల్లిదండ్రులు, అసోసియేషన్ కారణమన్నారు. వారు ఎంతో సహకారం అందించారని చెప్పారు. అర్జున్ అవార్డు తనకు వచ్చినట్లు కాదని రాష్ట్రానికి వచ్చినట్లు భావించాలని అన్నారు. విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలిపారు. ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ క్రీడాకారులను సీఎం చంద్రబాబునాయుడు ప్రోత్సాహిస్తున్నారని చెప్పారు. చిన్న వయసులో జ్యోతిసురేఖ అర్జున్ అవార్డు సాధించటం గొప్ప విషయమన్నారు. గురువారం సీఎం అపాయింట్‌మెంట్ ఇచ్చారని ఘనంగా సత్కారం చేస్తామని చెప్పారు. సచివాలయంలో ఉన్నత ఉద్యోగం జ్యోతి సురేఖకు ఇవ్వాలని భావిస్తున్నామన్నారు.

ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

ఆర్చరీలో అర్జున్ అవార్డు సాధించి తొలి సారిగా నగరానికి విచ్చేసిన జ్యోతి సురేఖకు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి ఎయిరిండియా విమానంలో ఉదయం 8.30 గంటలకు ఇక్కడికి విచ్చేశారు. ఎంపీ గోకరాజు గంగరాజు, విజయవాడ నగర మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి, కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు హరిబుల్ ఖాన్, హరికిషోర్, కమలేష్, ఎయిర్‌పోర్టు ఏసీపీ రాజీవ్‌కుమార్, కేఎల్‌యూ విద్యార్థులు పూలమాలలతో, దుశ్శాలువాలతో స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ వెళ్లారు.

కేఎల్‌యూ సహకారం మరువలేనిది

తాడేపల్లి: విలువిద్యలో అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతోపాటు ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు సాధించే స్థాయికి చేరుకోవడానికి కేఎల్ యూనివర్సిటీ అందిస్తున్న సహకారం మరువలేనిదని కేఎల్‌యూ విద్యార్థిని వెన్నం జ్యోతి సురేఖ అన్నారు. న్యూఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకుని బుధవారం కేఎల్‌యూకి వచ్చిన జ్యోతిసురేఖకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతిసురేఖ మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు క్రీడా పరికరాల సామగ్రి కొనుగోలుకు కేఎల్ యూనివర్సిటీ ఎంతగానో సహకరించిందన్నారు. అర్జున అవార్డు తో తాను సాధించిన విజయాలకు గుర్తింపు లభించినట్లయిందన్నారు. కేఎల్‌యూ ఉపాధ్యక్షుడు కోనేరు రాజాహరీన్ మాట్లాడుతూ క్రీడా రంగంలో ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డును జ్యోతిసురేఖ అందుకోవడం తమ యూనివర్సిటీకేకాక రాష్ట్రానికి, దేశానికి కూడా గర్వకారణమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను కేఎల్‌యూ ప్రోత్సహిస్తుందని, వారి అర్హతలను బట్టి వివిధ కోర్సుల్లో ఫీజు రాయితీలతో ప్రవేశాలను కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కేఎల్‌యూ వైస్‌చాన్సలర్ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, రిజిస్ట్రార్ టి.ఉమామహేశ్వరరావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్, క్రీడావిభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిషోర్, క్రీడా విభాగాధిపతి కమలేష్, జ్యోతి సురేఖ తండ్రి సురేంద్ర తదితరులు జ్యోతి సురేఖను అభినందించారు. తొలుత గన్నవరం విమానాశ్రయం వద్ద జ్యోతి సురేఖకు కేఎల్‌యూ విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.



అర్జున అవార్డును కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణకు చూపుతున్న జ్యోతిసురేఖ, చిత్రంలో ఎల్ఎస్ఎస్ రెడ్డి, రాజాహరీన్

పది శాతం ఫిక్స్



సస్పెండ్ అయిన డీడీ జయ చంద్రారెడ్డి

● ఉద్యానశాఖకు మామూళ్ల మరక
● ఏడాది నుంచి కమిషనర్‌కు ఫిర్యాదులు
● సర్వీస్‌లో నాలుగైదుసార్లు జయచంద్రారెడ్డి సస్పెన్షన్

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

ప్రభుత్వం ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు పెద్దమొత్తంలో సబ్సిడీలు ఇస్తుండగా ఆ శాఖలోని కొందరు అధికారులు, ఉద్యోగులు మామూళ్లను పిండుకుంటున్నారు. పది శాతం కమీషన్ ఇస్తేనే ఇక్కడ ఫైల్ కదులుతుంది. లేదంటే కొర్రీలే. రూ.లక్షల్లో సబ్సిడీ వస్తుంది. దానిలో పది శాతం ఇవ్వడానికి నష్టం ఏమిటి అంటూ బెదిరించి మరీ రైతులను పీక్కు తింటున్నారు. తాజాగా డీడీ జయచంద్రారెడ్డి వాయిస్‌ను రికార్డు చేసి మరీ రైతులు అధికారులకు ఫిర్యాదులు చేయడంతో మామూళ్ల వ్యవహారం వెలుగుచూసింది. జయచంద్రారెడ్డి సర్వీస్‌లో చేరిన తరువాత ఇప్పటి వరకు నాలుగైదు సార్లు సస్పెండ్ అయినట్లు తెలిసింది.



సుమారు 15 - 20 ఏళ్ల వరకు ఇబ్బందులు ఉండవు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణంను తగ్గించి ఉద్యాన పంటలను పెంచాలని ప్రతిపాదించింది. రైతులు వాణిజ్య పంటల మోజులో సంప్రదాయ పంటలను విస్మరిస్తున్నారు. పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇచ్చి రైతులను ఉద్యాన పంటల వైపు మరల్చడానికి ఈ పథకాలను ప్రవేశపెట్టారు. పాలీ హౌస్, షేడ్ నెట్, యంత్ర పరికరాలకు రైతుల నుంచి దరఖాస్తులు వచ్చిన వెంటనే పది శాతం కమీషన్ తేలితేనే ఆ ఫైల్ ముందుకు కదులుతుంది. క్షేత్ర స్థాయిలో ఉద్యానవన శాఖ అధికారులు పది శాతం పూర్తి చేయకపోతే వారిపై వేధింపులు తప్పడం లేదు.

పాలీ హౌస్, షేడ్ నెట్‌లే కీలకం

ఉద్యానవన శాఖలో పాలీ హౌస్, షేడ్ నెట్‌లే కీలకంగా ఉన్నాయి. పాలీ హౌస్‌కు రూ.18 - 36 లక్షల వరకు ఖర్చు అవుతుంది. దీనిలో రైతుకు 50 శాతం రూ.9 - 18 లక్షలు సబ్సిడీగా ఇస్తారు. ఎకరం విస్తీర్ణంలో పాలీ హౌస్ ఏర్పాటు చేస్తే

పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలి

జిల్లాలో ఉద్యానవన శాఖ పరిధిలో వివిధ సబ్సిడీ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ కోనా శశిధర్ బుధవారం రాత్రి ఆదేశించారు. ఇన్‌చార్జ్ డీడీగా ఉనిఓంఠి నీడీ పద్మావతిని నియమించారు. ఆమె గతంలో ఈ శాఖలో ఏడీగా పని చేశారు. పద్మావతి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

నేడు కేఎల్‌యూకు సీఎం రాక

తాడేపల్లి: వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న సదస్సు ముగింపు కార్యక్రమానికి గురువారం ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఉదయం 9-30 గంటలకు సీఎం కేఎల్ యూనివర్సిటీకి విచ్చేస్తారని యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞాన వినూత్న ఆలోచనలతో మారుమూల గ్రామీణ ప్రాంతాలను శక్తిమంతం చేసే లక్ష్యంతో కేఎల్‌యూలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, కేఎల్ యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఆచార్యులు, ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరమ్ ప్రోగ్రామ్ డైరక్టర్ సొల్మన్ డార్విన్, వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తారు. ఈ సందర్భంగా బుధవారం బందోబస్తు ఏర్పాట్లను అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు, పలువురు పోలీసు అధికారులు నార్త్ జోన్ డీఎస్పీ రామాంజనేయులు, సీఐ మధుసూదనరావు, ఎస్ఐ ప్రతాప్ తదితరులు పర్యవేక్షించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు, తాడేపల్లి తహసీల్దారు పద్మనాభుడు... కేఎల్‌యూ వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, ఇతర అధ్యాపకులతో సీఎం కార్యక్రమం విషయమై ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రేషన్ కార్డుల పునరుద్ధరణ

● జిల్లాలో 1637 కార్డులు.. ● గుంటూరు జిల్లాలో 4823
● ఆరు సూత్రాల పరిశీలనలో వాహనాలు, పన్ను చెల్లించే వారి కార్డుల తొలగింపు
● ప్రజల అభ్యర్థన మేరకు ద్విచక్ర వాహనదారులకు ఊరట

(ఆంధ్రజ్యోతి , విజయవాడ):

ఆరు పాయింట్ల పరిశీలన (సిక్స్ పాయింట్ వెరిఫికేషన్) ప్రక్రియలో భాగంగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తొలగించిన రేషన్ కార్డులను తిరిగి పునరుద్ధరిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ బుధవారం నిర్ణయం తీసుకుంది. కృష్ణా జిల్లాలో 1637 రేషన్ కార్డులను, గుంటూరు జిల్లాలో 4823 రేషన్ కార్డులను పునరుద్ధరించింది. రేషన్ కార్డులు కలిగిన వారు అర్హులో , కాదో నిర్ణయించటానికి ఆరు పాయింట్ల పరిశీలన నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆరు పాయింట్ల పరిశీలనలో ప్రధానంగా మరో పేరుతో ఏమైనా కార్డు ఉందా ? ఆధార్ అనుసంధానమైందా లేదా ? విద్యుత్ బిల్లు రూ. 1500 దాటుతోందా ? రెండు గ్యాస్ సిలిండర్లు ఉన్నాయా ? 1250 చదరపు గజాలకు పైగా స్థలం ఉందా ? నాలుగు చక్రాల వాహనం, ద్విచక్రవాహనాలు ఉన్నాయా ? అన్న అంశాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఆరు పాయింట్ల ఉల్లంఘనలు ఉంటే అలాంటి కార్డులను తొలగించారు. కార్డు దారుల అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించింది. నాలుగు చక్రాల వాహనం ఉన్న వారిని కాకుండా ద్విచక్రవాహనాలు ఉన్న వారికి మాత్రం మినహాయింపు నిస్తూ ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 6460 కార్డుదారులు సెప్టెంబర్ నెల నుంచి చౌక దుకాణాలలో సరుకులు తీసుకోవచ్చు. ప్రభుత్వ నిర్ణయం వల్ల 15,891 మంది కుటుంబ సభ్యులకు రేషన్ సరుకులు అందే అవకాశం ఉంది.

హాకీ ఎంపికలు వాయిదా

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మచిలీపట్నంలో జరగవలసిన అండర్ - 14, 17 హాకీ ఎంపికలను వాయిదా వేసినట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శకుంతలాదేవి తెలిపారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో జరగవలసిన హ్యాండ్‌బాల్, టేబుల్‌టెన్నిస్, త్రోబాల్, లాన్‌టెన్నిస్ ఎంపికలను కూడా వాయిదా వేసారని, తిరిగి ఎంపికలు తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఆఫ్ ఇండియా తాజా ఉత్తర్వుల ప్రకారం తిరుపతి ఎంపికల్లో పాల్గొనే అండర్ -14 క్రీడాకారులు 2004 సంవత్సరం తరువాత జన్మించిన వారై, అండర్ -17 క్రీడాకారులు 2001 సంవత్సరం తరువాత పుట్టినవారై ఉండాలని తెలిపారు. చదువుతున్న క్రీడాకారులు కూడా అండర్ -17 పాల్గొనవచ్చని వీరు తప్పని సరిగా 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్‌కార్డ్‌తో హాజరుకావాలని, ఇతర వివరాలకు ఫోన్ నెం.99635 78287 నెంబర్లు సంప్రదించాలన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జేసీ చంద్రుడు, సబ్‌కలెక్టర్ హరీష్

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీసీఎల్ఏ కమిషనర్ అనీల్ చంద్ర పునీత

విజయవాడ: నిరుపేద ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియ వేగవంతం చేయాలని సీసీఎల్ఎ కమిషనర్ అనీల్ చంద్ర పునీత సూచించారు. గృహ నిర్మాణాలపై బుధవారం ఆయన జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు భూ సంబధిత అంశాలను తక్షణమే పరిష్కరించాలన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు మాట్లాడుతూ గృహ నిర్మాణాలపై ఇప్పటికే భూ సంబధిత అంశాలపై దృష్టి సారించామని అందులో భాగంగా జిల్లా భూముల సర్వే పనులు వేగవంతం చేసినట్లు కమిషనర్‌కు వివరించారు. సమావేశంలో డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, సబ్ కలెక్టర్ ఎస్.హరీష్, ఏడీ సర్వేయర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణపై

పునరాలోచన చేయాలి

ప్రభుత్వ వైద్యుల సంఘం

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్యామసుందర్ బుధవారం ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడానికి జారీ చేసిన జీవో 465ను రద్దు చేయాలన్నారు. మానవ శరీర శాస్త్రంపై కనీస అవగాహన లేని, అందుకు సంబంధించిన విద్యార్హతలు లేని ఆర్‌ఎంపీ, పీఎంపీలకు పారామెడిక్స్‌గా తయారు చేసేందుకు శిక్షణ ఇవ్వనుండడాన్ని ప్రభుత్వ వైద్యుల సంఘం తీవ్రంగా తప్పుపడుతోందన్నారు. ప్రభుత్వం వారికి బడ్జెట్ కేటాయించి, శిక్షణ ఇవ్వడం, సర్టిఫికెట్‌లు ఇస్తామనడం సరైన నిర్ణయం కాదని వైద్య ప్రమాణాలను దిగజార్చినట్లే అవుతుందని తెలిపారు. ఆరేళ్లు ఎంబీబీఎస్ చదివిన వైద్యులు కూడా వైద్యం విషయంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఆరునెలల శిక్షణ కాలంలో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ఏం నేర్చుకుంటారని ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, అవసరమనుకుంటే బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదివి శిక్షణ పొందిన నర్సులను, ఇంకా వివిధ స్థాయిలో ప్రజారోగ్యం కోసం పనిచేస్తున్న వైద్య సిబ్బంది సేవలను వినియోగించుకోవచ్చని ఆ లేఖలో పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిఎస్ పట్నాయక్

ఓబీసీ గర్జనను విజయవంతం చేయాలి

వన్‌టౌన్ : శిష్ట కరణాలను ఓబీసీలో చేర్చాలని కోరుతూ సెప్టెంబర్ 15న విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా ఓబీసీ సాధన గర్జనను విజయవంతం చేయాలని జిల్లా శిష్టకరణ సంఘం రాష్ట్ర నాయకులు పట్నాయక్ తెలిపారు. బుధవారం పాతబస్తీ భవన్నారాయణ వీధిలోని జిల్లా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎఎస్ పట్నాయక్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా గర్జన సమావేశానికి జిల్లా నుంచి తరలిరావాలని ఆయన సూచించారు. జిల్లా జనరల్ సెక్రటరి బి.శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ విజయవాడలో జాతీయ, రాష్ట్రస్థా యి శిష్టకరణ నాయకులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పట్నాయక్‌ని బుజిస్టి, ఎ.రాజా, వి.శ్రీనివాస్, బి.నరేంద్రకుమార్, కె.విజయ్ పట్నాయక్, కె.శివకుమార్ పట్నాయక్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఊతం
- దళారులకు అడ్డుకట్ట
- జిల్లాలో నాబార్డ్ ఆధ్వర్యంలో 16 ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లు

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి రైతులకు ఊతం ఇచ్చేందుకు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల(ఎఫ్‌పీఓ)ను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎఫ్‌పీఓలు పని చేస్తున్నాయి. జిల్లాలో నాబార్డ్ ఆధ్వర్యంలో మూడేళ్ల పాటు అమలులో ఉండేలా 16 ఎఫ్‌పీఓలు నడుస్తున్నాయి. వీటిలో కొన్నిటిని బాగానే నిర్వహిస్తున్నారు. ఎఫ్‌పీఓలు స్వతంత్రంగా వ్యహరిస్తాయి. పంటలకు గిట్టుబాటు ధర చూసుకుని లాభాపేక్షలేకుండా విక్రయించడం, అలాగే ఎఫ్‌పీఓల పరిధిలో ఉండే రైతులకు ఆర్ధిక సహాయం చేయడంతో పాటు పంటలను పండించేందుకు సమష్టిగా నిర్ణయాలు తీసుకోవడం వంటివి జరుగుతాయి. సహకార వ్యవస్థ తీరులో ఎఫ్‌పీఓలు పనిచేస్తుండడంతో ఎక్కడా తేడా వచ్చే అవకాశం లేదు. జిల్లాలో చాగంటిపాడులో ఎఫ్‌పీఓ అరటి కాయలను మార్కెట్ చేస్తోంది. ఇలా మార్కెట్ చేయడం వల్ల పంటలకు గిట్టుబాటు ధర రావడమేగాకుండా దళారుల ప్రమేయం ఉండే అవకాశమే లేదు. పైగా అదనపు వ్యయాలు కూడా ఉండవు, సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారని నాబార్డ్ డీజీఎం తురిమెళ్ల విజయ్ ఆంధ్రజ్యోతితో చెప్పారు. ఇలాగే చెక్కపల్లిలో కూడా అరటికాయల ఎఫ్‌పీఓ ఉంది. నందిగామలో మిరపకాయల ఎఫ్‌పీఓ నడుస్తోంది. ముఖ్యంగా జిల్లాలో చేపల అమ్మకాలకు ఎఫ్‌పీఓలు ఉన్నాయి, అయితే వాటికి ఇంకా మౌలిక సదుపాయాల కల్పన చేయాల్సి ఉందని విజయ్ తెలిపారు. మ్యాంగో ఎఫ్‌పీఓ సీజనల్ వ్యాపారం గనుక, అప్పటికప్పుడు పనిచేస్తాయి. అయితే నిరంతరం పండే ఉద్యాన పంటలకు సంబంధించి మార్కెటింగ్ చేయడానికి ఎఫ్‌పీఓలను ఇంకా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఎఫ్‌పీఓలకు సంబంధించి మార్గదర్శకాలను అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎఫ్‌పీఓలను పర్యవేక్షణ, వాటికి సలహాలు, సూచనలు అగ్రికల్చరల్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ)అధికారులు ఇస్తారు. ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్లు ఇప్పుడున్న ఎఫ్‌పీఓలకు వసతులు కల్పించాలన్న దానిపై చర్యలు తీసుకుంటాయి. ఆ గ్రామ పరిధిలో ఉండే స్వయం సహాయక గ్రూపులకు కూడా స్థానం కల్పించడంతోపాటు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటారు.



రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు (ఫైల్)

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆంజనేయరెడ్డి

విజయవాడ: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా లేబర్ కమిషనర్ డి.ఆంజనేయరెడ్డి కోరారు. జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మిక నిరోధక ప్రత్యేక బహిరంగ న్యాయస్థానం పేరిట సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ ప్రోత్సహించడం చట్టరీత్యా నేరంగా పరిగణించడం జరుగుతుందన్నారు. 14 ఎళ్ల లోపు వారిని పనిలో పెట్టుకున్న వారిపై కార్మికశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా విజయవాడ నగర పరిధిలో కార్మికశాఖ చేపట్టిన దాడుల్లో వివిధ వ్యాపార, వర్తక సంస్థలో బాల కార్మికులచే పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో కేసులు విచారణ కోసం బహిరంగ న్యాయస్థానం ఏర్పాటు చేసి కేసుల విచారణ చేపట్టి ఆయా సంస్థల యాజమాన్యులపై జరిమానాలు విధించినట్లు చెప్పారు. కేసుల విచారణలో భాగంగా బాల కార్మికులను పెట్టుకున్న యజమాన్యాలు ఆ పిల్లల చదవును ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు చెల్లింపులు జరగాలని ఆయా సంస్థలకు సూచించారు. మొత్తం 72 కేసుల విచారణ చేశామని దాడుల్లో నమోదైన కేసుల్లో పట్టుబడిన బాల కార్మికులకు సంస్థల యాజమాన్యాల నుంచి డీడీ రూపంలో వేతనాలు చెల్లించామని అనంతరం వారి చదువుకు కూడా బాధ్యత తీసుకునేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



బహిరంగ న్యాయ స్థానంలో బాలుడికి డీడీ అందజేస్తున్న ఆంజనేయరెడ్డి

పెరిగిన బియ్యం ధర

- కిలో రూ. 39 చేయాలన్న మిల్లర్లు
- రూ. 35కు అంగీకరించిన అధికారులు
- రైతు బజారులో కొత్త ధర అమలు
- ధాన్యం ధర పెరగడమే కారణం

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

జిల్లాలోని అన్ని రైతు బజారుల్లో ఇక నుంచి బియ్యం కిలో రూ. 35కు అమ్మనున్నారు. ఇప్పటి వరకు కిలో రూ. 30 మాత్రమే ధర ఉండగా, ఒక్కసారిగా ఐదు రూపాయలు పెంచారు. ఈ ధర పెంచడానికి ముందు అధికారులకు, బియ్యం మిల్లుల యజమానుల ప్రతినిధులకు మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. సుదీర్ఘ చర్చల అనంతరం రైతు బజారులలో బియ్యం మిల్లులు తరఫున నిర్వహిస్తున్న దుకాణాల్లో కిలో బియ్యం రూ. 35కు విక్రయించేలా అంగీకరించారు. బియ్యం మిల్లుల యజమానుల ప్రతినిధులు కిలో రూ. 39 చొప్పున విక్రయిస్తేనే గిట్టుబాటు కాదని మిల్లర్లు చాలా సేపు పట్టు పట్టినట్లుగా తెలిసింది. ఒక్కసారిగా అంత మొత్తం పెంచితే ప్రజా వ్యతిరేకత రావడంతో పాటు మార్కెట్లో బియ్యం దుకాణాలలోని బియ్యం ధరకు, రైతు బజారులలో విక్రయించే బియ్యం ధరకు మధ్య తేడా ఏముంటుందన్న అభిప్రాయం వ్యక్తమయింది.

ధాన్యం ధర పెరగడమే కారణం...

రైతుల నుంచి మిల్లర్లు 75 కిలోల ధాన్యాన్ని రూ. 1800 కొనుగోలు చేస్తున్నారు. 150 కిలోల ధాన్యాన్ని మిల్లు ఆడిస్తే 100 కిలోల బియ్యం వస్తాయి. అంటే రూ. 3600 విలువగల ధాన్యాన్ని పడితే వంద కిలోల బియ్యం వస్తే ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా కిలో రూ. 36కు అమ్మాల్సి ఉంటుంది. మిల్లులో ధాన్యం పట్టడానికి గాను ఎగుమతి, దిగుమతి వ్యయం,విద్యుత్ చార్జీలు, నిర్వహణ చార్జీలు, ఉద్యోగుల వేతనాలు అన్ని కలిపితే కిలో బియ్యం రూ. 40కు అమ్మితే గాని గిట్టుబాటు కాని పరిస్థితి ఉందని మిల్లరు వాదిస్తున్నారు. ఒక రూపాయి తగ్గించి లాభాపేక్ష లేకుండా కిలో బియ్యం రూ 39కు అమ్మాలన్నది మిల్లర్ల ప్రయత్నం. అయితే ప్రజలకు అందుబాటులో ధర ఉండాల్సిన అవసరం ఉండడంతో కిలో రూ.35కే అధికారులు పరిమితం చేశారు. బీపీటీ ధాన్యంను అడిన బియ్యానికి మాత్రమే ఈ ధర వర్తిస్తుంది.

మార్కెట్లో రూ. 45పైనే..

మార్కెట్లో ఇప్పుడు వివిధ బ్రాండ్ల బియ్యాలు ఉన్నాయి. ఈ బియ్యం ధరలు ఒక్కోచోట ఒక్కోలా ఉన్నాయి. ప్రస్తుతం కిలో రూ. 44 నుంచి 45 వరకు ఉంది. 25 కిలోల బస్తాను ఇంటికి తెచ్చుకుంటే అందుకయ్యే రవాణా చార్జీలు కూడా లెక్కించుకుంటే కిలో రూ. 50 దాకా పడుతుంది. ఇప్పుడు రైతు బజారులో మిల్లర్లు కిలో రూ. 35 అంటే ఒక్కసారిగా ఐదు రూపాయలు పెంచి విక్రయిస్తున్నందున మార్కెట్లో కూడా ఆమేరకు ధర పెరిగే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.పాత, కొత్త బియ్యం పేరిట, బ్రాండ్ల పేరిట ఇప్పటికే ధరలు వేర్వేరుగా ఉంటున్న సంగతి తెలిసిందే.

ఆటోనగర్ అభివృద్ధి ప్రదాత



ఐలా కార్యాలయం

●రూపురేఖలు మార్చిన వేమూరి రాజేంద్రప్రసాద్

●పెద్దదిక్కు కోల్పోయిన శ్రామికులు



ఆటోక్లస్టర్ కార్యాలయం

ఆటోనగర్ : ఆటోనగర్ రూపురేఖలు మార్చిన ఘనత ఆటోక్లస్టర్ మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాజేంద్రప్రసాద్ (71)కే దక్కింది. ఆయన మంగళవారం మృతి చెందిన విషయం విదితమే. ఇంజనీరింగ్ పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వేమూరి రాజేంద్రప్రసాద్ 1986లో ఆటోనగర్‌లో సొంతంగా పరిశ్రమ ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఆటోనగర్‌కు మట్టి కచ్చా రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ కూడా లేదు. వర్షాకాలంలో పాదచారులు నడవలేని స్థితి, మోకాళ్లలోతు బురద వాహనాలు ఆటోనగర్‌లోకి రాలేని స్థితి. ఆటోనగర్ సమస్యలను అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో 100 అడుగుల రోడ్డు నిర్మాణం జరిగింది. తరువాత ఆయన కార్మిక సంఘాలన్నింటిని ఒక తాటిపైకి తెచ్చి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేశారు.

కానూరు ఆటోనగర్ ఆవిర్భావానికి కృషి

జవహర్ ఆటోనగర్ పారిశ్రామికంగా విస్తరించి అవసరాలకు సరిపడకపోవడంతో 1996లో మరో కొత్త ఆటోనగర్ ఏర్పాటు చేయాల్సిందిగా వేమూరి అప్పటి టీడీపీ ప్రభుత్వాన్ని కోరారు. దీసీఎం చంద్రబాబు కానూరు ప్రాంతంలో 150 ఎకరాలలో కానూరు ఆటోనగర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. క్లస్టర్ నిధులతో అక్కడ రోడ్డు, డ్రైయిన్‌లు, విద్యుత్‌ను ఏర్పాటు చేశారు. నేడు కానూరు ఆటోనగర్‌లో 50 వేల మంది జీవానోపాధి పొందటానికి వేమూరి చేసిన కృషే కారణం.

క్లస్టర్ నిధులతో ఆటోనగర్ అభివృద్ధి

పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం 2002 లో క్లస్టర్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం పై అవగాహన కలిగిన వేమూరి అనేకసార్లు ఢిల్లీ వెళ్లి విజయవాడకు ఆటోక్లస్టర్ పథకాన్ని సాధించారు. హిందీ, ఇంగ్లీషుతో పాటు దేశంలోని ఐదు భాషలను అనర్గళంగా మాట్లాడే వేమూరి కేంద్ర ప్రభుత్వ అధికారులను తన వాక్ చాతుర్యంతో ఆకట్టుకొని ఆటోనగర్‌కు రూ. 32 కోట్ల నిధులు సాధించగలిగారు. ఈ నిధులతో ఆటోనగర్‌లోని ప్రతి రోడ్డును సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేసి డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించారు. ఆ నిధులతోనే కామన్ క్రిటికల్ మిషనరి సెంటర్, కామన్ ట్రేడ్ సెంటర్, ఐటీపీ, క్లస్టర్ భవనాలను నిర్మించారు.

కో ఆపరేటివ్ స్టోర్సుకు బీజం

కార్మికుల సంక్షేమానికి, జవహర్ ఆటోనగర్ మ్యూచువల్ ఎయిడెడ్ కన్స్యూమర్ కో ఆపరేటివ్ స్టోర్సును ఏర్పాటు చేసి ఆటోనగర్ వాసులకు తక్కువ ధరకే నిత్యావసరాలు అందించారు. దీని ఆధ్వర్యంలో హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేశారు. హౌసింగ్ ప్రాజెక్టు ద్వారా 485 మంది కార్మికులకు సొంత ఇంటి కలను నిజం చేశారు. స్టోర్సు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి పరిశ్రమలకు కావాల్సిన పరిజ్ఞానం, నైపుణ్యత అందించాలని ఆయన ఆశయం. ఆటోనగర్‌లో వర్గ విభేదాల వల్ల కళాశాల ఏర్పాటుకు అడ్డంకులు ఏర్పాడ్డాయి. దీంతో ఆయన ఆశయం నెరవేరలేదు.

ఐలా ఏర్పాటుకు అవిరళ కృషి

ఆటోనగర్ పై నగరపాలక సంస్థ అధికారులు ప్రజా ప్రతినిధులు సవతి తల్లి ప్రేమ చూపిస్తుండటంతో స్వయం ప్రతిపత్తి కోసం ఆయన ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఏర్పాటుకు కృషి చేశారు.

ఏటీఏ కార్యదర్శిగా సేవలు

ఆటోమొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యదర్శిగా ఆయన విశేషసేవలందించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలు, వారి పిల్లల కోసం స్కాలర్‌షిప్‌ల పంపిణీ, జీవిత బీమా వంటి సౌకర్యాలు కల్పించారు.



కామన్ క్రిటికల్ మెషిన్ సెంటర్

మెషినరి

త్రిపుల్ ఐటీ విద్యార్థుల నిరసన



ఐత్రీ బ్లాకు వద్ద నిరసన తెలుపుతున్న ఇంజనీరింగ్ తృతీయ సంవత్సర విద్యార్థులు

నూజివీడు టౌన్: త్రిపుల్ ఐటీ నాలుగో సంవత్సరం విద్యార్థుల దాడికి నిరసనగా తృతీయ సంవత్సర విద్యార్థులు ఐత్రీ బ్లాక్ వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. నూజివీడ త్రిపుల్ ఐటీలోని అధికారులకు విద్యార్థులు కొందరు తమకు సంబంధించిన విషయాలను చేరవేస్తున్నారనే అనుమానంతో నాలుగో ఏడాది విద్యార్థులు కొందరు మంగళవారం రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఐ2, ఐ1 బ్లాకుల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేసి దాడి చేశారని తృతీయ సంవత్సర విద్యార్థులు ఆరోపించారు. రెసిడెన్షియల్ బ్లాక్‌గా ఉండే నూజివీడు త్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఉన్న తాధికారుల నుంచి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మొత్తం క్యాంపస్‌లోని క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటున్నారు. అయినా ఐ1 నుంచి ఐ2కు సిబ్బంది క్వార్టర్స్ మీదుగానే విద్యార్థులను తీసుకువెళ్ళి దాడికి దిగటం, త్రిపుల్ ఐటీలో పూర్తిగా క్రమశిక్షణ లోపిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్‌జీయూకేటీ ఉన్నతాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థులు కోరుతున్నారు.

సెప్టెంబర్ ఏడున

రైతు సాధికార సంస్థ ముట్టడి

- **ప్రతి జిల్లాలోనూ రైతు సాధికార సెల్ అవసరం**
- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వెల్లడి**

విజయవాడ సెంట్రల్ : ఒకే దఫా రైతు రుణ మాఫీ డిమాండ్‌తో సెప్టెంబర్ ఏడో తేదీన గన్నవరంలో రైతు సాధికార సంస్థ ముట్టడి నిర్వహిస్తున్నట్లు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు రైతాంగ డిమాండ్ల వారోత్సవాలను నిర్వహించాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐకేఎస్ సమావేశంలో తీర్మానించినట్లు వివరించారు. వారం రోజుల పాటు అన్ని జిల్లాల్లో ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఏడో తేదీన జరిగే చలో గన్నవరం కార్యక్రమానికి రైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుప ునిచ్చారు. హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో బుధవారం రైతు సాధికారిక సంస్థ ముట్టడి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. వెంకయ్య మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ప్రహసనంగా మారిందన్నారు. ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2018లో ఒకేసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మిగిలిన రెండు విడతల రుణమాఫీలకు సంబంధించిన నిధులను ఒకేసారి విడుదల చేసి రైతులను రుణ విముక్తులను చేయాలన్నారు. లేనిపక్షంలో ఎన్నికల్లో రైతుల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు.

వ్యవసాయ విద్యార్థుల ఆందోళనకు మద్దతు

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు 22 రోజులుగా చేస్తున్న ఆందోళనకు మద్దతు పలుకుతున్నట్లు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవీవీ ప్రసాద్ తెలిపారు.. విద్యార్థుల న్యాయమైన కోర్కెలను తీర్చని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం కార్యదర్శి యలమందరావు, కృష్ణా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కామల ఉమామహేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ జోషి, పరసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగాల ఎంపికకు ఉచిత శిక్షణ

ఒకటి నుంచి ప్రారంభం

మచిలీపట్నం-రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ ద్వారా ఆర్మీ పోస్టుల నియామకాలకు సంబంధించి సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి అక్టోబరు ఒకటో తేదీ వరకు నెల రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు విజయవాడ స్టెప్ క్రిషి ఫీల్డ్ అధికారి సుబ్బరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబరు 16,17 తేదీల్లో రాజీవ్ గాంధీ క్రీడా మైదానం విజయనగరంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ జరుగుతుందని, ఇందుకు గాను ఎంపిక చేసిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణకు యానాం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లా అభ్యరులు అర్హులని ఆయన తెలియజేశారు. ఈ శిక్షణ ఆంధ్ర జాతీయ కళాశాల మచిలీపట్నం, ఎన్టీఆర్ స్టేడియం గుడివాడ, ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం విజయవాడ, మండల పరిషత్ ఆఫీసు నూజివీడులలో జరుగుతుందని తెలిపారు. శిక్షణకు అక్టోబరు ఒకటో తేదీ నాటికి 17 సంవత్సరాల ఆరు నెలల వయస్సు ఉండాలని 23 సంవత్సరాలు దాటకూడదని పేర్కొన్నారు. శరీరంపై పచ్చబొట్లు ఉన్న వారు అనర్హులన్నారు. మచిలీపట్నం డివిజన్ పరిధిలోని విద్యార్థులు 9949522694 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు జిల్లా యువజన సంక్షేమాధికారి యుగంధర్ పర్యవేక్షణలో జరుగుతుందని ఆయన తెలిపారు.

సామాన్యుడికి అందుబాటులో ఇసుక



ఫెర్రి ఇసుక రేవులో అధికారులకు సూచనలు చేస్తున్న మైనింగ్ శాఖ మంత్రి వెంకట్ సుజయ్‌కృష్ణ రంగారావు

భూగర్భ వనరుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగరావు

ఫెర్రి(ఇబ్రహీంపట్నం) : సామాన్యుడికి అందుబాటులో ఇసుక ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర భూగర్భ వనరుల శాఖ మంత్రి వెంకట సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. ఇబ్రహీంపట్నం ఫెర్రి ఇసుక రేవును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక రేవులో లోడింగ్, రవాణా చార్జీల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి ఇసుకను అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రూ. 700 కోట్ల ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా అందేంచే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఉచిత ఇసుక నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నప్పటికీ బహిరంగ మార్కెట్‌లో ఇసుక అమ్మకాలు ఎక్కువ మొత్తంలో జరుగుతున్నట్లు సమాచారం వస్తోందన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో ఇసుక నియంత్రణా కమిటీలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇసుక ఉచిత విధానాన్ని స్వయంగా పర్యవేక్షించాలనే ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక రీచ్‌ల నుంచి జిల్లాలో ఎక్కడయినా ఇసుక రవాణా చేస్తే లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ ధర ఒకే విధంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉందని, దీనిని అరికట్టడానికి ప్రత్యేక నిఘా వ్యవస్థ పని చేస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 17 లారీలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ జియోలజీ శాఖ కార్యదర్శి డి.శ్రీధర్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్.సి.ఎమ్.రవీంద్రనాథ్ బాబు, డీఎస్‌పీలు పి.విజయ్ పాల్, ఎం.బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొలనుభారతి ఆలయాన్ని తీర్చిదిద్దాలి

● శివానందలహరి

గుణదల : కొలను భారతి ఆలయాన్ని మరో బాసరగా తీర్చిదిద్దాలని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ప్రసాదంపాడులోని అమ్మవారి పీఠం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాసర సరస్వతీ ఆలయం తెలంగాణ పరిధిలో ఉన్నందున రాష్ట్రంలోని కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలం శివపురం గ్రామంలోని కొలనుభారతి (సరస్వతీ) ఆలయాన్ని దానికి దీటుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.. చిత్తూరు జిల్లా ఆరోగ్యశాఖ విభాగం అధ్యక్షురాలు సుధారాణి, ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధారాణి, ట్రస్టు సభ్యులు గోపిచంద్, కళావతి, జగన్మోహనరావు పాల్గొన్నారు.

వృత్తికే అంకితం

● 34 ఏళ్ల సర్వీసులో పది సాధారణ సెలవులను మాత్రమే ఉపయోగించుకున్న ఉపాధ్యాయుడు ● విద్యార్థుల అభిమాన గురువు సాయిమాస్టారు



విద్యార్థులతో...



సత్యసాయిబాబు మాస్టారు



నేషనల్ బిల్డర్స్ అవార్డు ప్రధానం చేస్తున్న గుడివాడ రోటరీ క్లబ్ సభ్యులు (పాతచిత్రం)

గుడివాడ రూరల్ : 34 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో కేవలం 10 సాధారణ సెలవులు మాత్రమే.. అదీ అనారోగ్య కారణాలతో ఉపయోగించుకున్న ఉపాధ్యాయుడు ఆయన. సాయి మాస్టారు అని పిల్లలు అభిమానంగా పిలుచుకునే ఇమ్మడిసింగు సత్యసాయిబాబు 1983వ సంవత్సరంలో గూడూరు మండలం ఆకుమూరి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. ఆరు సంవత్సరాలు ఇక్కడ కొనసాగి, పఠాన్‌పేట ప్రాథమిక పాఠశాలలో రెండు సంవత్సరాలు, చిట్టిగూడూరులో 11 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగారు. ఆ 19 ఏళ్లలో ఆయన ఒక్క సెలవు కూడా పెట్టలేదు. అనంతరం పెదముత్తేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై స్కూల్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. ఆ తరువాత గూడూరు ఉన్నత పాఠశాలలో రెండు సంవత్సరాలు కొనసాగారు. 2011వ సంవత్సరం గుడివాడ రూరల్ మండలం గంగాధరపురం(బిళ్లపాడు) ఉన్నత పాఠశాలకు వచ్చారు. అక్కడ కూడా ఆయన 2014వ సంవత్సరం వరకూ ఒక్క సెలవు కూడా పెట్టుకోలేదు. 2014లో వెంట వెంటనే రెండు పర్యాయాలు బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకున్నప్పుడు మాత్రం మూడు నెలల మెడికల్ లీవ్‌ను వినియోగించుకున్నారు.

సంవత్సరానికి 22 సెలవులు ప్రతి ఉపాధ్యాయుడు ఉపయోగించుకోవచ్చు. సాధారణ సెలవులు -15, ప్రత్యేక సెలవులు ఏడు ఉపయోగించుకోవచ్చు. 34 సంవత్సరాలలో 748 సెలవులు ఉపయోగించుకునే అవకాశం ఉన్నా 2015లో టైఫాయిడ్ జ్వరం కారణంగా కేవలం పది రోజులు సాధారణ సెలవులను ఉపయోగించుకున్నారు.

ఈయన భార్య కాకినాడలో ఉన్నత ఉద్యోగం నిర్వహిస్తున్నారు. సాధారణంగా భార్యలు వేరేచోట ఉద్యోగం చేస్తే భర్తలు కొన్నిసార్లు సెలవులుపెట్టి ఆ ప్రదేశాలకు వెళ్ళి వస్తుంటారు. కానీ సాయి మాస్టారు మాత్రం సెలవు వస్తేనే వెళతారు తప్ప సెలవు పెట్టి వెళ్ళే ప్రసక్తే లేదు. పాఠశాల ఉదయం 8.30 గంటలకే విధులకు హాజరవుతారు. సాయంత్రం పాఠశాల ముగిసి విద్యార్థులందరూ వెళ్ళిన తరువాతే ఆయన వెళతారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకిచ్చే ఒక్క అవార్డుకు సైతం ఆయన దరఖాస్తు చేయలేదంటే ఆయన ఔన్నత్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.

అనారోగ్య కారణంగా ఉద్యోగ విరమణ చేయాలని కుటుంబ సభ్యులు ఒత్తిడి తెచ్చినా ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న మక్కువతో మచిలీపట్నం నుంచి ప్రతిరోజూ కారులో గుడివాడ వచ్చివెళుతున్నారు. ఉద్యోగ విరమణ చేసేవరకూ పిల్లలకు చదువులు చెప్పడమే తన ధ్యేయమంటున్న సాయి మాస్టారు ఈ తరానికి ఆదర్శనీయుడు.

హెల్మెట్ లేదా? లైసెన్స్ రద్దు



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

● రేపటి నుంచి హెల్మెట్ వినియోగం తప్పనిసరి
● మొదటిసారి 100 జరిమానా.. రెండవ సారి లైసెన్స్ రద్దు
● విస్తృత ప్రచారానికి అధికారుల కసరత్తు



శిరస్త్రాణం భారమని పక్కన పడేస్తున్నారా? అయితే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేస్తారు జాగ్రత్త. హెల్మెట్ వినియోగంపై ఇప్పటికే పలు ప్రచార కార్యక్రమాలు చేపట్టిన అధికార యంత్రాంగం ఇకపై నిబంధనలను అమలు చేసేందుకు సిద్ధమయింది. శుక్రవారం నుంచి హెల్మెట్ లేకుండా ఎవరైనా పట్టుబడితే తొలి అపరాధానికి రూ.100 జరిమానా విధిస్తారు. రెండవ సారి కూడా పట్టుబడితే ఏకంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేస్తారు. అందుకనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశారు.

విజయవాడ : రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రంగం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ సంబంధిత శాఖలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వినియోగించేలా చర్యలు తీసుకోనుంది. హెల్మెట్ వినియోగంపై ఆసక్తి చూపని యువతపై రవాణా, ట్రాఫిక్, పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించనున్నారు. హెల్మెట్ లేకుండా మొదటిసారి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తారు. అలాగే కారుల్లో ప్రయాణించే వారికి సీటు బెల్టు తప్పనిసరి చేయనున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అత్యంత విలువైన ప్రాణాలు బలి కాకుండా ఉండేందుకు వాహనదారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

● హెల్మెట్ వినియోగంపై కలెక్టర్ సమీక్షా సమావేశం

హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేసిన నేపథ్యంలో జిల్లా పోలీస్, రవాణా, ట్రాఫిక్ శాఖ ఉన్నతాధికారులతో కలెక్టర్ లక్ష్మీకాంతం క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1వ తేది నుంచి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రతా సమన్వయ కమిటీ నిర్ణయించిన మేరకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేసినట్లు తెలిపారు. నగర జాయింట్ పోలీస్ కమిషనర్ జెవి.రమణకుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం హెల్మెట్ వినియోగించకపోవడం కారణంగా మృత్యువాత పడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ వినియోగంతో మరణాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని వాహనదారులు తప్పని సరిగా భద్రతా నియమాలు పాటించాలని కోరారు. నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్టు వినియోగించేలా చర్యలు తీసుకోనున్నట్లు డీసీపీ కాంతి రాణా తెలిపారు.

● రేపటి నుంచి ప్రత్యేక డ్రైవ్

జిల్లాలోని ప్రధాన జాతీయ రహదారుల వెంబడి భద్రతా నియమాలపై శుక్రవారం నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ మీరా ప్రసాద్ తెలిపారు. హెల్మెట్ వినియోగంపై ప్రధాన కూడళ్లలో మైకులతో ప్రచారం చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా నియమాలు పాటించి అధికారులకు సహకరించాలని కోరారు.

Caring... Sharing....

కేరింగ్... షేరింగ్..



● టీనేజర్స్‌ను మలచుకోవడంలో ఇవే కీలకం.. ● పిల్లల మాటకు విలువ ఇవ్వాలి
● అభిరుచి, సామర్థ్యాల ఆధారంగానే ప్రోత్సాహం ● ఇంటిలోనే వ్యక్తిత్వ వికాసం
● తల్లిదండ్రులు, గురువులదే బాధ్యత ● మంచి, చెడు తెలుసుకోలేని దశ
● టీనేజర్ల మనో వికాసానికి మానసిక, విద్యా నిపుణుల సూచన

కెరీర్ కలల సాకారంలో కౌమార దశదే కీలక పాత్ర. భవిష్యత్తును నిర్దేశించుకునేందుకు సరైన సమయం. మంచి వైపు అడుగులు పడినా, చెడు దిశగా ఆకర్షితులయినా ఈ దశలోనే. మానసిక పరిపక్వత సరిగా ఉండని ఈ ప్రాయంలో టీనేజర్లను సక్రమ మార్గంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉంది. పిల్లల నడవడికను గమనిస్తూ మంచీ చెడు విచక్షణ అర్థమయ్యేలా ఎప్పటికప్పుడు విడమర్చి చెప్పాలని మానసిక వైద్య నిపుణులు సూచిస్తున్నారు. సగటున ప్రతి తండ్రీ రోజుకు ఎనిమిది నిమిషాలు, తల్లి పదకొండు నిమిషాలు మాత్రమే పిల్లలతో మాట్లాడటానికి కేటాయిస్తున్నారని ఓ సర్వే సారాంశం. వృత్తి బాధ్యతల్లో నిమగ్నమయ్యే వారే కాదు. ఇంటిలో ఉండే గృహిణులదీ ఇదే వరస. ఓ సుదీర్ఘమైన ఫోన్ కాల్‌కు కేటాయించిన సమయం కూడా తల్లిదండ్రులు తమ పిల్లలకు కేటాయించడం లేదని తెలుస్తోంది. ఈ పరిణామమే తల్లిదండ్రులకు, పిల్లలకు నడుమ అగాధానికి కారణమై విపరిణామాలకు దారితీస్తోందని ఇటీవల చోటు చేసుకుంటున్న ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో టీనేజర్స్‌ను భావి లక్ష్యాల సాకారానికి సోపానంగా మలుచుకోవడానికి, స్ఫూర్తిదాయకంగా మార్చుకోవడానికి ఏం చేయాలో నిపుణులతో మాట్లాడి ఆంధ్రజ్యోతి అందిస్తున్న కథనం మీ కోసం...

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

పిల్లల సామర్థ్యాలు, ఆసక్తికే ప్రోత్సాహం

తరాలు మారుతున్నాయి. టీనేజ్ పిల్లల స్వరాలు మారుతున్నాయి. ఒకప్పుడు తమకు ఇష్టం ఉన్నా లేకపోయినా తల్లిదండ్రులు చెప్పిందే వేదంగా స్వీకరించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి వేరు. తమకు ఇష్టం లేకుంటే ఏమాత్రం మొహమాటం లేకుండా తిరస్కరించేస్తున్నారు. తాము ఎంచుకున్న మార్గంలో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆ మార్గం సరికాదని తల్లిదండ్రులు వారిస్తున్నా వినకుండా మొండికేస్తున్న వారు నానాటికీ పెరుగుతున్నారు. ఈ క్రమంలో టీనేజ్ బాలల్ని సరైన మార్గంలో నడిపించే విషయంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సున్నితంగా వ్యవహరించాలని మానసిక శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వాస్తవానికి పిల్లల ఆసక్తిని, అభిరుచిని గుర్తించి ప్రోత్సహిస్తే సత్ఫలితాలకు అవకాశముంటుంది. ఇందుకు నిపుణులతో ఆప్టిట్యూడ్ టెస్ట్ (అభిరుచి పరీక్ష) నిర్వహించి చిన్నారుల సామర్థ్యాన్ని అంచనా వేయవచ్చనేది ఎడ్యుకేషన్ సైకాలజిస్ట్‌ల మాట. ఏ రంగంలో ముందుకు వెళ్తే రాణించేందుకు అవకాశం ఉంటుందో ఈ పరీక్షతో తెలుసుకోవచ్చు. నగరం, జిల్లాలోని తల్లిదండ్రుల్లో ఎవరూ ఈ పరీక్ష నిర్వహించడం లేదు. తమ పిల్లల్ని ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, సీఏలుగా చూడాలనే ఆకాంక్షతో ఆ దిశగానే ప్రోత్సహిస్తున్న వాతావరణం నెలకొంది. దీంతో తల్లిదండ్రుల ఆకాంక్షలకు, పిల్లల ఆశలకు నడుమ సంఘర్షణ తలెత్తి దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆరాటపడటంలో తప్పులేదు. వారి ఆరాటం పిల్లల్లో సహజసిద్ధంగా నిబిడీకృతమైన సృజనకు పదును పెట్టేలా ఉన్నప్పుడే సత్ఫలితాలు సిద్ధిస్తాయి. అలా కాదని పెద్దలు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దే ప్రయత్నాలు చేస్తేనే ఇబ్బంది. ఈ పరిణామం టీనేజ్ డిప్రెషన్‌కు దారితీస్తోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అంతర్జాల శోధనపై ఓ కన్నేసి ఉంచాలి

ప్రస్తుత తరుణంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అంతర్జాలం, ఆండ్రాయిడ్ ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. వాటి వల్ల చదువుతో పాటు కెరీర్ విషయంలో చాలా విషయాలు తెలుసుకుంటున్నా పెడతోవ తొక్కేందుకూ దోహదం చేస్తున్నాయి. బ్లూవేల్ భూతం వణికిస్తున్న నేపథ్యంలో పిల్లల కదలికలపై ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విజ్ఞానాన్ని పెంచుకోవడానికి అంతర్జాల వినియోగం తప్పనిసరే. అయినా వారు పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత పెద్దలదే. అందుకే పిల్లలు అంతర్జాలంలో ఏఏ అంశాలు శోధిస్తున్నారో ఓ కంట కనిపెట్టడం అవశ్యం.



పిల్లల భావాలు వినాలి

వ్యక్తిత్వ వికాసం సంతరించుకునే క్రమంలో 11 నుంచి 19 ఏళ్ల నడుమ విస్తరించిన కౌమార దశ అత్యంత కీలకం. బాల్యదశలో అనుకరణ స్వభావాన్ని కలిగి ఉండే వారు టీనేజ్‌కు వచ్చేసరికి తాము పరిశీలించి, నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలనే ఉత్సుకత కలిగి ఉంటారు. దాని వల్ల కలిగే అనర్థాలపై ఎలాంటి ఆలోచన ఉండదు. మది తట్టినదే తడవుగా వెనకాముందూ చూడకుండా ఆచరణలో పెట్టేస్తారు. పర్యవసానాలపై విచక్షణ ఉండదు. అందుకే ఈ దశను మానసిక శాస్త్రవేత్తలు అత్యంత ప్రమాదకర దశగా అభివర్ణిస్తారు.

గురువులు, తల్లిదండ్రులు వీరితో మాట్లాడే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసి పేరెన్నికగన్న గొప్ప వ్యక్తులు, వారి నేపథ్యం, వారి అనుభవాలు, కష్టాలు వివరించడం ద్వారా టీనేజర్లలో నైతికవర్తన మెరుగయ్యే అవకాశం ఉంది. టీనేజి పిల్లలు చేసే తప్పులను నేరుగా ఎత్తి చూపితే వారిలో వ్యతిరేక స్వభావం అభివృద్ధి చెంది తట్టుకోలేరు. వారి మనసు గాయపడే పరిస్థితి ఉంటుంది. టీనేజర్లతో మాట్లాడే సమయంలో పెద్దలు తమకే అన్నీ తెలుసన్న అజ్ఞానాన్ని అహాన్ని పక్కన పెట్టాలి. అప్పుడే వారు మీ మాటలను ప్రేమగా ఆలకిస్తారు. నమ్ముతారు. తెలిసో తెలియకో కన్నవారు విసుక్కున్నా, కసురుకున్నా వికాసద్వారం మూసుకుపోయినట్లే.

హుందాగా వ్యవహరించాలి

టీవీ, సోషల్‌మీడియా, స్నేహితులు, కాలేజి... ఇలా చాలా అంశాలు టీనేజర్లను ప్రభావితం చేస్తాయి. మీ మాటల్లో టీవీల్లోని వినోదం ఉండాలి. మీ సంభాషణల్లో సోషల్ మీడియాలోని హుషారు జోష్ నింపాలి. మీ పలకరింపులో స్నేహంలోని మాధుర్యం ఉండాలి. మీ సాహచర్యంలో కళాశాలలోని విజ్ఞానం కనిపిస్తే మీ బిడ్డల భవిష్యత్తుకు ఢోకా లేనట్లే. పిల్లల్ని సరైనదారిలో పెట్టాలంటే ఇంటిలో సరైన వాతావరణం ఉండాలి. తల్లిదండ్రులు మానసికంగా ఎదగాలి. అప్పుడే పిల్లలతో మాట్లాడే సంభాషణలో పరిణతి కనిపిస్తుంది. ఓ గౌరవనీయమైన వ్యక్తితో సంభాషించే సమయంలో ఎంత హుందాగా వ్యవహరిస్తామో పిల్లలతో మాట్లాడే సమయంలోనూ అలాగే ఉండాలి.

మార్పును ఆమోదించాలి

కుటుంబ సభ్యులు అందరూ ఒక్క పూటయినా కలిసి భోజనం చేసేలా ఏర్పాటు చేసుకోవాలి. ఆ సమయంలో మనసారా మాట్లాడుకుంటారు. పిల్లలు తమ ఇష్టాయిష్టాలను దాచుకోకుండా చెప్పేస్తారనేది మనస్తత్వ నిపుణుల మాట. అయితే అప్పుడు లోపాల్ని ఎత్తి చూపడాలు, వైఫల్యాల్ని గుర్తు చేయడం, పక్కవారితో పోల్చడం చేయకూడదు. అలా అని విమర్శల్ని తట్టుకోలేనేంత అతి సున్నితంగా పిల్లల్ని తయారు చేయకూడదు. పిల్లల నుంచి మనమైనా మన నుంచి పిల్లలైనా సద్విమర్శల్ని సంతోషంగా స్వీకరించాలి. పిల్లలు మన కంటే పాతికేళ్ల తర్వాత పుట్టినవారు. వాళ్ల ఆలోచనలు, అభిప్రాయాలు, అభిరుచులు మనకంటే కాస్త భిన్నంగా ఉంటాయి. ఈ మార్పును గౌరవించాలి.

కౌన్సెలింగ్‌కు ఓ గంట కేటాయించాలి



పిల్లలు సమాజంలో ఎలా ఉండాలో నిర్దేశించుకునేది వారి ఉపాధ్యాయులు, అధ్యాపకులను చూసే. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే స్వభావాన్ని తమ పాఠాల ద్వారా చొప్పించాలి. పిల్లల్లోని సృజనను వెలికితీసి ప్రోత్సహించాలి. వసతిగృహాల్లో ఆశ్రయం పొందే పిల్లల విషయంలో వారి మానసిక ప్రవర్తనపై ఓ కన్నేసి ఉంచాలి. కెరీర్ కౌన్సెలింగ్‌కు వారానికి ఓ గంట కేటాయించాలి. విద్యాసంస్థలు ముందుకు వస్తే ఏపీ, తెలంగాణల్లోని కౌన్సెలింగ్ సైకాలజిస్ట్‌లు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం. విద్యారంగం పోకడలు మారాల్సి ఉంది. ఐఐటీ, మెడిసిన్, సీఏలే జీవితమనే వాదన సరికాదు.


- డాక్టర్ టి.ఎస్.రావు,
సీనియర్ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

ప్రొఫెషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ రాయించి ఎంచుకోవాలి



ర్యాంకులు, మార్కుల కంటే జీవితం అత్యంత విలువైనదని ప్రతి క్లాస్‌లోనూ చెప్తాం. బాగా కష్టపడి చదివితే ర్యాంకు వస్తుంది. సామర్థ్యానికి అనుగుణంగా పిల్లలను ప్రోత్సహించే స్వభావం తల్లిదండ్రుల్లో రావాలి. ప్రతి కోర్సుకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంది. ఏ కోర్సు చేసినా మంచి కెరీర్, వేతనం సొంతమవుతాయి. పిల్లవాడి ప్రతిభ ఏ రంగంలో ఉందో గుర్తించడానికి ప్రొఫెషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ రాయించి కోర్సు ఎంచుకోవడం మంచిది.

జె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్,
నారాయణ ఐఐటీ జేఈఈ కళాశాల



మాటలు, చేతలకు పొంతన ఉండాలి

కన్నవారి అలవాట్లు పిల్లలపై త్వరగా ప్రభావం చూపుతాయి. మిగిలిన పిల్లలతో పోలిస్తే ధూమపాన ప్రియుల సంతానం పొగాకుకు బానిసలు కావడానికి 80 శాతం అవకాశం ఉంది. అలాంటి పెద్దలు పిల్లలకు హితవు చెప్పే నైతిక హక్కు కోల్పోతారు. చెడు వ్యసనాలు ఉంటే వాటిని వదిలేసి ఆదర్శప్రాయంగా నిలవాలి.

● మనసారా మాట్లాడనివ్వాలి

టీనేజర్లు కాసేపు బడి గురించి, కాసేపు సినిమా గురించి, కాసేపు నేస్తాల గురించి కబుర్లు చెప్తారు. అలా మాట్లాడే సమయంలోనే వారి మనసులో గూడుకట్టుకున్న బాధనో భయాన్నో, అనుమానాన్నో చెప్పేస్తారు. అమ్మానాన్నలతో మనసారా మాట్లాడలేని పిల్లలే సోషల్ నెట్‌వర్కింగ్ వైపు ఆకర్షితులవుతారని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. మనసులోని భావాల్ని, అభిప్రాయాల్ని, భయాల్ని, పంచుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా ఉంటే ముక్కు, మొహం తెలియని ఫేస్‌బుక్ ఫ్రెండ్స్‌తో వ్యక్తిగత విషయాలు ఎందుకు మాట్లాడుకుంటారు?

సాగునీటి కష్టాలు!

- తూముల ఏర్పాటుకు దిగువ ప్రాంత రైతుల యత్నం
- ఎగువ ప్రాంత రైతుల అభ్యంతరం
- వారాబందితోనే సమన్యాయమని నిర్ణయం

పెడన-రూరల్: ఖరీఫ్‌సాగులో రైతులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. బల్లిపర్రు, మడక, నందమూరు, కాకర్లమూడి, జింజేరు, అచ్చయ్యవారిపాలెం, కానూరు, తాళ్ళపాలెం తదితర గ్రామాలకు రామరాజుపాలెం చానల్ ద్వారా సాగునీరు అందించాల్సి ఉంది. గత ఐదేళ్లుగా ఈ చానల్ ద్వారా సక్రమంగా నీరు రాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అడపాతడపా కురిసిన వర్షంతోనే కాలం వెళ్ళదీస్తున్నారు. ఈ ఏడాది పట్టిసీమ నీరు రావడంతో వ్యవసాయ పనులు ముందుగానే ప్రారంభించారు. తొలుత ఈ చానల్ ద్వారా సక్రమంగానే నీరు వచ్చినప్పటికీ ఆ తరువాత అధికారులు నిలిపి వేయడంతో రైతుల కష్టాలు మొదలయ్యాయి. ఈ ప్రాంతంలో 4వేల ఎకరాల ఆయకట్టుకు ఈ కాలువ ద్వారా నీరు అందించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో శివారు గ్రామమైన కానూరు ప్రాంత రైతులు మంగళవారం రాత్రి డ్రాప్ నుంచి నీరు సక్రమంగా అందడం లేదని తూముల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న ఎగువ ప్రాంత గ్రామాల రైతులు నందమూరు సర్పంచ్ పరసా రాంబాబును కలసి పరిస్థితి వివరించారు. రైతులు సంఘటనా స్థలంకు వెళ్ళగా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. మచిలీపట్నం ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, నందమూరు సర్పంచ్ పరసా రాంబాబులు రైతులను శాంతింప చేసి బుధవారం నందమూరులో రైతులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఏడేళ్లక్రితం వారాబందీ పేరుతో రైతులకు నీరందించే వారని, దరిమిళా ఆ పద్ధతికి స్వస్తి పలికి ఎగువ, దిగువ రైతులు ఇష్టానుసారం మోటార్లు పెట్టుకోవడంతో నీటి సమస్య మొదలైందని పేర్కొన్నారు. బుద్దాలపాలెం డ్రాప్ వరకు సక్రమంగా నీరు వస్తోందని, తరువాత వచ్చే నీరు ఆయిల్ ఇంజన్లకు కూడా అందడం లేదని పేర్కొన్నారు. కానూరు రైతులు తమ సొంత నిధులతో రామరాజుపాలెం చానల్ శివారు ప్రాంతం ఉండాల్సిన దానికంటే ఎక్కువ లోతుతవ్వడం వల్లే సమస్య ఉత్పన్నమవుతోందని ఎగువ ప్రాంత రైతులు వాదించగా, మిగులు జలాలనే వినియోగిస్తున్నామంటూ



రామరాజుపాలెం చానల్ శివారులో తూములు తొలగించిన ప్రదేశం

కానూరు రైతులు ప్రతివాదం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగినప్పటికీ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో మాదిరిగా వారాబందితో న్యాయం జరుగుతుందని ఒక అభిప్రాయానికి వచ్చారు. ఈ విషయమై ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని నాయకులు తెలిపారు. లజ్జబండలో వర్షపు నీరు ఎక్కువగా ఉన్నందున తాత్కాలిక లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే సమస్య తీవ్రత కొంత తగ్గుతుందని రైతులు సూచించారు. నీటి సంఘ అధ్యక్షుడు వేమూరి రాజేంద్రప్రసాద్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తాతా ఉమా, ఎం. సీతారామయ్య, నాగరవి, వి.ప్రసాద్, జన్ను బాబూరావు, రైతులు పాల్గొన్నారు.



లో లెవల్ బెడ్ తవ్వకంతోనే నష్టం
- గంజాల శ్రీమన్నారాయణ, రైతు, కోటవానిపాలెం

చానల్ శివారు భూములు అవసరానికి మించి తవ్వినందున ఎగువ ప్రాంతంలో నీరు నిల్వడంలేదు. దీంతో సాగునీరు రావడం లేదు. కాలువలో ఆయిల్ ఇంజన్లు పెట్టకూడదన్న నిబంధనలతో వర్షాలపైనే ఆధారపడ్డాం. అవసరమైతే లో లెవల్ పూడ్చించాలి.



రైతులందరికీ సమ న్యాయం జరగాలి
- పరసా రాంబాబు, నందమూరు సర్పంచ్

రామరాజుపాలెం ఛానల్ ద్వారా సాగునీరు రాక ఎనిమిది గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు నిబంధనలు పాటించడం లేదు. కానూరు వద్ద తూములు ఏర్పాటు చేస్తున్నారని రైతులు తెలిపారు. పల్లంవైపు పారుతున్న నీటిని మిగులు జలాలుగా పేర్కొంటున్నారు. ఎగువ ప్రాంత డ్రాప్‌లకు నీరందడం లేదు. అందరికీ నీరందేలా ఎత్తిపోతల పథకం అవసరం.

దళారీలను నమ్మవద్దు

- సౌదీ అరేబియాలో బానిస బతుకు భరించలేక ఓ యువకుడి ఆత్మహత్యాయత్నం
- ఎంపీ కొనకళ్ళను ఆశ్రయించిన తల్లిదండ్రులు
- ఆయన చొరవతో బందరు చేరుకున్న రూఫా

మచిలీపట్నం-కోనేరుసెంటర్: ఉద్యోగం ఇప్పిస్తాననే దళారీలపై నిరుద్యోగ యువత ఓ కన్నేసి ఉంచాలని బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. బానిస బతుకు నుంచి తన కుమారుడిని కాపాడిన ఎంపీ కొనకళ్ళను రూఫా తల్లిదండ్రులు బుధవారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. బందరుకు చెందిన మహమ్మద్ రూఫా.. సౌదీ అరేబియాలో బానిస బతుకు బతకలేక ఆత్మహత్యాయత్నానికి సిద్ధపడ్డాడు. ఆ సమయంలో ఎంపీ కొనకళ్ళ.. రూఫా తిరిగి బందరు వచ్చేందుకు కృషి చేశారు. రూఫాకు ఒక మంచి ఉద్యోగం ఇప్పిస్తామని ఎవరో దళారి నమ్మబలికితే సౌదీ అరేబియా వెళ్ళాడు. తీరా అక్కడికి వెళ్లేసరికి గొర్రెలను కాయమన్నారు. వెట్టి చాకిరి చేయించారు. పాస్‌పోర్టు లాక్కున్నారు. నిర్బంధించారు. బానిస బతుకు బతకలేక, కష్టాలు భరించలేక ఆత్మహత్యాయత్నానికి సిద్ధమయ్యాడు. ఈ విషయం రోఫా తల్లిదండ్రులకు తెలియడంతో వారు ఎంపీ కొనకళ్ళను



ఎంపీ కొనకళ్ళ నారాయణరావును సన్మానిస్తున్న రూఫా. చిత్రంలో బుల్లయ్య, రవూఫ్, ఇలియాస్‌పాషా తదితరులు

ఆశ్రయించారు. స్పందించిన ఎంపీ ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి సుష్మాస్వరాజ్ దృష్టికి తీసుకెళ్ళారు. ఆమె చొరవ తీసుకోవడంతో బుధవారం రూఫా బందరు చేరుకున్నాడు. తల్లిదండ్రులకు, తనకు సాయం చేసిన ఎంపీని చూసి ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ, నిరుద్యోగులు దళారీల మాటలు విని మోసపోవద్దన్నారు. రూఫా మాట్లాడుతూ, తనకు ఎంపీ కొనకళ్ళ పునర్జన్మ ఇచ్చారన్నారు. ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి ఇలియాస్‌పాషా, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

వాతావరణంలో మార్పు.. వనామీ రొయ్యల మృత్యువాత



చనిపోయి ఎరుపు రంగులో మారిన రొయ్యలు

- ఆక్వా రైతు కుదేలు
- అప్పులపాలవుతున్నామని ఆందోళన
- నాణ్యమైన రొయ్య పిల్లల హేచరీలు ఏర్పాటు చేయాలని వినతి

కలిదిండి : వాతావరణంలో ఏర్పడిన మార్పులతో చెరువుల్లో ఆక్సిజన్ కొరత ఏర్పడి వనామీ రొయ్యలు మృత్యువాత పడుతున్నాయి. మండలంలో తొమ్మిది వేల ఎకరాల్లో వనామీ రొయ్యల సాగు చేస్తున్నారు. మూలలంక, యడవల్లి, మట్టగుంట, భాస్కరరావుపేట, పెదలంక, కొండంగి, గొల్లగూడెం, కొండూరు గ్రామాల్లోని చెరువుల్లో రొయ్యలు చనిపోతుండడంతో కౌంట్‌కు రాకుండానే హడావుడిగా పట్టుబడి చేస్తున్నారు. ఆక్సిజన్ కొరతతోపాటు రొయ్యలకు వైట్‌కాట్ వ్యాధి సోకడంతో చిన్నరొయ్యలు సైతం చనిపోతున్నాయి. వనామి రొయ్యలసాగు కొంతకాలంగా లాభదాయకంగా ఉండడంతో చేపల చెరువులో సైతం రొయ్యల పెంపకం చేపట్టారు. ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు. కనీసం ఖర్చులు కూడా రాకపోవడంతో అప్పులపాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన రొయ్యలు ఎరుపు రంగుగా మారడంతో వ్యాపారులు కొనుగోలు చేయడంలేదు. దీంతో వాటిని గోతుల్లో వేసి పూడ్చుతున్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో ఏరియేటర్లుఏర్పాటు చేస్తున్నప్పటికీ ఫలితం ఉండడంలేదని ఆక్వా రైతులు వాపోతున్నారు. అకస్మాత్తుగా రొయ్యలు చనిపోయి రంగుమారడంతో వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నాసిరకం రొయ్యల పిల్లల హేచరీల కారణంగా చిన్న సైజు రొయ్యలు మృత్యువాత పడుతున్నాయని, నాణ్యత రొయ్య పిల్లల హేచరీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పఠనాశక్తితో ఉజ్వల భవిష్యత్

గుడివాడ (రాజేంద్రనగర్): పఠనాశక్తి ఉన్న యువకులు ఉజ్వల భవిష్యత్‌ను సొంతం చేసుకుంటారని రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు పి . పార్వతి అన్నారు. స్థానిక గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు బుధవారం ఆమె మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువత పఠనాశక్తి వల్ల అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. చిన్ననాటి నుంచే పుస్తకాలపై మక్కువ పెంచుకొని పఠనాశక్తిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని తద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. గుడివాడ గ్రంథాలయంలో చదువుకొని ఏడుగురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఉద్యోగాలు పొందిన వెంకటరత్నం, సురేష్, రాంప్రసాద్‌లను సన్మానించారు. సివిల్ సర్వీసెస్‌కు కావాల్సిన స్టడీ మెటీరియల్‌ను గ్రంథాలయానికి అందజేసిన విజయకుమార్ అనే యువకుడిని ఆమె



ఉద్యోగం పొందిన యువకులను అభినందిస్తున్న పౌర గ్రంథాలయ సంచాలకులు పార్వతి

అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వై కృష్ణారావు, ఏఎన్‌ఆర్ కళాశాల కోశాధికారి కెఎస్ అప్పారావు, విజన్ ఫౌండేషన్ అధ్యక్షులు విజయకుమార్, గ్రంథాలయ అధికారిణి కె రమాదేవి, చక్కా పాండు రంగారావు, ఆనంద్‌మోహన్‌బోస్, డిఆర్‌బి ప్రసాద్, అవిర్నేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హాయ్ బుజ్జీ



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే.. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

1500 (పునరుజ్జీవన కాలం)



యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY


చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు

రంగు రంగుల్లో



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

గణేష్ నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించండి

ఎస్పీ సర్వేశ్రేష్ఠ త్రిపాఠి

మచిలీపట్నం-రూరల్ : గణేష్ నిమజ్జనంలో భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సర్వేశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామపంచాయతీ వద్ద గల మంగినపూడి బీచ్‌లో నిమజ్జన ఏర్పాట్లును బుధవారం ఆయన సందర్శించి, పలువురు వలంటీర్లతో మాట్లాడారు.

స్థానిక మత్స్యకార సంఘాలు, ఫొటోగ్రాఫర్లతో చర్చించి నిమజ్జనాల సమయంలో భక్తులకు ఎటువంటి అ సౌకర్యాలు కల్గకుండా సేవ చేయాలన్నారు. సముద్రంలో నిమజ్జనం చేసే ప్రాంతాలను గుర్తించి భక్తులను అటు వైపునకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 25 మందిని కమ్యూనిటీ పవర్ అధికార్లుగా గుర్తించి నిమజ్జనాలకు వినియోగించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎస్పీ హుస్సేన్, రూరల్ సిఐ నరసింహమూర్తి, ఎస్సైలు శ్రీనివాసరావు, మధుసూధనరావు, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



గజ ఈతగాళ్ళతో మాట్లాడుతున్న ఎస్పీ సర్వేశ్రేష్ఠ తిపాఠి, చిత్రంలో రూరల్ సీఐ నరసింహమూర్తి, ఎస్సైలు శ్రీనివాసరావు, మధుసూదనరావు



పోలీసులు స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

12500 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

గంపలగూడెం: నిషేధిత 12,500 గుట్కా ప్యాకెట్లు గుట్కా వ్యాపారి నుంచి పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. కల్లూరు మండలం ఎన్నవల్లి గ్రామానికి చెందిన పసుమర్తి నాగేంద్రం అనే వ్యక్తి 12,500 గుట్కా ప్యాకెట్లను తీసుకుని నెమలికి చేరుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతనిపై దాడిచేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

పింఛన్ల సొమ్ము స్వాహాపై

కొనసాగుతున్న విచారణ

తిరువూరు: స్థానిక మునిసిపాలిటీలో సామాజిక పింఛన్ల సొమ్ము స్వాహాపై విచారణ కొనసాగుతుంది. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సిబ్బంది స్టేట్‌బ్యాంక్‌లో సామాజిక పింఛన్ల సొమ్ములకు సంబంధించి చెక్కులు నగదుగా ఎవరు మార్చారు, తిరిగి బ్యాంక్ ద్వారా డీఆర్‌డీఏకు ఎంత జమ చేశారు, తదితర అంశాలపై బ్యాంక్ నుంచి నివేదిక తీసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఆంధ్రజ్యోతిలో పింఛన్ల సొమ్ము స్వాహాపై వచ్చిన కథనంతో స్పందించిన కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాలపై నూజివీడు ఆర్డీవో చేకూరి రంగయ్య మంగళవారం రాత్రి వరకు మున్సిపల్ కార్యాలయంలో ఉండి రికార్డులు పరిశీలించి పింఛన్లు సొమ్ములు పంపిణీ చేసిన సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. ఆర్డీవో విచారణ సందర్భంగా కార్యాలయంలో పింఛన్ పంపిణీకి సంబంధించిన రికార్డు కనిపించకపోయినా విచారణాధికారి ఆర్డీవో వెళ్ళిన తదుపరి ఆ రికార్డు ప్రత్యక్షమవ్వటం గమనార్హం. పట్టణంలో పశువుల సంత విషయంలో కొందరు సిబ్బంది తప్పుడు సమాచారం అందించి గతంలో రూ.49 లక్షలు పాడిన పశువుల సంతను ఈ ఏడాది సుమారు, రూ.9 లక్షలకే కేటాయించారు. నిబంధనల ప్రకారం వారంలో రెండురోజులే పశువుల సంత నిర్వహించవల్సి ఉండగా కొందరు సిబ్బంది సహకారంతో అవకాశాన్ని బట్టి వారానికి నాలుగురోజులు సంత నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారిలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపుల నిర్వాహకుల నుంచి కార్యాలయంకు చెందిన ఒకరు అదనంగా సొమ్ములు వసూలు చేసినట్లు కొందరు ఫిర్యాదుచేశారు. పింఛన్ల సొమ్ముపై ఒక వైపు విచారణ కొనసాగుతుండగా, మరోవైపు కొందరు బాధితులు తమ నుంచి కార్యాలయంకు చెందిన ఉద్యోగి ఏమేరకు సొమ్ములు వసూలు చేసింది కమిషనర్‌కు వివరిస్తున్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి పలు ప్రభుత్వ పథకాలు

మత్స్యశాఖ ఏడీ రాఘవ రెడ్డి

మచిలీపట్నం-రూరల్ : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న పలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ ఏడీ ఎ.వి.రాఘవరెడ్డి అన్నారు. మచిలీపట్నం పట్టణ పరిధిలోని గిలకలదిండిలో రిలయన్స్ ఫౌండేషన్, జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై మత్స్యకారులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో రాఘవరెడ్డి మాట్లాడారు. ప్రతి మత్స్యకారుడు 15 రూపాయలు కట్టి చంద్రన్న బీమా పథకంలోకి చేరాలన్నారు. 5 లక్షల రూపాయల బోటును 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రిల యన్స్ ఫౌండేషన్ మేనేజర్ వనపర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా మత్స్యకారులకు, బోటు యాజమానులు, డ్రైవర్లకు సముద్రంలో మత్స్య సంపద, వాతావరణ కదిలికలు అందిస్తుంది. శాటిలైట్ ద్వారా సముద్రంలో జరిగే విపత్కర పరి స్థితులు, మత్స్య సంపద ఏ దిశగా ఉందో వేటకు వెళ్ళిన మత్స్యకారులకు రెండు రోజుల ముందుగా రిలయన్స్ అందించడం జరుగు తుందన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ వారి 18004198800 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉదయం 9.30 గం.లకు, రాత్రి 7.30 గం.లకు బోటు యాజమానులు, డ్రైవర్లు సముద్రంలోని స్థితిగతులను తెలుసుకొనుటకు సంప్రదించవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది, బోటు యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మత్స్యశాఖ ఏడీ రాఘవరెడ్డి

టీడీపీ నాయకుడు 'కోడెల' విగ్రహం ధ్వంసం

చందర్లపాడు: మండలంలోని కాసరబాద గ్రామంలో టీడీపీ నాయకుడు, సర్పంచ్ కోడెల కృష్ణకుమారి భర్త స్వర్గీయ కోడెల వెంకట్రావు విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామంలోని ప్రధాన సెంటర్‌లోని వెంకట్రావు విగ్రహాన్ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామస్థుల ఫిర్యాదుపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కాసరబాద గ్రామంలో ధ్వంసమైన టీడీపీ నాయకుడు కోడెల వెంకట్రావు విగ్రహం

56 వేల టేకు మొక్కల పంపిణీ

నూజివీడు రూరల్ : వనం-మనం కింద మండలంలో 56 వేల టేకు మొక్కల పంపిణీకి సిద్ధం చేసినట్లు ఎంపీడీఎవో పి.అనురాధ తెలిపారు. ఈ ఏడాది లక్షన్నరకు పైగా మొక్క లను ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, ఇతర సంస్థల్లో నాటడం జరిగిందన్నారు. రైతులు పొలంగట్లు, గ్రామాల్లోని చెరువు గట్లపై, పాఠశాలల్లో నాటేం దుకు 56 వేల మొక్కలు అందిస్తామన్నారు. మొక్కలు అవసరమైన ప్రధానోపాధ్యాయులు, రైతులు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయంలో ఇండెంట్ ఇవ్వాలని కోరారు.

పీహెచ్‌సీని 24 పడకల ఆసుపత్రిగా మార్చాలి

చాట్రాయి : చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 పడకల ఆసుపత్రిగా మార్చాలని జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటి బసవారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, చాట్రాయి సర్పంచ్ కోట జోషి మంత్రి కామినేని శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

పౌష్టికాహారమంటే ఇదేనా!

● పాఠశాలకు కుళ్లిన కోడిగుడ్లు సరఫరా ● ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన

విస్సన్నపేట: విస్సన్నపేటలో జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఇచ్చే కోడిగుడ్లు నాణ్యత లేకపోవడంతో పాటు, కుళ్ళిపోయి పురుగులు పట్టడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. విస్సన్నపేట హైస్కూల్లో సుమారు 750 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లు అందజేసే కాంట్రాక్టర్ కుళ్ళిపోయిన, పురుగులు పట్టిన కోడిగుడ్లను సరఫరా చేయటంపై పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ పర్వతం రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం గుడ్లు వండేందుకు వంట ఏజన్సీవారు పరిశీలిస్తూ ఉండగా, సుమారు 30 కోడిగుడ్లు ఈ విధంగా ఉన్నాయి. దీనిపై విద్యాకమిటీ ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ కోళ్ళఫారాల్లో నాణ్యమైన కోడిగుడ్లు బయట మార్కెట్‌లకు తరలించిన తరువాత మిగిలిపోయిన చిన్న కోడిగుడ్లు, కుళ్ళిపోయిన కోడిగుడ్లను కాంట్రాక్టర్లు ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు తరలిస్తున్నారని తెలిపారు. గతంలోనూ ఈవిధంగా గుడ్లు పాడైపోయిన సంఘటన జరిగిందని, మళ్ళీ పునరావృతం కావడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.



కుళ్ళిపోయిన కోడిగుడ్లను పరిశీలిస్తున్న పాఠశాల కమిటీ ఛైర్మన్ రామకృష్ణ



పాఠశాలకు సరఫరా అయిన కుళ్లిన కోడిగుడ్లు

కుళ్లిన కోడిగుడ్లు రావడం నిజమే

వెంకటేశ్వరమ్మ, ప్రధానోపాధ్యాయురాలు

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరమ్మను వివరణ కోరగా కుళ్ళిపోయిన, పురుగులు పడిన కోడిగుడ్లు వచ్చిన మాట వాస్తవమేనని తెలిపారు. కోడిగుడ్లు నిల్వవున్న గదిలో పరిశీలించగా అక్కడకూడా ఎక్కువ శాతం కోడిగుడ్లు కుళ్ళిపోయినట్లుగా దుర్వాసన రావడంపై రామకృష్ణ, వెంకటేశ్వరమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి ఎ.వెంకట రత్నంకు ఫిర్యాదు చేస్తామన్నారు.

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కధువా సి) కార్గిల్ డి) రాజేరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా



11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహాల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. ‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కొర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్‌ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ



33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. ‘జార్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారిసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంబన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిన్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. సూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) ఆంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల బేధం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సుల్లో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే ఆవరణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టే స్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటి), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బీసీఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఇఎ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఇబి), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బీఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రెయినింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది. పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

సినిమాలు

నటరాజ్	: నక్షత్రం
రేవతి	: ఫిదా
మినీ రేవతి	: లై
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: అర్జున్‌రెడ్డి
సిరి వెంకట్	: వివేకం
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: గౌతమ్‌నంద
బృందావన్	: విఐపి-2
రామరాజు	: ఆనందోబ్రహ్మ

మంత్రి రాజీనామా చేయాలి

● 3వ రోజుకు చేరిన దీక్షలు



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దళిత జేఏసీ నాయకులు

మచిలీపట్నం-టౌన్ : ఎస్సీల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మడి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. దళిత జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు శిబిరాన్ని విద్యాసాగర్ ప్రారంభించి ప్రసంగించారు. మంత్రి వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ దీక్షలకు నాయకులు కె.చంద్రశేఖర్, ఎం కోటేశ్వరరావు, ఆవుల ప్రవీణ్, బి.సుబ్రహ్మణ్యం, చక్రపాణి, మారుమూడి విక్టర్ ప్రసాద్ తదితరులు మద్దతు తెలిపారు. దీక్షలో కొడాలి శివ, మనోహర్, సుబ్రహ్మణ్యం, బాబు, నవీన్, మున్నా, నాగేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.



రూ. లక్ష రుణం అందిస్తాం : శశికుమార్

మచిలీపట్నం-టౌన్ : ఇకపై అర్హత గల డ్వాక్రా మహిళకు లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని స్త్రీనిధి, అసిస్టెంట్ జనరల్ మేనేజరు శశికుమార్ అన్నారు. స్థానిక చిలకలపూడిలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం డ్వాక్రా మహిళల రుణాల పంపిణీ, రికవరీలపై శశికుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమాఖ్యలు 75 శాతం రుణాలు చెల్లిస్తే రుణాలు అందిస్తామన్నారు. ఇప్పటి వరకు పాతిక వేలు మాత్రమే రుణాలు ఇచ్చేవారని, పట్టణాల్లో ఈ రుణం సొమ్మును లక్ష వరకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజరు రాధాగోవిందం, సిటిమిషన్ కోఆర్డినేటర్ రవికుమార్, బోగేశ్వరరావు, మమత, షర్బన్, ఆనంద్, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ నారదముని, పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, తదితరులు

భూ సమస్యలు పరిష్కారంతో రైతులకు మేలు

మచిలీపట్నం-రూరల్ : భూ సమస్యలు పరిష్కారంతో రైతులకు మేలు జరుగుతుందని తహసీల్దార్ నారదముని అన్నారు. మండల పరిధిలోని ఆరిశేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన మీఇంటికి- మీ భూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ గ్రామసభలు నిర్వహించిందన్నారు. రెవెన్యూ అధికారులంతా ఉన్న ఈ గ్రామసభలో రైతుల సమస్యలు సులువుగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులు సమర్పించిన 59 దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆరిశేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖుడు నరిశెట్టి రత్తయ్య, ఉప సర్పంచ్ పులి రత్తయ్య, మాజీ సర్పంచ్ చండిక పాండురంగారావు, నీటి సంఘ అధ్యక్షుడు చండిక ఉపేంద్రబాబు, రామదేణు వేణు, తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టర్లకు ఎందుకు నోటీసులు ఇవ్వటం లేదని అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్



టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వావాదం

అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి

● అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ● కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ బాబాప్రసాద్ ఆగ్రహం

మచిలీపట్నం-టౌన్ : పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, రిజర్వాయర్ల పనులు వేగవంతంగా పూర్తి కాకపోతే కాంట్రాక్టర్లపైనే కాకుండా అధికారులపై చర్యలు తప్పవని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా నడవడం లేదన్న ప్రతిపక్ష సభ్యుల వాదనను చైర్మన్ సమర్థించారు. ప్రతిపక్ష సభ్యుల వాదనలను ఖండించే మునిసిపల్ చైర్మన్ ఈసమావేశంలో మునిసిపల్ ఇంజనీరు త్రినాథ్‌పై విరుచుకుపడ్డారు. ఇందుకు ప్రతిపక్షాలు కూడా గొంతు కలపడంతో ఇంజనీర్లు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. కోఆప్షన్ సభ్యుడు గనిపిశెట్టి గోపాల్ తొలుత అభివృద్ధి పనుల జాప్యంపై ధ్వజమెత్తారు. రెండేళ్ళుగా కాంట్రాక్టర్లు నత్తనడకన పనులు చేస్తున్నారన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికార పక్ష సభ్యుడు గోపాల్ డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనులపై తిరస్కరణ

3వ వార్డులో వలందపాలెంలో రూ.4.63 లక్షల ఎస్సీ, ఎస్టీ నిధులతో సీసీ డ్రైన్‌ను నిర్మించేందుకు కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. దీనిపై పనులు చేయకుండా పడకేసిన కాంట్రాక్టరు నరేంద్రను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికార, ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అనంతరం 3వ వార్డు కౌన్సిలర్ ఉప ప్రతిపక్ష నాయకుడు శీలం బాబ్జీ ఆమోదంతో ఆ రోడ్డు పనులను కాంట్రాక్టర్‌కు ఇచ్చేందుకు తిరస్కరించారు.

ఏఈలు పనులపై శ్రద్ధ వహించడం లేదు - ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ

పట్టణంలో ఎస్టిమేట్లు వేయడం, పనుల పర్యవేక్షణపై ఏఈలు సక్రమంగా వ్యవహరించడం లేదని ప్రతిపక్ష నాయకులు సుబ్బన్న, నాగరాజులు ధ్వజమెత్తారు. తన వార్డులో రోడ్లు, డ్రెయిన్ల ఎస్టిమేట్లు తక్కువగా వేయడం వల్ల కాంట్రాక్టర్లు నష్టపోతున్నారన్నారు. దీంతో ఏఈలను చైర్మన్ వేదిక వద్దకు పిలిపించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు.

తీవ్ర వాగ్వివాదం - పరస్పర ఆరోపణలు

పరాసుపేట సెంటర్‌లో సికె నాయుడు విగ్రహం తొల గింపుపై అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. బుధవారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పరాసుపేట సెంటర్ అభివృద్ధికి రూ.4.97 లక్షలు మంజూరుపై జరిగిన చర్చలో ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. గతంలో జరిపిన రెండున్నర లక్షల అభివృద్ధి పనులను ఎన్‌హెచ్ అధికారులు తొలగించారు కదా! ఇప్పుడు మళ్ళీ జాతీయ రహదారి సంస్థ అనుమతులు లేకుండా ఎలా అభివృద్ధి నిర్మాణాలు చేస్తారని ప్రతిపక్ష సభ్యులు సుబ్బన్న, సూరిబాబు ధ్వజమెత్తారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

మచిలీపట్నం-రూరల్ : గూడూరు మండలంలోని చిట్టిగూడురులో మానవ అక్రమ రవాణపై గ్రామస్థులతో అవగాహన సదస్సును నరసింహ ఐటీఐ కళాశాల, క్రాసా, మైచాయిస్ సంస్థ, శ్రీసాయి తెలుగు పండిట్ శిక్షణా కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా గృహహింస, బాల్య వివాహాలు, మహిళలను ప్రలోభాలకు గురిచేసి, అక్రమ రవాణ తదితర విషయాలను వీడియో ప్రదర్శనలు నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల కృష్ణ, క్రాసా సంస్థ డైరెక్టర్ టి.ఏసుపాదం, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ పి.కావ్యశ్రీ, విజయలక్ష్మి, ఎస్.వెంకటేశ్వరరావు, కిరణ్, జోసఫ్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల్లో ప్లాస్టిక్ గ్లాసులు వేయకండి

మచిలీపట్నం-టౌన్ : మురుగు కాల్వల్లో ప్లాస్టిక్ గ్లాసులు, చెత్తా చెదారం ఎవరూ వేయవద్దని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ కోరారు. 35వ వార్డులోని చెమ్మనగిరిపేటలోని మురుగుకాల్వల్లో కార్మి కులు నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను చైర్మన్ బుధవారం పరి శీలించారు. పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలన్నారు.



శానిటేషన్ పనులను తనిఖీ చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్



పెడనకు చెందిన కుమార్‌కు సీఎంఆర్ఎఫ్ 2.50 లక్షలు అందజేస్తున్న ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, చిత్రంలో బుల్లయ్య, జగదీష్, ఇలియాస్‌పాషా తదితరులు

ఆర్థిక సాయం అందజేత

మచిలీపట్నం-కోనేరుసెంటర్ : అనారోగ్యంతో ఉండే బాధితులను ఆదుకుంటామని బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. పెడనకు చెందిన 15 రోజుల పసిపాప ఉమ్మనీరు తాగి అస్వస్థతకు గురైంది. కార్మికుడు కుమార్‌కు చెందిన ఈ పసిపాపను విజయవాడ రెయిన్ బో ఆసుపత్రులో చేర్పించారు. ఆపరేషన్‌కు నాలుగున్నర లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళగా సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రెండున్నర లక్షలు మంజూరు చేసినట్టు ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి ఆశావర్కర్ల సమ్మె

మచిలీపట్నం-టౌన్ : కనీస వేతనం ఆరువేలు చెల్లించాలని ఆశావర్కర్లు సెప్టెంబరు 5 నుంచి 3 రోజుల పాటు సమ్మె నిర్వహించనున్నట్టు పట్టణ సీఐటీయూ నాయకులు బి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం సీఐటీయూ కార్యాలయం వద్ద జరిగిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013 నుంచి ఆశావర్కర్లకు యూనిఫాం ఇవ్వడం లేదన్నారు. అర్హులైన ఆశా వర్కర్లకు ఎఎన్ఎంల శిక్షణ ఇవ్వాలన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొనాల్సిందిగా కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పెంఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అశాంతికి గురవుతారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-విజామణి బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	99, 107, 118
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	92
రిటైల్ ధర	107
చికెన్ విత్ స్కిన్	150
చికెన్ స్కిన్‌లెస్	177

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,03,500
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ41,000
వెండి (10 గ్రా)	రూ.410

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

టీడీపీ శిక్షణా తరగతుల్లో ప్రవీణ్‌కు ప్రథమస్థానం



తరగతుల ముగింపులో బహుమతులు స్వీకరిస్తున్న టీడీపీ మండలాధ్యక్షుడు ప్రవీణ్‌చంద్ర

పామర్రు : కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల టీడీపీ నాయకులకు తణుకులో ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో పామర్రు నుంచి పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించిన మూడు జిల్లాల స్థాయి పరీక్షల్లో పామర్రు మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర ప్రథమ స్థానం సాధించి, ప్రత్యేక బహుమతిని శిక్షణా తరగతుల డైరెక్టర్ వెంకటరాజు నుంచి స్వీకరించారు. శిక్షణా తరగతుల్లో పాల్గొన్న టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి అనగాని మురళీకృష్ణ, పామర్రు మండల ఉపాధ్యక్షుడు దాలిపర్తి ప్రసాద్‌లకు బహుమతులు లభించాయి. శిక్షణా తరగతులకు నిమ్మకూరు టీడీపీ అధ్యక్షుడు నందమూర్తి జయకృష్ణప్రసాద్, టౌన్ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్ హాజరయ్యారు. పామర్రు మండల నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రవీణ్‌చంద్రను పామర్రులో సన్మానించారు.

ఎన్ఆర్ఐలో వర్క్‌షాపు



పీసీబీ డిజైనింగ్‌లో శిక్షణ పొందుతున్న ఈసీఈ విద్యార్థులు

ఆగిరిపల్లి: మండలపరిధిలోని పోతవరప్పాడు ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడురోజులుగా పీసీబీ డిజైనింగ్‌పై వర్క్‌షాపు నిర్వహించారు. చిలికాన్ టచ్ టెక్నాలజీస్ డైరెక్టర్ య.కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.సుమన్‌లు విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ రంగంలో మెళకువలను తెలుసుకుని ఆచరణలో పెట్టి సాంకేతికఅంశాలపై పట్టుసాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్.వెంకట్రావు, ప్రిన్సిపల్ డాక్టర్ పి.నాగభూషన్, అకాడమిక్ కోఆర్డినేటర్ వి.శ్రీనివాసరావు, ఈసీఈ విభాగాధిపతి ఎస్.ఎ.రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పంపిణీ చేశారు.

శ్రీకాకుళేశ్వరుని పవిత్రోత్సవాలు 2 నుంచి

శ్రీకాకుళం (ఘంటసాల) : శ్రీకాకుళంలో గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శారదకుమారి తెలిపారు. 2వ తేదీన రాత్రి 7 గంటలకు ఆస్థాన పూజా కార్యక్రమాలతోపాటు ఇతర పూజా కార్యక్రమాలు, 3వ తేదీ ఉదయం ఆస్థాన పూజ, నవగ్రహ యజ్ఞం, రాత్రి అగ్న్యారాధనలు, పవిత్రములకు అధివాసం, కుంభారి మంత్రణ, విశేష హోమాలు, 4వ తేదీ ఉదయం అష్టోత్తర శతకలశ ఆరాధన, అష్టోత్తర శతకలశస్నపన, పవిత్ర ఆరోపణ కార్యక్రమాలు, రాత్రి శాంతి పౌష్టిక హోమములు, 5వ తేదీన విష్వక్సేన పూజ, పుణ్యాహం, పవిత్రవర్ల, మహాపూర్ణాహుతి అనంతరం స్వామి శాంతి కల్యాణం జరుగుతుందని తెలిపారు.

చేతి వృత్తి కళాకారులను ప్రోత్సహిద్దాం

● లేపాక్షి చైర్మన్ పాలి ప్రసాద్

మచిలీపట్నం-టౌన్ : కలంకారీ, కొండపల్లి బొమ్మలు తయారుచేసే చేతి వృత్తి కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక రంగంతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నామని లేపాక్షి చైర్మన్ పాలి ప్రసాద్ అన్నారు. స్థానిక కాలేఖాన్‌పేటలో గత నాలుగు నెలలుగా లేపాక్షి, జిల్లా పరిశ్రమలశాఖ పట్టణ గ్రామీణాభివృద్ధి సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న కలంకారీ శిక్షణా తరగతులు బుధవారం ముగిసాయి. 40 మంది నిరుద్యోగ యువతకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ, ఒకప్పుడు కలంకారీకి బందరు పేరు మోసిన ప్రాంతమని, అయితే ఈ పరిశ్రమ పెడనకు తరలిపోయిందన్నారు. మళ్లీ బందరులో కలంకారీకి పూర్వవైభవం తీసుకుని వచ్చేందుకు ఇలాంటి శిక్షణా తరగతులు దోహదపడుతాయన్నారు. చేతివృత్తులను టూరిజం శాఖకు అనుసంధానం చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. పర్యాటక శాఖ అధికారులు ఇకపై యాత్రికులను కొండపల్లి, కలంకారీ, ఏటికొప్పాక వద్దకు తీసుకుని వెళ్తారన్నారు. ఇలా చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించేందుకు ఒక వినూత్న కార్యక్రమం చేపడుతున్నామన్నారు. చేతి వృత్తి కళాకారులకు రుణాలు అందించేందుకు లేపాక్షి కార్పొరేషన్ ప్రారంభించే యోచన ఉందన్నారు. హైదరాబాద్‌లోని లేపాక్షి కార్యాలయాన్ని విజయవాడకు తీసుకు వస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు ఏవైనా జాతీయ పండుగలు నిర్వహించే సందర్భాల్లో విక్రయించే శాలువలు, జ్ఞాపికలను లేపాక్షి ఎంపోరియంలలోనే విక్రయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. శిక్షణా శిబిరం నిర్వాహకులు జేడీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభా కార్యక్రమంలో లేపాక్షి మేనేజరు రమణప్ప, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి శ్రీనివాసరావు, కళాకారుడు సురేంద్ర, వెంకట రమణ తదితరులు ప్రసంగించారు. శిక్షణ పొందిన యువతీ యువకులకు పాలి ప్రసాద్ స్టైపండ్, సర్టిఫికెట్లు అందజేశారు.

ప్రధాన రహదారి విస్తరణపై సర్వే

● మాస్టర్ ప్లాన్ ప్రకారం వ్యత్యాసాన్ని విశ్లేషించిన అధికారులు



పెడన మెయిన్ రోడ్డును సర్వే చేస్తున్న రాజమండ్రి ఆర్డీ కార్యాలయ సిబ్బంది

పెడన : మాస్టర్‌ప్లాన్‌లో మార్పు చేసేందుకు పట్టణంలోని ప్రధాన రహదారిని బుధవారం సర్వే చేశారు. మాస్టర్ ప్లాన్‌లో 40 అడుగుల వెడల్పు ఉన్న ఈ రోడ్డును భవిష్యత్ అవసరాల దృష్ట్యా 60 అడుగులకు మార్పు చేయాలని మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయించిన సంగతి విదితమే. ఈ నిర్ణయాన్ని అనుసరించి డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శాఖ రాజమండ్రి ఆర్డీ కార్యాలయ సిబ్బంది గురువారం మెయిన్ రోడ్డును సర్వే చేశారు. ప్రస్తుతం రోడ్డు ఏ స్థితిలో ఉన్నదన్న విషయమై వారు పరిశీలన చేశారు. మాస్టర్ ప్లాన్ అనుసరించి 40 అడుగుల వెడల్పుకు, 60 అడుగుల వెడల్పుకు మధ్య గల వ్యత్యాసాన్ని విశ్లేషించారు. మార్పుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అనంతరం మాస్టర్‌ప్లాన్ ప్రకారం 60 అడుగుల మేరకు కొలతలు తీసుకున్నారు. ఈ మేరకు వివరాలు నమోదు చేసుకున్నారు. బుధవారం పాత ఆంధ్రా బ్యాంకు సెంటర్ నుంచి హుస్సేన్ పొండ్రీ వరకు గల మెయిన్ రోడ్డును సర్వే చేశారు. గురువారం పాత ఆంధ్రాబ్యాంకు సెంటర్ నుంచి రైల్వే గేటు వరకు గల రోడ్డును సర్వే చేస్తారు. రాజమండ్రి ఆర్డీ కార్యాలయానికి చెందిన ఏడీఎం సూర్యనారాయణ, సర్వేయర్లు రామిరెడ్డి, చంద్రశేఖర్, చైర్మన్ సత్యనారాయణలు ఈ సర్వే నిర్వహించారు. వీరికి టీపీవో గోవిందకుమారి, ఇంజనీర్ సుబ్బారావు, గిరిప్రసాద్, ఫణీంద్ర, హాజీ సహకరించారు.

వ్యవసాయ పంపుసెట్లకు అర్జీల స్వీకారం

చాట్రాయి : అగ్రికల్చర్ డిమాండ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు (ఏజీడీఎస్ఎంపీ) పథకం కింద రైతులకు వ్యవసాయ పంపుసెట్ల పంపిణీకి చనుబండ పంచాయతీ కార్యాలయంలో బుధవారం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. పాత వ్యవసాయ పంపుసెట్ల బదులు కొత్తవి ఇస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈఎస్ లిమిటెడ్ సంస్థ అసిస్టెంట్ మేనేజరు జయప్రకాష్, ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ సంజయ్‌కుమార్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

వర్షార్పణం

● నిలువునా దెబ్బతిన్న పెసర, మినుము ● బూజు పట్టి రంగు మారిన వైనం
● గింజల నుంచి మొలకలు ● రైతు కంట కన్నీరు



వర్షాలకు దెబ్బతిన్న మినుము పంట

కంచికచర్ల : అధిక వర్షాలకు పెసర, మినుము చేలు నిలువునా దెబ్బతిన్నాయి. పంట అంతా నాశనమైంది. రైతులకు సుమారు 15 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. జిల్లాలో ఈ ఏడాది తొలకరిలో రైతులు 11,250 ఎకరాల్లో పెసర, 6,600 ఎకరాల్లో మినుము సాగు చేశారు. ఎకరం కౌలు 15 వేల రూపాయలు కాకుండా పెసరకు 10 వేలు పెట్టుబడి కాగా, మినుముకు 12,500 రూపాయలైంది. ఈ మధ్యకాలంలో లేనంతగా పంట విరగ పండింది. ఆగస్టు మొదటి వారంలో పెసర కోతలు ప్రారంభమయ్యాయి. ఎకరానికి ఐదు క్వింటాళ్లకు తగ్గకుండా దిగుబడి వస్తుండటంతో రైతులు సంబరపడ్డారు. దాదాపుగా సగం విస్తీర్ణంలో పంట సురక్షితంగా ఇళ్లకు చేరింది. ఒక వారం రోజులు వర్షం పడకుండా ఉన్నట్లయితే పెసర పంట మొత్తం రైతులకు దక్కేది. మూడో వారం నుంచి మినుము కోతలు ప్రారంభమయ్యేవి. అలాంటిది రెండో వారం నుంచి ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో వర్షం కురుస్తూనే ఉంది. అధిక వర్షాలకు పెసర, మినుము చేలు నిలువునా దెబ్బతిన్నాయి. పంట అంతా నాశనమైంది. తేమ ఆరకపోవటం వల్ల కాయలు బూజు పట్టాయి. గింజల రంగు కూడా మారిపోయింది. గింజల నుంచి మొలకలు వచ్చాయి. కళ్ల ముందే పంట దెబ్బతినటంతో రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన నలుగురు రైతులు ఎకరం 20 వేల రూపాయల వంతున వంద ఎకరాలు కౌలుకు తీసుకుని పెసర వేశారు. పంట పుష్కలంగా పండినప్పటికీ ఇంటికి చేరక ముందే వర్షాల వల్ల నాశనమైంది. కేవలం పది ఎకరాలు మాత్రమే కోయగా రెండు బస్తాల వంతున వచ్చాయి. గింజలు ఆరకపోవటంతో మార్కెట్ యార్డులో ఆరబోసారు.

పలువురు రైతులు పెసర, మినుము పంటను కోయకుండానే విడిచిపెట్టారు. అయితే కొంత మంది రైతులు మాత్రం నాలుగు గింజలైనా దక్కకపోతాయా అన్న ఆశతో పంటను యంత్రాలతో కోయిస్తున్నారు. ఐదు బస్తాలకు గాను రెండు బస్తాలు వస్తున్నప్పటికీ ఎదురు పెట్టుబడి పెట్టాల్సి వస్తున్నది. యంత్రాలతో ఎకరం కోసినందుకు ఖర్చు 14 వందల నుంచి 16 వందల రూపాయలు. చేలల్లో దిగబడుతుండటం[illegible] యంత్రాలు పనికిరావటం లేదు. దీంతో చెయిన్ యంత్రాలకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఎకరానికి మూడు వేల రూపాయలకు పైగా తీసుకుంటున్నారు. యంత్రం కోసిన తర్వాత పెసలు, మినుములు జల్లెడ పట్టి రెండు రోజులు ఎండలో ఆరబోయాలి. రెండు రోజుల్లో ఆరాల్సిన గింజలు వర్షాల వల్ల పది రోజులకు కూడా ఆరటం లేదు. కూలీల ఖర్చు ఎక్కువ అవుతున్నది. ఎకరానికి రెండు బస్తాలు కూడా మంచివి రావటం లేదు. 60 శాతం వృధాగా పోతున్నది. నాణ్యత బాగుంటే పెసలకు ప్రస్తుతం నాలుగు వేల నుంచి 43 వందల రూపాయల ధర పలుకుతున్నది. మినుములను 45 వందలకు కొంటున్నారు. తడవటం వల్ల ఏ ధరకు కొంటారో తెలియదు. దీంతో పంట కోయించినప్పటికీ రైతులకు ఉపయోగం లేకుండా పోతున్నది.



యార్డులో ఆరబోసిన పెసలు



దెబ్బతిన్న మినుములు

పెసర నష్టం...

సాగు : 11,250 ఎకరాలు
కోసింది : ఆరు వేల ఎకరాలకు పైగా
కోయాల్సింది: ఐదు వేల ఎకరాలు
పంట నష్టం: ఎకరాకు మూడు క్వింటాళ్లు (రూ. 12 వేలు)
మొత్తం (ఐదు వేల ఎకరాలకు): రూ.ఆరు కోట్లు

మినుము నష్టం

సాగు : 6,600 ఎకరాలు
కోసింది: నామమాత్రం
పంట నష్టం: ఎకరాకు మూడు క్వింటాళ్లు (రూ. 13.500)
మొత్తం (66 వందల ఎకరాలకు) రూ. 8.91 కోట్లు

20 రోజుల నుంచి పడిగాపులు పడుతున్నాను



20 ఎకరాలు పెసర వేశాను. పది ఎకరాలు కోయగా ఎకరానికి మూడు వేలు ఖర్చు అయింది. కోసిన పంటను యార్డులో ఆరబోసాను. 20 రోజులవుతుంది. రోజూ వర్షం పడుతుండటంతో గింజలు రావటం లేదు. కూలీలకు పది వేలు అయ్యాయి. పారు ఎక్కువ పోవటం వల్ల 20 బస్తాలు కూడా వచ్చేటట్టుగా కనిపించటం లేదు. తడవటం వల్ల రెండు వేలకో, మూడు వేలకో అడుగుతారు. మిగతా పది ఎకరాలు కోయకుండానే వదిలేసాం. **- నాగేశ్వరరావు**

వర్షం నట్టేట ముంచింది



పది ఎకరాలు పెసర వేశాను. వానకు ముందే ఆరు ఎకరాలు కోసాను. ఐదు బస్తాలకు తగ్గకుండా దిగుబడి వచ్చింది. పంటను యార్డులో ఆరబోసాను. ఉరుములు, మెరుపులు లేకుండా రాత్రి పదకొండు గంటల సమయంలో వర్షం కురవటంతో పెసలు పూర్తిగా తడిసిపోయాయి. మొలకలు కూడా వచ్చాయి. మిగతా నాలుగు ఎకరాలు ఇంకా కోయలేదు. ఇక కోసే పరిస్థితి లేదు. పెసర, మినుము రైతులకు కన్నీళ్లు మిగిలాయి.

- బొక్కిసం శ్రీను

మూడు గ్రామాల్లో కరువు ఛాయలు

● వర్షాభావ పరిస్థితులతో బీళ్లుగా పొలాలు ● ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజల వేడికోలు

చాట్రాయి : చాట్రాయి మండలంలో సోమవరం, తుమ్మగూడెం, చిత్తపూరు గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొని కరువుఛాయలు కమ్ముకుంటుండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా 15 గ్రామాల్లో వర్షాలు బాగా కురిసి వరినాట్లు దాదాపు పూర్తి అయ్యాయి. సోమవరం, తుమ్మగూడెం, చిత్తపూరు గ్రామాల్లో అప్పుడప్పుడు వానజల్లులు పడటమే కాని సరైన వర్షాలు కురవకపోవడంతో వరినాట్లుపడక పొలాలు బీళ్లుగా మారాయి. మండలంలో మొత్తం 112 చెరువులు ఉండగా, ఈ మూడు గ్రామాల్లో వున్న 28 చెరువులు ఇప్పటికి ఒట్టిపోయి ఉండటం విడ్డూరం. ఈ మూడు గ్రామాల్లో సుమారు 2,600 ఎకరాలు వరిసాగు భూమి ఉండగా, బోరుబావులువున్న రైతులు కేవలం 300 ఎకరాల్లో వరినాట్లు వేశారు. చెరువుల్లో నీరు లేకపోవడంతో బోరుబావుల్లో నీటిలభ్యత తగ్గిపోయిందని, ఇదే పరిస్థితి ఉంటే బోరు బావుల కింద వేసిన వరి పొలాలు కూడా ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ మూడు గ్రామాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సోమవరంలో ఖాళీగావున్న వరి పొలాలు

ప్రకృతి పగపట్టినట్లు ఉంది



ప్రకృతి తమ గ్రామంపై పగపట్టినట్లు ఉంది. పక్క గ్రామాల్లో బాగా వర్షాలు కురిసి వరినాట్లు పడగా, మాకు వరుణ దేవుడి కరుణ లేకపోవడం విడ్డూరం. రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పరిశీలించి కరువుసహాయక చర్యలు చేపట్టాలి.

- తిరువీధుల నిర్మలజ్యోతి, సర్పంచ్ సోమవరం

తాగునీటికీ ఇబ్బందే



చెరువుల్లో నీరు లేకపోవడంతో ఇప్పటికే రక్షిత మంచినీటి పథకాల బోర్లనుంచి నీటి లభ్యత తగ్గింది. ఇదే పరిస్థితి కొనసాగితే తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉంది. ఖరీఫ్ లేకపోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి కరువునివారణ చర్యలు చేపట్టాలి.

- మాదల ఉషారాణి, సర్పంచ్ తుమ్మగూడెం

గణనాథుడి పందిరిలో వేంకటేశుని కల్యాణం



కన్నుల పండుగ చేస్తున్న కలియుగ దైవం ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి

నందిగామ: గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం పవిత్ర పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమలకు చెందిన ఆధ్యాత్మిక గురువులు వాసవీ మార్కెట్ గణనాథుడి పందిరి వద్ద వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో రథం బజార్ మర్మోగింది. తొలుత ద్వారకా తిరుమల వేంకటేశ్వరస్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు. గాంధీ సెంటర్, మెయిన్ బజార్, గీతామందిరం, రైతుపేటలలో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సానిక మార్కెట్ యార్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన గణనాథులను ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకువెళ్లారు.



వాసవీ మార్కెట్ గణపతి వద్ద వేంకటేశ్వరస్వామి కల్యాణం



శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

సుబ్రహ్మణ్యేశ్వరుని హుండీ ఆదాయం రూ.29.32 లక్షలు

మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకలు హుండీల ద్వారా రూ.29,32,095లు లభ్యమైనట్లు ఈవో ఎం.శారదాకుమారి తెలిపారు. బుధవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖాధికారుల పర్యవేక్షణలో హుండీల ఆదాయం లెక్కింపు జరిగింది. 72 రోజుల కాలానికి జరిగిన హుండీల లెక్కింపు ద్వారా బంగారం 27 గ్రాములు, వెండి 1 కేజీ 900 గ్రాములు, విదేశీ కరెన్సీ 26 వచ్చాయన్నారు. అన్నదాన సత్రంలోని హుండీ ద్వారా రూ.45,843లు వచ్చినట్లు ఈవో చెప్పారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి రాజా వంశీయులు ఎస్సార్‌వై.అంకినీడు ప్రసాద్, దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ వి.సుధాకర్, విశ్రాంత వీఆర్వో అరజా వెంకటేశ్వరరావు, దేవాదాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న ఉద్యోగులు

అలరించిన అన్నమయ్య కీర్తనలు



ఆగిరిపల్లి: స్థానిక శోభనాద్రి లక్ష్మీనరసింహ వేదశాస్త్ర పాఠశాలలో నిర్వహిస్తున్న శ్రీమత్ చింతామణి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన అన్నమయ్య సంగీతవిభావరి శ్రోతలను అలరించింది. తిరుపతికి చెందిన ఆలూరి రాజమోహన్ బృందం పాఠశాలలో అన్నమయ్య కీర్తనలు ఆలపించి భక్తులను రంజింప చేశారు. నూజివీడు వాగ్దేవి జూనియర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి సూరిశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రైటప్:30సీపీ32: మునిరత్నం నాయుడు స్వామివారి జ్ఞాపికను అందజేస్తున్న రామకృష్ణ

జలధీశ్వరస్వామిని దర్శించుకున్న ప్రొఫెసర్



ఘంటసాల : స్థానిక బాల పార్వతీ సమేత జలధీశ్వరస్వామిని తెలుగు యూనివర్సిటీకి చెందిన మండల వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం డైరెక్టర్ డి.మునిరత్నం నాయుడు కుటుంబసమేతంగా బుధవారం దర్శించుకున్నారు. అర్చకులు మామిళ్లపల్లి చంద్రశేఖర్‌చే ఏకపీఠంపై కొలువై ఉన్న శివపార్వతులకు విశేష పూజలు చేయించారు. ఈ సందర్భంగా మునిరత్నం నాయుడిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి స్వామి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీలో ఎస్‌వీఎల్. క్రాంతి విద్యార్థుల ప్రతిభ



విజేత విద్యార్థులతో దుట్టా, పీడీ

అవనిగడ్డ : ఈ నెల 28వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో స్థానిక ఎస్‌విఎల్ క్రాంతి విద్యా సంస్థల జట్టు విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను దుట్టాతోపాటు ప్రిన్సిపాల్ ఎన్.వి.నాగేశ్వరరావు, పీడీ గాజుల శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

తైక్వాండోలో ఈశ్వర్ అకాడమీ విద్యార్థుల సత్తా



విజేత విద్యార్థులతో అకాడమీ నిర్వాహకులు విశ్వ, ఈశ్వర్‌లు

అవనిగడ్డ : స్థానిక ఈశ్వర్ డ్యాన్స్ అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ఈ నెల 29న విజయవాడలో జరిగిన తైక్వాండో స్కూల్ లెవల్ గేమ్స్‌లో తమ సత్తా చాటి వివిధ మెడల్స్‌ను సాధించినట్లు అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు పి.విశ్వ, ఈశ్వర్‌లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి 120 మంది బాలబాలికలు అండర్-14, 17,19 కేటగిరిల్లో పాల్గొనగా, అవనిగడ్డకు చెందిన ఎం.దుర్గా చరణ్, ఎస్.పవన్‌రాజా, ఎం.చంద్రశేఖర్‌లు ప్రథమస్థానంలో, వై.సాయి సుష్మ, ఎం.నిహారిక, ఎస్.ఎన్.వి.పవన్‌కుమార్, ఎం.తేజా శ్రావణ్, వి.నవినీత్, కె.భాను కిరణ్, ఎం.లోకేష్‌లు ద్వితీయ స్థానాల్లో గెలుపొందారని తెలిపారు. కె.తేజశ్రీ, సిహెచ్.శ్రీచక్రధర్, కె.నితీష్, కె.ప్రవీణ్‌కుమార్, వి.వరుణ్‌ప్రసాద్, కె.భరత్, పి.భానుతేజ, ఎస్.శ్రీహర్ష, కె.రోహిత్‌లు తృతీయస్థానాల్లో గెలుపొందారని తెలిపారు.

● గరిక గణనాథుడు



జగ్గయ్యపేటలో గరిక, ఉండ్రాళ్ల పూజలు అందుకున్న విఘ్నేశ్వర స్వామి

● సరస్వతీ గణపతి



నూజివీడుకు చెందిన కృష్ణమోహన్ మాష్టారు రూపొందించిన గణపతి విగ్రహం పలువుర్ని విశేషంగా ఆ కట్టుకుంటోంది. విద్య నందించే సరస్వతికి ప్రతిరూపంగా సరస్వతి గణపతిని మట్టితో రూపొందించినట్లు ఆయన చెప్పారు. -నూజివీడుటౌన్

● విష్ణు నామాల లంబోదరుడు



నందిగామ బొడ్డురాయి సెంటర్‌లో శ్రీ మహా విష్ణు నామాల లంబోదరుడు



గుడ్లవల్లేరు సిద్దేశ్వరాలయానికి శివలింగాకృతిలో తయారు చేసిన లడ్డూను సమర్పిస్తున్న నాగరాజు, లక్ష్మీకుమారి దంపతులు

సినిమాలు

నటరాజ్	: నక్షత్రం
రేవతి	: ఫిదా
మినీ రేవతి	: లై
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: అర్జున్‌రెడ్డి
సిరి వెంకట్	: వివేకం
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: గౌతమ్‌నంద
బృందావన్	: వివిపి-2
రామరాజు	: ఆనందోబ్రహ్మ

మంత్రి రాజీనామా చేయాలి

● 3వ రోజుకు చేరిన దీక్షలు



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దళిత జేఏసీ నాయకులు

మచిలీపట్నం-టౌన్ : ఎస్సీల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మడి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. దళిత జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు శిబిరాన్ని విద్యాసాగర్ ప్రారంభించి ప్రసంగించారు. మంత్రి వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ దీక్షలకు నాయకులు కె.చంద్రశేఖర్, ఎం కోటేశ్వరరావు, ఆవుల ప్రవీణ్, బి.సుబ్రహ్మణ్యం, చక్రపాణి, మారుమూడి విక్టర్ ప్రసాద్ తదితరులు మద్దతు తెలిపారు. దీక్షలో కొడాలి శివ, మనోహర్, సుబ్రహ్మణ్యం, బాబు, నవీన్, మున్నా, నాగేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.



రూ. లక్ష రుణం అందిస్తాం : శశికుమార్

మచిలీపట్నం-టౌన్ : ఇకపై అర్హత గల డ్వాక్రా మహిళకు లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని స్త్రీనిధి, అసిస్టెంట్ జనరల్ మేనేజరు శశికుమార్ అన్నారు. స్థానిక చిలకలపూడిలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం డ్వాక్రా మహిళల రుణాల పంపిణీ, రికవరీలపై శశికుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమాఖ్యలు 75 శాతం రుణాలు చెల్లిస్తే రుణాలు అందిస్తామన్నారు. ఇప్పటి వరకు పాతిక వేలు మాత్రమే రుణాలు ఇచ్చేవారని, పట్టణాల్లో ఈ రుణం సొమ్మును లక్ష వరకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజరు రాధాగోవిందం, సిటిమిషన్ కోఆర్డినేటర్ రవికుమార్, బోగేశ్వరరావు, మమత, షర్బన్, ఆనంద్, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ నారదముని, పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, తదితరులు

భూ సమస్యలు పరిష్కారంతో రైతులకు మేలు

మచిలీపట్నం-రూరల్ : భూ సమస్యలు పరిష్కారంతో రైతులకు మేలు జరుగుతుందని తహసీల్దార్ నారదముని అన్నారు. మండల పరిధిలోని ఆరిశేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన మీఇంటికి- మీ భూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ గ్రామసభలు నిర్వహించిందన్నారు. రెవెన్యూ అధికారులంతా ఉన్న ఈ గ్రామసభలో రైతుల సమస్యలు సులువుగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులు సమర్పించిన 59 దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆరిశేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖుడు నరిశెట్టి రత్తయ్య, ఉప సర్పంచ్ పులి రత్తయ్య, మాజీ సర్పంచ్ చండిక పాండురంగారావు, నీటి సంఘ అధ్యక్షుడు చండిక ఉపేంద్రబాబు, రామదేణు వేణు, తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టర్లకు ఎందుకు నోటీసులు ఇవ్వటం లేదని అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్



టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వావాదం

అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి

● అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ● కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ బాబాప్రసాద్ ఆగ్రహం

మచిలీపట్నం-టౌన్ : పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, రిజర్వాయర్ల పనులు వేగవంతంగా పూర్తి కాకపోతే కాంట్రాక్టర్లపైనే కాకుండా అధికారులపై చర్యలు తప్పవని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా నడవడం లేదన్న ప్రతిపక్ష సభ్యుల వాదనను చైర్మన్ సమర్థించారు. ప్రతిపక్ష సభ్యుల వాదనలను ఖండించే మునిసిపల్ చైర్మన్ ఈసమావేశంలో మునిసిపల్ ఇంజనీరు త్రినాథ్‌పై విరుచుకుపడ్డారు. ఇందుకు ప్రతిపక్షాలు కూడా గొంతు కలపడంతో ఇంజనీర్లు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. కోఆప్షన్ సభ్యుడు గనిపిశెట్టి గోపాల్ తొలుత అభివృద్ధి పనుల జాప్యంపై ధ్వజమెత్తారు. రెండేళ్ళుగా కాంట్రాక్టర్లు నత్తనడకన పనులు చేస్తున్నారన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికార పక్ష సభ్యుడు గోపాల్ డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనులపై తిరస్కరణ

3వ వార్డులో వలందపాలెంలో రూ.4.63 లక్షల ఎస్సీ, ఎస్టీ నిధులతో సీసీ డ్రైన్‌ను నిర్మించేందుకు కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. దీనిపై పనులు చేయకుండా పడకేసిన కాంట్రాక్టరు నరేంద్రను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికార, ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అనంతరం 3వ వార్డు కౌన్సిలర్ ఉప ప్రతిపక్ష నాయకుడు శీలం బాబ్జీ ఆమోదంతో ఆ రోడ్డు పనులను కాంట్రాక్టర్‌కు ఇచ్చేందుకు తిరస్కరించారు.

ఏఈలు పనులపై శ్రద్ధ వహించడం లేదు - ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ

పట్టణంలో ఎస్టిమేట్లు వేయడం, పనుల పర్యవేక్షణపై ఏఈలు సక్రమంగా వ్యవహరించడం లేదని ప్రతిపక్ష నాయకులు సుబ్బన్న, నాగరాజులు ధ్వజమెత్తారు. తన వార్డులో రోడ్లు, డ్రెయిన్ల ఎస్టిమేట్లు తక్కువగా వేయడం వల్ల కాంట్రాక్టర్లు నష్టపోతున్నారన్నారు. దీంతో ఏఈలను చైర్మన్ వేదిక వద్దకు పిలిపించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు.

తీవ్ర వాగ్వివాదం - పరస్పర ఆరోపణలు

పరాసుపేట సెంటర్‌లో సికె నాయుడు విగ్రహం తొల గింపుపై అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. బుధవారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పరాసు పేట సెంటర్ అభివృద్ధికి రూ.4.97 లక్షలు మంజూరుపై జరిగిన చర్చలో ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. గతంలో జరిపిన రెండున్నర లక్షల అభివృద్ధి పనులను ఎన్‌హెచ్ అధికారులు తొలగించారు కదా! ఇప్పుడు మళ్ళీ జాతీయ రహదారి సంస్థ అనుమతులు లేకుండా ఎలా అభివృద్ధి నిర్మాణాలు చేస్తారని ప్రతిపక్ష సభ్యులు సుబ్బన్న, సూరిబాబు ధ్వజమెత్తారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

మచిలీపట్నం-రూరల్ : గూడూరు మండలంలోని చిట్టిగూడురులో మానవ అక్రమ రవాణపై గ్రామస్థులతో అవగాహన సదస్సును నరసింహ ఐటీఐ కళాశాల, క్రాసా, మైచాయిస్ సంస్థ, శ్రీసాయి తెలుగు పండిట్ శిక్షణా కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా గృహ హింస, బాల్య వివాహాలు, మహిళలను ప్రలోభాలకు గురిచేసి, అక్రమ రవాణ తదితర విషయాలను వీడియో ప్రదర్శనలు నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల కృష్ణ, క్రాసా సంస్థ డైరెక్టర్ టి.ఏసుపాదం, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ పి.కావ్యశ్రీ, విజయలక్ష్మి, ఎస్.వెంకటేశ్వరరావు, కిరణ్, జోసఫ్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల్లో ప్లాస్టిక్ గ్లాసులు వేయకండి

మచిలీపట్నం-టౌన్ : మురుగు కాల్వల్లో ప్లాస్టిక్ గ్లాసులు, చెత్తా చెదారం ఎవరూ వేయవద్దని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ కోరారు. 35వ వార్డులోని చెమ్మనగిరి పేటలోని మురుగుకాల్వల్లో కార్మి కులు నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను చైర్మన్ బుధవారం పరి శీలించారు. పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలన్నారు.



శానిటేషన్ పనులను తనిఖీ చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్



పెడనకు చెందిన కుమార్‌కు సీఎంఆర్‌ఎఫ్ 2.50 లక్షలు అందజేస్తున్న ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, చిత్రంలో బుల్లయ్య, జగదీష్, ఇలియాస్‌పాషా తదితరులు

ఆర్థిక సాయం అందజేత

మచిలీపట్నం-కోనేరుసెంటర్ : అనారోగ్యంతో ఉండే బాధితులను ఆదుకుంటామని బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. పెడనకు చెందిన 15 రోజుల పసిపాప ఉమ్మనీరు తాగి అస్వస్థతకు గురైంది. కార్మికుడు కుమార్‌కు చెందిన ఈ పసిపాపను విజయవాడ రెయిన్ బో ఆసుపత్రులో చేర్పించారు. ఆపరేషన్‌కు నాలుగున్నర లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళగా సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రెండున్నర లక్షలు మంజూరు చేసినట్టు ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి ఆశావర్కర్ల సమ్మె

మచిలీపట్నం-టౌన్ : కనీస వేతనం ఆరువేలు చెల్లించాలని ఆశావర్కర్లు సెప్టెంబరు 5 నుంచి 3 రోజుల పాటు సమ్మె నిర్వహించనున్నట్టు పట్టణ సీఐటీయూ నాయకులు బి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం సీఐటియూ కార్యాలయం వద్ద జరిగిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013 నుంచి ఆశావర్కర్లకు యూనిఫాం ఇవ్వడం లేదన్నారు. అర్హులైన ఆశా వర్కర్లకు ఎఎన్ఎంల శిక్షణ ఇవ్వాలన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొనాల్సిందిగా కోరారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

మచిలీపట్నం-టౌన్ : మంగినపూడి బీచ్‌కు బైక్‌పై వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఓ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం ప్రకారం గుడ్లవల్లేరు మండలం వెణుతురుమిల్లి గ్రామానికి చెందిన చందన దుర్గారావు (30) బీచ్‌కు వెళుతూ ఈనెల 24న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దుర్గారావును స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా, మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కూచిపూడి నాట్యం చేస్తున్న కృష్ణ ప్రియ



పరాసుపేట సెంటర్‌లోని లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



డాన్సు చేస్తున్న లోకేష్ ఫణి

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

మచిలీపట్నం - కల్చరల్ : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక దేవాలయాలు, వినాయక చవితి పందిళ్లల్లో బుధవారం రాత్రి కళాకారులు నాట్య ప్రదర్శనలు, స్వరార్చనలు చేశారు.

దేవాలయాల్లో విశేష అర్చనలు నిర్వహించారు. చలమలశెట్టి రమణ, విశ్వేశ్వరరావు, శ్యామ్, చిన్నారావు, బందం నాగ చంద్రశేఖర్ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. బుట్టాయిపేట చిట్టి పిళ్ళారయ్య దేవాలయంలో సీతారాముల వారి కళ్యాణోత్సవం జరిగింది. బొబ్బిలి వేణు గోపాలస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న పందిరిలో కళాకారిణి కృష్ణప్రియ కూచిపూడి నాట్య ప్రదర్శన అబ్బురపరిచింది. ఈ కార్యక్రమాల్లో లోకేష్ ఫణి నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది .



ప్రజలతో మమేకమయితేనే గుర్తింపు

ప్రజలతో మమేకమై సేవా దృక్పథం కలిగి ఉండే పోలీసు అధికారులకు గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. అడిషనల్ ఎస్పీగా పనిచేసి బదిలీ అయిన ఏవీడీ సాగర్‌కు బుధవారం ఎస్పీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వీడ్కోలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ సాయికృష్ణ, డీఎస్పీలు లక్ష్మీనారాయణ, రాజేంద్రబాబు, నారాయణ, జయరాజు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

-మచిలీపట్నం-టౌన్

హాస్టల్ విద్యార్థి అదృశ్యం

మచిలీపట్నం-టౌన్ : చిలకలపూడిలోని ఓ హాస్టల్ విద్యార్థి అదృశ్యమైనట్లు చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం చిలకలపూడిలోని పరిశుధబాబుకు చెందిన హాస్టల్ విద్యార్థి వాకా శేఖర్ మంగళవారం నుంచి కనబడటం లేదని వార్డెన్ తాడేపల్లి రాజావెంకట్రావు తెలిపారు. చుట్టుపక్కల వెతికినా కనబడక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అభివృద్ధిలో ముందంజ

● చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్ : కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ బాబాప్రసాద్ మాట్లాడారు. పట్టణంలో 13, 14 ఆర్థిక సంఘ నిధులతోనే కాకుండా అమృత పథకం నిధులతో పట్టణంలో తాగునీటి రిజ ర్వాయర్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నామన్నారు. త్వరలో పురపాలక సంఘం ఏర్పడి 250 సంవత్సరాలు నిండుతున్నందున పండుగ నిర్వహించుకుందామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్లు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.జస్వంతరావు, ఎంఈ త్రినాథ్, డీఈ గుప్తా, కౌన్సిలర్లు మాట్లాడారు.



ఎంపికైన విద్యార్థులతో కేయూ వీసీ ఆచార్య రామకృష్ణారావు

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

● కేయూ వీసీ రామకృష్ణా రావు

మచిలీపట్నం- టౌన్ : విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఎస్.రామకృష్ణారావు అన్నారు. రిపబ్లిక్ దినోత్సావాల సందర్భంగా పరేడ్ మార్చ్‌కు ఎంపికైన ఎన్ఎస్ఎస్ విద్యార్థులనుద్దేశించి ఆయన బుధవారం మాట్లాడారు. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు ఒకటవ తేదీ వరకు హైదరాబాదులో శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో.ఆర్డినేటర్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 30 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 30 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 30 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 30 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

రైతుబజార్ ధరలు



టమాటో 36.00, వంగ 25.00 బెండ 16.00, పచ్చిమిర్చి 16.00, కాకర 16.00, బీర 15.00, క్యాబేజి 14.00, క్యారెట్ 60.00, దొండ 16.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 13.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 12.00, సొర 8, పొట్ల 10, అరటి 8, చిక్కుడుకాయలు 32, చామ 26.00, మునగ 5, ఆకుకూరలు కట్ట 2.00, కంద 30.00, బీట్‌రూట్ 22.00, కీరదోస 26.00, బీన్స్ 54.00, కాప్సికం 40.00, అలచంద 20.00, విడి గోంగూర కేజి 40.00, చిలకడదుంప 25.00, నిమ్మకాయలు 12.00, బొప్పాయి 15.00, కొత్తిమీర 10, పొదీనా 6, మామిడి 10, కొబ్బరికాయలు 16, అల్లం కేజి 62.00, వెల్లుల్లి కేజి 70.00, ముల్లంగి 7.00



లడ్డూ ప్రసాదం దక్కించుకున్న వీరబాబు, రాజేష్

లడ్డూ ప్రసాదం రూ.37 వేలు

చల్లపల్లి: స్థానిక ప్రధాన సెంటర్లో శ్రీలక్ష్మీ విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చవితి పందిరిలో 27కిలోల లడ్డూ ప్రసాదానికి మంగళవారం రాత్రి వేలం నిర్వహించగా, రూ.37,226 ధర పలికింది. మెండు చింపయ్య కుమారులు వీరబాబు, రాజేష్‌లు లడ్డూను సొంతం చేసుకున్నారు. వారిని ఆలయ కమిటీ పెద్దలు సన్మానించారు. లడ్డూదాత ఎస్‌వీకే బేకరీ నిర్వాహకులు పూషడపు శ్రీనివాసరావు చేతులమీదుగా లడ్డూను పాటదారులకు అందజేశారు. లడ్డూలో గణపతి, లక్ష్మీదేవి వెండి ప్రతిమలను ఉంచారు. కమిటీ పెద్దలు సురేంద్ర, రేవతి వెంకటేశ్వరరావు, అర్చకులు శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

చల్లపల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలుచేయాలని ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ సలహాదారు తమ్ము నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఎస్ ఉద్యోగులంతా సెప్టెంబరు 1న విజయవాడలో జరిగే భారీ శాంతి ర్యాలీకి హాజరుకావాలని కోరారు. ఎంఈవో వి.మురళీకృష్ణ, టీఎన్‌యూఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కైతేపల్లి దాస్, పి.దుర్గాప్రసాద్, బి.కిషోర్‌బాబు, శాంతిలక్ష్మి, భవానీ పాల్గొన్నారు.

జాబ్‌మేళా 4న

అవనిగడ్డ రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 4న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సునీతాశర్మ బుధవారం తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల యువతీ యువకులు జాబ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ఆమె సూచించారు.

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిన్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఇథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ధ్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుపుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ధ్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల బేధం
25. థర్మో ఫ్లాస్కులో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్కులో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సుల్లో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింది భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టే స్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ధ్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బీసీఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఎ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బీఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటీ

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటీ)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**
విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు
- **బిగ్ డేటా అనలిటిక్స్**
కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**
కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

పైడమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు నేడు

పెడన: స్థానిక పైడమ్మ దేవస్థానంలోని హుండీలను గురువారం ఉదయం 10 గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ ఈవో జక్కా ధర్మారాయుడు తెలిపారు. దేవాదాయశాఖ మచిలీపట్నం కమిటీ అధికారి ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో ట్రస్టుబోర్డు సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఈవో జక్కా ధర్మారాయుడు తెలిపారు.

తల్లీబిడ్డల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

గూడూరు: తల్లీ బిడ్డల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో రెండో రోజు ఆహారజ్యోతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రోజు వారీ తీసుకునే ఆహారపదార్థాలకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా మంచి పౌష్టికాహారం అందుతుందన్నారు. రాగులు, సజ్జలు, ఉలవలు తదితర వాటిని వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రహానాబేగం, నజీరున్నీసా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెడన రూరల్‌లో మార్కెట్‌లో దొరికే అనేక ఆహారపదార్థాలలో అత్యధిక పోషక విలువలు గల ఆహారాన్ని గుర్తించి వాటిని తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యం కలుగుతుందని బందరురూరల్ ఐసీడీఎస్ సీడీపీవో వడ్డి దీప్తి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, డ్వాక్రా, వైద్యఆరోగ్యశాఖ కార్యకర్తలతో ఆహారజ్యోతి అంశంపై రెండు రోజుల వర్క్‌షాపు బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత లేకుండా పోషక విలువలు గల ఆహారం సేవించాలని ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. నిత్యం దొరికే మునగాకు, తెలగపిండి, రాగులు, సజ్జలతో పాటు ఆకుకూరలు తీసుకునేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో పోషక ఆహార నిపుణులు సోషియారుబీ, కేవై అనురాధ, శ్యామలాదేవి, జహీదాబేగం, లీలాకృష్ణ, లక్ష్మీకాంతం, విఠలేశ్వరి, మాధవి, గీత పార్వతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

కృత్తివెన్నులో పౌష్టికాహార ఉపయోగాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఆహారజ్యోతి కార్యక్రమ ఉద్దేశాన్ని నెరవేర్చాలని తహసీల్దార్ భరత్‌రెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పౌష్టికాహారంపై అవగహన సదస్సు నిర్వహించారు.



ఆహారజ్యోతి కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో దీప్తి

పౌష్టికాహారం, చిరుధాన్యాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. సదస్సులో నేర్చుకున్నది ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఐసడీఎస్ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో చిరుధాన్యాలు, ఆకు కూరలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపొచ్చని బుధవారం నిర్వహించిన ఆహారజ్యోతి కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. రెండో రోజున కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సభ్యులు హాజరుకాలేదని సమాచారం. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు దాసరి కరుణజ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు కైలా నిర్మల, సీడీపీవో విజయమ్మ, డా.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గొయ్యి



గోతులో పడిన వ్యక్తి, సైకిల్‌ను బయటకు లాగుతున్న స్థానికులు

కృత్తివెన్ను: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పైప్‌లైన్ ఏర్పాటు కోసం తవ్విన గోతులను పూడ్చకపోవటంతో అవి ప్రమాదకరంగా మారుతున్నాయి. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రంగసెంటర్ వద్ద పైప్‌లైన్ ఏర్పాటు కోసం తవ్విన గొయ్యి పూడ్చకుండా వదిలేయటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొయ్యి తవ్వకం కోసం సిమెంట్ రోడ్డు పగలడంతో గొయ్యి పెద్దదిగా మారింది. దానిని అలానే వదిలేయడంతో స్థానికులు మెయిన్ రోడ్డు మీదకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. స్థానికులు తరచు గోతులో పడి, ప్రమాదానికి గురవుతున్నారు. గొయ్యిని దాటేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న గొయ్యిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన

పెడన రూరల్: విద్యార్థులు ప్రత్యేక అప్లికేషన్లు రూపొందించడం ద్వారా వారిలోని నైపుణ్యం వెలుగులోకి వస్తుందని కాకినాడ జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా.మీరాసాహెబ్ పేర్కొన్నారు. నందమూరు శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మెకానిక్ విద్యార్థులకు వైబ్రేషన్ ఇంజనీరింగ్ అప్లికేషన్ అనే అంశంపై అవగాహన కల్పించారు. మెకానిక్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు అవగాహనతో అప్లికేషన్లు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి రాజారమేష్, ఇన్‌చార్జి గంగరాజు పాల్గొన్నారు. డా.మీరాసాహెబ్‌ను కరస్పాండెంట్ కాకి కుమార్‌బాబు, ప్రిన్సిపాల్ ఏబీ శ్రీనివాసరావు, డైరెక్టర్లు దోసపాటి బాబా, తమ్మనసాయి సత్కరించారు.

పెడన మునిసిపల్ సమావేశం నేడు

పెడన: పెడన మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధించి అజెండాలో ఉన్న 16 అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. ఏడో వార్డు గుణ్ణంపల్లి దళితవాడలో రూ.32 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం వంటి వాటితో పాటు బహిరంగ వేలంలో మునిసిపాలిటీకి చెందిన ఏడు చెరువులను మూడేళ్లకు పాడుకున్న లీజుదారులకు సమావేశంలో పాటను ఖరారు చేస్తారు. నాలుగు రోజుల పాటు పట్టణంలో నిర్వహించిన నవ నిర్మాణ దీక్షకు అయిన రూ.50 వేల వ్యయాన్ని సాధారణ నిధుల నుంచి కేటాయించే విషయమై నిర్ణయం తీసుకుంటారు. బయోమెట్రిక్ విధానంలో ఉద్యోగుల రోజువారి అటెండెన్సు తీసుకునేందుకు రూ.50 వేలతో రెండు బయోమెట్రిక్ మిషన్లు కొనుగోలు చేయాలన్న విషయాన్ని అజెండాలో చేర్చారు. మంచినీటి రిజర్వాయరు నిర్మించనున్న చేపల మార్కెట్ స్థలంలోను, డంపింగ్‌యార్డు స్థలంలోను సాయిల్ టెస్టింగ్ జరిపే విషయమై చర్చ జరుగనుంది.

ముగిసిన 'చిట్టి చేతులు-చిన్నారి వ్రాతలు'

పెడన: డీఈవో ఆదేశాల మేరకు మండలంలోని 61 పాఠశాలల్లో చేపట్టిన చిట్టి చేతులు-చిన్నారి వ్రాతలు కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఎంఈవో బి.శంకరనాథ్ మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా ప్రతినెలా చివరిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సామర్థ్యాలను గుర్తిస్తామన్నారు. కార్యక్రమం 2018 మార్చి వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్సు చైర్మన్లు మధుసూదనరెడ్డి, ఉదయభాస్కర్, వినోదకుమారి, రామయ్య, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు సాయికృష్ణ, వెంకటాచలం, రజనీకుమారి, సీఆర్పీలు హమీద్, హమీదుల్లా, రజని, రమాదేవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న చైర్మన్ ఆనందప్రసాద్

పెడన: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బుధవారం డ్వాక్రా బజార్ నిర్వహించారు. ఈ బజారులో డ్వాక్రా మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేసి తమ ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు వాటి విక్రయాలను జరిపారు. కలంకారీ వస్త్రాలు, బ్యాగులు, పచ్చళ్లు, జర్మన్ సిల్వర్ పాత్రలు, గోల్డ్ కవరింగ్ ఆభరణాలు వంటి వాటిని స్టాల్స్‌లో విక్రయించారు. మరోపక్క నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధిలో శిక్షణ ఇచ్చేందుకు పేర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ బండారు ఆనందప్రసాద్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగ మహిళలకు మెప్మా ఆధ్వర్యంలో చేనేత, కలంకారీ, మగ్గం వర్కు, టైలరింగ్, కంప్యూటర్ కోర్సులు, టీచింగ్ కోర్సులపై మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గరికముక్కు చంద్రబాబు, శానాపతి భిక్షం, ఇందిరాక్రాంతి పథకం సీవో వెంకటేశ్వరరావు, టీఎంసీ రమేష్‌బాబు, ఆర్పీ సల్మా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవీ సుబ్బారావు, మునిసిపల్ ఉద్యోగుల నేత భట్ట మీనాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొలాలను రక్షించేందుకు చర్యలు

గూడూరు: చింతగుంట డ్రెయిన్ పూడుకుపోవడంతో ముంపుబారిన పడిన పొలాలను సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీసీ చైర్మన్ పోతన స్వామి తెలిపారు. మండల పరిధిలోని తరకటూరు, చిట్టిగూడూరు, తుమ్మల పాలెం ఆయకట్టుకు సంబంధించిన మురుగునీరు ప్రవహించే చింతుగుంట డ్రెయిన్ తవ్వకం పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి విస్తరిస్తున్న నేపథ్యంలో డ్రెయిన్ పలు చోట్ల పూడ్చి వేశారన్నారు. ప్రత్యామ్నయంగా డ్రెయిన్ తవ్వక పోవడంతో తరకటూరు పర్ణశాల ప్రాంతాల్లోని పొలాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. ఇరిగేషన్, డ్రెయినేజీ అధికారులతో చర్చించి డ్రెయిన్ తవ్వకం పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.



చింతగుంట డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న డీసీ చైర్మన్ స్వామి

వైభవంగా వినాయకుడి గ్రామోత్సవం



కృత్తివెన్ను: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన కృత్తివెన్నులో వినాయకుని గ్రామోత్సవం కనుల పండుగగా సాగింది. ఉదయం నుంచి వినాయక విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. చిత్రవిచిత్ర వేషాలు, అలంకరణలతో పాటు ప్రత్యేక తీన్‌మార్ డప్పులు, బాణసంచాకాల్పులతో స్వామిని ఊరేగించారు. పవన్ అభిమాన యువత ప్రత్యేక డ్రస్సులతో డ్యాన్సలు చేసి ఆకర్షణగా నిలిచారు. అనంతరం వినాయక ఆలయం వద్ద ప్రధాన పంటకాలువలో స్వామి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. వినాయకుని సన్నిధిలో ఉంచిన 30 కిలోల లడ్డూ ప్రసాదం వేలం పాటలో జీఎన్ అప్పారావు రూ. 16 వేలకు పాడుకున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

గూడూరు: గూడూరు హైస్కూల్ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. డీసీ చైర్మన్ పోతన స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పెదపూడి ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ అన్నం హరిరామకృష్ణ తదితరులు బదిలీపై వెళ్లిన 14 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. పోతనస్వామి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో గూడూరు హైస్కూల్‌కు ఏ గ్రేడ్ రావడం వెనుక వీరి కృషి ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనాంచారమ్మ పాల్గొన్నారు.

చిన్నారులను పరీక్షించిన ఎంఈవో

గుడ్లవల్లేరు: చిట్టి చేతులు చక్కని రాతలు కార్యక్రమంలో భాగంగా కూరాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు నిర్వహించిన పరీక్షలను ఎంఈవో భవిరి శంకర్‌నాథ్‌బాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాసిన పరీక్ష పత్రాలను ఆయన పరిశీలించారు. అలానే వారిని అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. బ్లాక్‌బోర్డుపై కూడా విద్యార్థులతో పాఠాలు రాయించి వారిలోని సృజనాత్మకతను పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉన్నారు.

వరి చేల పరిశీలన



కట్వాని చెరువులో వరి చేలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

గుడ్లవల్లేరు: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో ఉలవలపూడి, కట్వాని చెరువు గ్రామాల్లో వరిచేలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. వరిచేలలో నీటి యాజమాన్యాన్ని, వినియోగించవలసిన ఎరువుల మోతాదులను రైతులకు వ్యవసాయ శాఖా నిపుణులు నర్మద వివరించారు. ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సత్తార్, పామర్తి కన్నె భాస్కరరావు, కట్వాని చెరువు సర్పంచ్ అబ్దుల్ లతీఫ్ బుట్టో, సాక్షి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బేతవోలు, నాగవరప్పాడుల్లో...



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావు

గుడివాడ రూరల్: వరి పొలంలో రైతులు ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు వినియోగించవద్దని మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావు సూచించారు. బుధవారం బేతవోలు, నాగవరప్పాడు తదితర ప్రాంతాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవసారి ఎరువులను వేసేటప్పుడు కాంప్లెక్స్ ఎరువులు వేయకూడదన్నారు. ఆఖరి ఎరువులు వేసేటప్పుడు యూరియా, పొటాష్ వేయాలని తెలిపారు. వరిపైరుపై చీడపీడలు ఏమన్నా ఆశిస్తుంటే వ్యవసాయ సిబ్బందిని, అధికారులను అడగాలని చెప్పారు. ఎంపీఈవో భవాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ప్రోత్సహించేందుకు పథకాలు

నందివాడ: పాడిపరిశ్రమ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని మండల టీడీపీ అధ్యక్షుడు రామశాస్త్రి అన్నారు. స్థానిక పశు వైద్యశాల వద్ద మండలంలోని ఎస్సీ మహిళలకు ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చిన హర్యానా గేదెలను ఏడీఏ దివాకర్ మండల టీడీపీ అధ్యక్షుడు రామశాస్త్రి కలిసి మహిళలకు అందజేశారు. రామశాస్త్రి మాట్లాడుతూ మండలంలో 13 మంది మహిళలకు గేదెలను అందజేశామన్నారు. ఏడీఏ దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికెఆర్ అండ్ విఎన్‌వి, ఎజికె ఇంజనీరింగ్ విద్యా సంస్థల అధిపతి వేములపల్లి వెంకటేశ్వరరావు (బాబు), మండల వైద్యాధికారి చింతయ్య, అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు వైద్య పరీక్షలు

గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఆర్థోపెడిక్ హెల్త్ క్యాంప్ బుధవారం నిర్వహించారు. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి గుంటూరు వైద్యులు డాక్టర్ వై. సాంబశివారెడ్డి ఆరోగ్యంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం 80 మంది పెన్షనర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సాయిభాస్కర్, ఎన్జీవో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఫరీద్ బాషా, రాజేంద్రప్రసాద్, పెన్షనర్ల సంఘం సెక్రెటరీ ఈ రామకృష్ణ, అధ్యక్షులు మధుసూధనరావు, గౌరవాధ్యక్షులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మందపాడు మెయిన్‌రోడ్డు

● ప్రజలకు ఇబ్బందులు

● వర్షాకాలం మోకాలి లోతు నీళ్లు



గోతులు పల్లం వల్ల వర్షపునీటితో మునిగిన మందపాడు మెయిన్‌రోడ్డు

గుడివాడ టౌన్: పురపాలక సంఘ పరిధిలోని 21వ వార్డు మందపాడుకు వెళ్ళే మెయిన్‌రోడ్డు అధ్వానంగా తయారైంది. 25 ఏళ్ళ క్రితం నిర్మించిన రోడ్డు పల్లంగా మారడంతో కొద్దిపాటి వర్షానికే మోకాళ్ళ లోతు నీళ్ళు నిలుస్తున్నాయి. విద్యార్థులు, పాఠశాలలకు వెళ్ళాలంటే నీటిలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పలువురు విద్యార్థులు గాయాలపాల వుతున్నారు. రహదారికి పెద్ద పెద్ద గుంతలు ఉండడం వల్ల వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మహిళల పరిస్థితి చాలా అధ్వానంగా తయారైంది. మోకాళ్ళ లోతు నీటిలో నడిచి వెళ్ళాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మందపాడులో సుమారు 7 వేల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. వారంతా గుడివాడ రావాలంటే మందపాడు రైల్వే గేట్ పక్కనున్న మెయిన్‌రోడ్డే దిక్కు. ఈ పరిస్థితుల్లో కొన్నేళ్ళుగా రోడ్డు నిర్మాణం గురించి మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మందపాడు మెయిన్‌రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మందపాడు ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

వీరగణపతిగా వినాయకుడి దర్శనం



గుడివాడ టౌన్: స్థానిక మెయిన్‌రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు బుధవారం వీరగణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పాలకవర్గం భక్తులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పరిసే వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్.కె. కిషోర్, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పోలుకొండలో

చవితి ఉత్సవాలు

నందివాడ: మండలంలోని పోలుకొండ గ్రామంలో చిన్న వంతెన వద్ద వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకల్లో భాగంగా 6వ రోజు వినాయకునికి విశేష పూజలు నిర్వహించారు. ప్రతిరోజూ స్వామివారి పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామానికి చెందిన పిన్నమనేని రాజారావు - బాలా త్రిపుర సుందరి, ఎం. వెంకన్నబాబు - అనూష దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. 7వ రోజున వినాయకుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుందని, కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరుకావాలని కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.



కుదరవల్లిలో సైడ్ డ్రైన్‌ల పూడిక తీయిస్తున్న డీఎల్‌పీవో విక్టర్, మలేరియా అధికారి ఆదినారాయణ

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

నందివాడ: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పంచాయతీల వారికి గుడివాడ డీఎల్‌పీవో విక్టర్ సూచించారు. మండలంలోని కుదరవల్లి గ్రామంలో జిల్లా మలేరియా అధికారి ఆదినారాయణతో కలిసి బుధవారం పర్యటించారు. గ్రామంలో పూడుకుపోయిన డ్రెయిన్‌లను కూలీలతో తీయించారు. దోమలు వ్యాప్తిచెందకుండా ఎప్పటికప్పుడు గ్రామంలో బ్లీచింగ్ పిచికారి చేయాలని సర్పంచ్ దుర్గా, గ్రామ కార్యదర్శి సత్యనారాయణ గౌడ్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామాల్లో సైడ్ డ్రెయిన్‌ల పూడిక తీయించాలన్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున గ్రామాల్లో మురికిగుంటల్లో నీరు నిల్వ ఉండే అవకాశం ఉంటుందన్నారు. వీటి వలన దోమలు విజృంబిస్తాయన్నారు. గుంతల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

మలేరియా అధికారి ఆదినారాయణ మాట్లాడుతూ దోమల వలన అంటు వ్యాధులు విజృంభించే అవకాశం ఉందన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి అంటువ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు వేణుగోపాల్, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	30					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	26
బీర	14					కీరదోస	20
బెండ	14	క్యారెట్	45	దోస	12	బీన్స్	52
దొండ	18	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	కాప్సికం	45
కాకర	12	ఉల్లిపాయలు	23	చామదుంప	25		
మిర్చి	18	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

శ్రీలక్ష్మి - అర్జున్‌రెడ్డి
మిని బొమ్మరిల్లు - వివిపి -2
సింధూర - ఆనందోబ్రహ్మ
శ్రీరామ్ - ప్రతిక్షణం
భాస్కర్ 35 ఎంఎం - వివేకం
బొమ్మరిల్లు - వివిపి -2
బాలాజి - సోగ్గాడే చిన్నినాయన
భాస్కర్ 70 ఎంఎం - జయజానకి నాయక
శ్రీబ్రహ్మ - వాసుకి

34 అద్దె బస్సులు నిలిపివేత

ఆర్టీసీ యాజమాన్యం వేధిస్తోందంటూ యాజమానుల ధర్నా



బస్సులను నిలిపివేసి ధర్నా చేస్తున్న యజమానులు

గుడివాడ టౌన్: అధికారుల నియంతృత్వ పోకడల వల్ల అద్దె బస్సులను నిలిపివేయాల్సి వచ్చిందని బస్సుల యజమానులు పేర్కొన్నారు. బస్సులకు గీతలు పడ్డాయని, సీట్లు, సీటు కవర్లు సరిగాలేవని సాకులు చెప్పి అధికారులు తమపై నియంతృత్వాన్ని ప్రదర్శిస్తూ తమను వేధిస్తున్నారని, బస్సులు ఎక్కడ పడితే అక్కడ ఆపేస్తున్నారని అద్దె బస్సుల యజమానులు పెద్ది వీరభద్రరావు, పంది రామకృష్ణ, హనుమాన్, మైఖేల్, సుధాకర్ తదితరులు వాపోయారు. అధికారుల నియంతృత్వ పోకడలకు విసుగెత్తి బుధవారం 34 బస్సులను నిలిపివేసి ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. సుమారు మూడు గంటలపాటు జరిగిన ధర్నాలో బస్సుల యజమానులు మాట్లాడుతూ నాలుగేళ్ళకోసారి బస్సులకు ఆర్టీసీ యాజమాన్యం పర్మిషన్ ఇస్తుందన్నారు. పెయింటింగ్ మార్చాలని, డ్యామేజి అయ్యిందంటూ బస్సులు ఆపేస్తున్నారని, ఉన్నతాధికారులకు బస్సులు ఎందుకు ఆపుతున్నారని ఫోన్‌చేస్తే ఆర్టీసీ డిపో మేనేజర్‌ను అడగాలని సమాధానం ఇస్తుందన్నారు. గుడివాడ డిపో మేనేజర్ పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తామని సమాధానమిస్తున్నారన్నారు. ఈ సమస్య పరిష్కరించే వరకు తాము బస్సులను నడపమన్నారు.

ప్రయాణికుల కోసమే....

అద్దె బస్సులలో షట్టర్ గ్లాసులు బాగుండలేదని, సీట్లు సరిగాలేవని, కవర్లు లేవంటూ, బ్యాటరీ బాక్స్‌లపై సీట్లు లేవంటూ, చిరిగిన సీట్లలో కూర్చోవలసి వస్తుందని, బస్సులకు పెయింటింగ్ కూడా వేయడం లేదని ప్రయాణికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం సెప్టెంబర్ 20 లోపు బస్సులలో అన్ని సౌకర్యాలు కల్పించాలని యజమానులను కోరామని డిపో మేనేజర్ బాలాజి దయాళ్ వివరణ ఇచ్చారు. అదే విధంగా ప్రయాణికుల పట్ల డ్రైవర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, సెల్‌ఫోన్‌లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. బస్సుల యజమానులు ఆపేసిన సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని చెప్పారు.

కొడాలి నాని.. నోరు అదుపులో పెట్టుకో

● ముఖ్యమంత్రిని, మంత్రులను తూలనాడితే సహించం ● టీడీపీ నేతల ఆగ్రహం



డేరా బాబా పోలికలతో ఎమ్మెల్యే నాని ప్లకార్డులను ప్రదర్శిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు

గుడివాడ టౌన్ : ముఖ్యమంత్రిని, మంత్రులను తూలనాడితే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఎమ్మెల్యే కొడాలి నానిని పలువురు టీడీపీ నేతలు హెచ్చరించారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల అనంతరం మంగళవారం కొడాలి నాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, రాష్ట్ర మంత్రులను తూలనాడి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతూ డేరా బాబాతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నాని ప్లకార్డులతో డ్రామాసింగ్, నాని బాబా అంటూ బుధవారం ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) మాట్లాడుతూ క్రమశిక్షణగల పార్టీ టీడీపీ అన్నారు. గతంలో కార్యకర్తల కష్టార్జితం, రక్తంతో అసెంబ్లీ మెట్టు ఎక్కిన నాని చంద్రబాబునాయుడుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేదిలేదన్నారు. చదువుకున్న వారికైతే రాజ్యాంగబద్ధంగా జరిగిన ఎన్నికలు తెలుస్తాయన్నారు. 2019 ఎన్నికల్లో ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ అసెంబ్లీ మెట్లు ఎక్కలేవని, నోరు సంభాళించుకొని పెద్దలపట్ల గౌవరంతో మెలగాలని హెచ్చరించారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి మాట్లాడుతూ నంద్యాల ప్రజలు అరాచక శక్తులకు ఎన్నికల్లో గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి పారిశ్రామికాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబుపై నీలాంటి వారు పెట్టిన కాగితాలపై కేసులు పనిచేయవన్నారు. చంద్రబాబును, మంత్రులను ఇష్టానుసారంగా దూషిస్తే ఎంతమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గోర్జి సత్యనారాయణ, కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, శొంఠి రామకృష్ణ, పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి అంగడాల సతీష్, టీడీపీ నేతలు పంద్రాజు సాంబశివరావు, మేరుగు మోజెష్, తెలుగు మహిళా పట్టణ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, అట్లూరి శశి, దేవరపల్లి కోటి తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటి సమస్యకు పరిష్కారం



పుట్టగుంట ప్రధాన సెంటర్‌లో పూడిక తీస్తున్న పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ అబ్బూరి

నందివాడ: మండలంలోని పుట్టగుంట ప్రధాన సెంటర్‌లో మురుగు నీటి సమస్యకు సర్పంచ్ చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలో ప్రధాన సెంటర్‌లో ఉన్న డ్రైనేజి సక్రమంగా లేకపోవడం వలన చిన్నపాటి వర్షాలకు రోడ్డు ముంపుకు గురై తటాకాన్ని తలపిస్తోంది. గ్రామస్థులు మురుగునీటి వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు మురుగునీటిని బయటకు తరలించేందుకు సైడ్ డ్రోయిన్ తవ్వకం పనులు చేపట్టారు. దీనివలన నిల్వ ఉన్న నీరు సైడ్ డ్రెయిన్ ద్వారా బయటకు పోవడంతో సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామస్థులు, వాహనదారులు సర్పంచ్ అబ్బూరికి కృతజ్ఞతలు తెలిపారు.

దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలి: పిన్నమనేని

గుడివాడ టౌన్: శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల సుఖసంతోషాలను కాంక్షిస్తూ దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలు విశేషంగా పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో ముందుకెళ్ళి సమాజాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ పరిసే వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్,కె. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి సీసీ కెమేరా

గుడివాడ టౌన్: లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అనే కొత్త యాప్‌ను ఇటీవల డీఎస్పీ పి. మహేష్ ప్రారంభించారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి తన కుటుంబంతో పొరుగూరు వెళుతున్న క్రమంలో ఈ యాప్ ద్వారా రిజిస్టర్‌చేసుకోవడంతో ఆ వ్యక్తి ఇంటికి వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు, టూటౌన్ ఎస్సై ఎం.వి. శ్రీహరిబాబులు బుధవారం పరిశీలించారు. ఆ ఇంటి వద్ద అలారం, సీసీ కెమేరా ఏర్పాటు చేశామని టూటౌన్ పోలీసులు తెలిపారు. ఇంట్లో యజమానులు లేని సమయంలో చోరీలు జరగకుండా నియంత్రించడానికి సీసీ కెమేరాలు ఏర్పాటు చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు.

బాస్కెట్‌బాల్ విజేతకు అభినందన

గుడివాడ (రాజేంద్రనగర్): కృష్ణా జిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికైన నారాయణ విద్యార్థి పంతంగి చరణ్‌ను బుధవారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డీన్ బి. సురేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ చరణ్ అండర్ -14 జిల్లా జట్టుకు ఎంపికై ఈ నెల 28న నూజివీడులో జరిగిన బాస్కెట్‌బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచాడరన్నారు.

సెప్టెంబరులో గుంటూరులో జరుగనున్న పోటీల్లో పాల్గొంటున్నాడని, తమ పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. గుంటూరులో జరిగే పోటీల్లో చరణ్ మంచి విజయాన్ని సొంతం చేసుకోవాలని, జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్. అరుణ, ఉపాధ్యాయులు అభినందించారు.

గుడ్లవల్లేరులో చవితి ఉత్సవాలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు గ్రామంలో ఎస్ఇఆర్ఎం హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో సిద్ధి, బుద్ధి సమేత విఘ్నేశ్వరునికి గ్రామానికి చెందిన నాగరాజు క్యాటరర్స్ అధినేత కట్టా నాగరాజు, లక్ష్మీకుమారి దంపతులు 60 కిలోల లడ్డూను ప్రసాదంగా సమర్పించారు. అలానే శ్రీమద్ గంగా పార్వతి సమేత సిద్దేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో విఘ్నేశ్వరునికి 40 కిలోల శివలింగాకృతిలో తయారు చేసిన లడ్డూను ప్రసాదంగా నాగరాజు దంపతులు సమర్పించారు. గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు గ్రామంలో వేంచేసి ఉన్న విఘ్నేశ్వరుని ఆలయంలో విఘ్నేశ్వరునికి 20 కిలోల లడ్డూను సమర్పించారు. మొత్తం మూడు వినాయక పందిళ్ళలో మూడు లడ్డూలను సమర్పించారు.

సిద్ధి, బుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి వారికి టెలిఫోన్ శ్రీను దంపతులు, కుంచిపర్తి ప్రభాకరరావు దంపతులు, అట్లూరి అమర్ దంపతులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, కొసరాజు వెంకటాద్రిచౌదరి, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, కొల్లి రాజేష్, ఎర్నేని మధు, యలమంచిలి రామకోటేశ్వర రావు, రామకృష్ణ, సుధాకర్, కృష్ణప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గురువారం పందిరిలో స్వామివారిని విద్యా గణపతిగా పూజించనున్నారు. ఈ సందర్భంగా 500 మందికి పైగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నారు.



ఎస్ఇఆర్ఎం హైస్కూల్ ప్రాంగణంలో విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సందడిగా నిమజ్జనం

గుడివాడ రూరల్ : మండలంలో గణనాథుని విగ్రహ నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మండలంలోని పలు గ్రామ పంచాయతీ లోని విగ్రహాలను నిమజ్జనం చేశారు. మహిళలు, యువత పాల్గొన్నారు.

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

జగ్గయ్యపేట: పట్టణంలో బంగారపు కొట్ల సెంటర్‌లో ఉన్న స్వయంభూ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి ఉండ్రాళ్లు, గరికతో ప్రత్యేక పూజలు నిర్వహించారు తొలుత స్వామికి పంచామృతాభిషేకాలు, హోమం నిర్వహించారు. షరాబు వర్తకసంఘం ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు టీవీ శ్రీనివాస్ పైకార్యక్రమాలు నిర్వహించారు.

అన్న సమారాధన

పట్టణంలో శ్రీముత్యాలమ్మ యూత్ ఆధ్వర్యంలో దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ వేదిక వద్ద వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిర్వహించారు. పట్టణ ప్రముఖ ఆకౌంటెంట్ చేడే శ్రీరంగం, కుమారులు, యూత్ ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో ఉత్సవాలు, అన్నసమారాధన నిర్వహించారు. చేడే లక్ష్మణ, మణికుమార్, మురళీ, ప్రసాద్, నాగరాజు, ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ మణికుమార్, రమేష్, వై.శ్రీనివాసరావులు పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

ఇన్‌చార్జ్ చైర్మన్, నెట్టెం శివరామ్ హాజరు

పట్టణంలో పదో వార్డులో మఠం బజార్‌లో భక్తబృందం ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ చైర్మన్ మహ్మద్ అక్బర్, నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు నెట్టెం శివరామ్‌తో కలిసి ప్రారంభించారు. ఉత్సవాల్లో అన్న సంతర్పణ చేయటం మంచి సంప్రదాయమన్నారు.

లక్ష్మీగణపతి హోమం

యాదవబజార్‌లో కౌన్సిలర్ ఇంటూరి హైమవతి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం లక్ష్మీగణపతి హోమం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్ ఇంటూరి హైమవతి రామారావు దంపతులతో పాటు, 13 జంటలు హోమంలో పాల్గొన్నారు. అంతకుముందు గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాంపురం, యాదవబజార్ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జోరుగా నిమజ్జనాలు

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాల నిమజ్జనాలు జోరుగా సాగాయి. స్థానిక వాసవీ లైబ్రరీ వీధిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహం నిమజ్జనం ఘనంగా జరిగింది. రంగస్వామి బజార్‌లో యూత్ ఏర్పాటు చేసిన విగ్రహ నిమజ్జనం ఊరేగింపు పట్టణంలో ప్రధాన వీధుల్లో సాగింది. నియోజకవర్గంలో మంగోల్లు, మక్కపేట, ఇతర గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలను ముక్త్యాల కృష్ణానదిలో నిమజ్జనం చేసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చాయి.

● **వత్సవాయి:** మక్కపేటలో పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసి గత ఐదురోజులుగా పూజలందుకుంటున్న గణనాథులు బుధవారం ఘనంగా నిమజ్జనానికి తరలివెళ్లారు. పెద్ద విగ్రహాలతోపాటు చిన్న విగ్రహాలు సైతం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ముక్త్యాల సమీపంలో కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. దాతల సహకారంతో వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాణాసంచా ముమ్మరంగా పేల్చి ఊరేగింపు నిర్వహించారు.

● **పెనుగంచిప్రోలు:** పెనుగంచిప్రోలులోని టీడీపీ మండల కార్యాలయం వద్ద గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల ఫ్యాన్సీ డ్రస్


శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఫ్యాన్సీ డ్రస్ పోటీలలో చిన్నారులు

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని శ్రీచైతన్యటెక్నో స్కూల్‌లో ఫ్యాన్సీ డ్రస్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రీ ప్రైమరీకి చెందిన చిన్నారులు పలురకాల దుస్తులతో ప్రత్యేక వేషధారణలో ప్రదర్శనలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి సీహెచ్ మహేశ్వరి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నిమజ్జనంలో అపశ్రుతి.... వ్యక్తికి తీవ్ర గాయాలు

వత్సవాయి: నిమజ్జన కార్యక్రమానికి తరలివెళుతూ ఒక భక్తుడు గాయపడిన సంఘటన బుధవారం జరిగింది. లింగాల నుంచి వినాయక ఊరేగింపుగా వెళుతున్న వాహనంపైనుంచి ప్రమాదవశాత్తు నాగరాజు రోడ్డుపై పడ్డాడు. తీవ్రంగా గాయపడిన నాగరాజును మక్కపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం జగ్గయ్యపేటకు తరలించారు.

కల్యాణ మండపంలో ఇసుక నిల్వలు

జగ్గయ్యపేటరూరల్: మండల కేంద్రంలోని చిల్లకల్లు పాలశీతల కేంద్రం కల్యాణ మండపం ఆవరణలో పెద్ద యెత్తున నిల్వ చేసిన ఇసుకపై గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల నిర్వాహణకు ఇసుక కావాలంటే సవాలక్ష అధారాలు చూపిస్తేనే ఒక ట్రక్కు ఇసుక ఇచ్చే అధికారులు పెద్దయెత్తున ఇసుక నిల్వచేసిన పట్టించుకోక పోవడం పై అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ పోలీసులు స్పందించి డంప్ ఇసుక వివరాలను సేకరించాలని ప్రజలు డిమాండ్ చేశారు.


చిల్లకల్లులోని పాలశీతల కేంద్రం కల్యాణ మండపం ఆవరణలో డంప్ చేసిన ఇసుక నిల్వలు

దోమల నివారణకు మందు పిచికారి

మండలంలోని షేర్ మహమ్మద్‌పేటలో దోమల నివారణ కోసం సోమవారం రాత్రి ఫాగింగ్ యంత్రాల ద్వారా మందును పిచికారి చేసినట్లు సర్పంచ్ బ్రహ్మం, కార్యదర్శి మాధవి తెలిపారు. స్థానికులు తమ ఇళ్లలో నీరు నిల్వకుండా ఉండకుండా చూసుకోవాలని సూచించారు.

-జగ్గయ్యపేటరూరల్



ఘనంగా ముగిసిన తెలుగు భాషా వేడుకలు



అన్నవరం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న తెలుగు భాషా వేడుకలు మంగళవారం ముగిశాయి. తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు తెలుగు పద్యాలు, తెలుగు భాషా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయిని రామవర్ధనిని విద్యార్థినీలు ఘనంగా సత్కరించారు. **-జగ్గయ్యపేటరూరల్**

మద్యం దుకాణం ఎత్తివేయాలి

జగ్గయ్యపేట/జగ్గయ్యపేటరూరల్: స్థానిక 9వ వార్డులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఎత్తి వేయాలని వార్డు కౌన్సిలర్ కొర్రకూటి సైదులు ఎక్సైజ్ సీఐకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆ ప్రాంతంలో ఉన్న సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు, కళాశాల, పాఠశాలల విద్యారులు మందుబాబుల చేష్టలతో భయభ్రాంతులకు గురవుతున్నారని, జనావాసాల మధ్య ఉన్న దుకాణాన్ని ఎత్తి వేయించాలని వినతి పత్రంలో కోరారు.


వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ సైదులు

ఆంధ్రజ్యోతి
5
జగ్గయ్యపేట
కృష్ణా । గురువారం 31 ఆగస్టు, 2017
జగ్గయ్యపేట । పెనుగంచిప్రోలు । వత్సవాయి

చింతలతోపులో ముగ్గుల పోటీలు

జగ్గయ్యపేట: చింతలతోపులో భక్తబృందం ఏర్పాటు చేసిన వినాయక మండపంవద్ద బుధవారం రాత్రి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.



పోటీలో పాల్గొన్న మహిళలు

ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

జగ్గయ్యపేటరూరల్ : గణపతి నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జన కార్యక్రమం మంగళవారం కూడా జరిగింది. ముక్త్యాల, వేదాద్రి ప్రాంతాలకు ట్రాక్టర్, వ్యాన్‌లపై విగ్రహాలను ఏర్పాటు చేసుకుని తీన్‌మార్ బ్యాండ్ మేళాలతో స్వామివారి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదాద్రి వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో ఫంటు ఏర్పాటు చేయడంతో నిమజ్జనానికి ఎక్కువశాతం వేదాద్రికి తరలిస్తున్నారు.



వేదాద్రి వద్ద కృష్ణానదిలో ఫంటు పైనుంచి నిమజ్జనం

మేథో వలసలు నియంత్రిస్తే

శక్తివంతమైన భారత్ తథ్యం

ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట: శక్తివంతమైన భారత్ నిర్మాణానికి మేథో వలసలు అరికట్టాల్సి ఉందని, పరిశోధన అధ్యయన రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు బుధవారం తాతయ్యను కలిసి విద్యార్థులు చేపట్టిన ఉద్యమాన్ని వివరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ నేటి తరం అంతా ఆకర్షణీయమైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారని, పరిశోధన అధ్యయనం పట్ల శ్రద్ధ చూపటం లేదన్నారు. ఇక్కడ చదువుకుని ఇతర దేశాల్లో పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. దేశభక్తి, జన్మభూమికి సేవ చేయాలన్న తలంపు ప్రతి ఒక్కరిలో రావాలని అన్నారు. ప్రభుత్వం ఉన్నత విద్యను అభ్యసించే వారికి మరింత ప్రోత్సాహం ఇవ్వాలని విద్యార్థులు సూచించారు. భారత ప్రధానికి తమ వినతిని తెలియజేయాలని ఓ వినతిపత్రాన్ని తాతయ్యకు అందజేశారు. మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు తదితరులతో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభింపచేశారు.



తాతయ్యకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

'మండవా'లో దంత వైద్య శిబిరం

జగ్గయ్యపేట: రోహన్ మల్టీ స్పెషాలిటి డెంటల్ హస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మండవ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించి 600 మందికి దంత పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ అశోక్ చంద్ర, సింధులు వైద్య సేవలు అందించి దంతాల శుభ్రతపై అవగాహన కల్పించారు. పేస్టులు, బ్రష్‌లు పంపిణీ చేశారు.



దంత పరీక్షలు చేస్తున్న డాక్టర్ అశోక్‌చంద్ర

మిలీనియం మార్చ్‌కు సంఘీభావం



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న వివిధ యూనియన్ల నేతలు

జగ్గయ్యపేట: సీపీఎస్ రద్దు లక్ష్యంగా సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహిస్తున్న మిలీనియం మార్చ్‌కు వివిధ సంఘాలు సంఘీభావం తెలిపాయి. స్థానిక టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ భవనంలో సీపీఎస్ ఉద్యోగుల జిల్లా కౌన్సిలర్ టీఎల్ నరసింహారావు ఏర్పాటు చేసిన సంఘీభావ సభకు ఎన్జీవో డివిజన్ నేత వెంకట్రావు, యూటీఎఫ్ నేత ఎం.కృష్ణయ్య, పీఆర్టీయూ నేతలు కరుణాకర్, ఎస్.దుర్గాప్రసాద్, పీఈటీల అసోసియేషన్ నేత గంటా వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎంప్లాయీస్ నేత విజయవర్ధన్, మునిసిపల్ ఎంప్లాయీస్ నేతలు అనిల్, నరసింహారావు, ఎల్లారావు తదితరులు హాజరై మార్చ్‌లో పాల్గొంటామని, పూర్తి సంఘీభావం తెలుపుతామని చెప్పారు.

నిమజ్జనాల కోలాహలం-ట్రాఫిక్ అస్తవ్యస్తం

జగ్గయ్యపేట: నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి ముక్త్యాల కృష్ణానదిలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి తరలివచ్చే వాహనాలతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. పట్టణంలోకి రాగానే భక్త బృందాలు ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా వెళ్తుండటంతో, ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపకపోవటంతో తరచు ట్రాఫిక్ స్థంభిస్తోంది. నెహ్రూ చౌక్, బలుసుపాడు జంక్షన్, బంగారపు కొట్ల సెంటర్‌లో వీధుల్లో ప్రజలకు నరకం కనిపిస్తోంది. ఊరేగింపుల్లో పెడుతున్న డీజే సౌండ్ సిస్టమ్స్ ప్రధాన రహదార్లలో వ్యాపారులకు అశాంతిని కలిగిస్తోంది. వీటికి నియంత్రణ లేకుండా పోయింది. బుధవారం నిషేధిత సమయంలో భారీ వాహనం వచ్చి రోడ్డుపై ఆగిపోవటంతో అర్ధగంట సేపు ట్రాఫిక్ స్థంభించింది. వినాయక నవరాత్రోత్సవాల సమయంలోనైనా పోలీసులు ట్రాఫిక్‌పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



ట్రాఫిక్‌లో ఆగిపోయిన లారీ



నిలిచి పోయిన ట్రాఫిక్

స్వదేశీ వస్తువులను ఆదరించాలి

జగ్గయ్యపేట: స్థానిక శ్రీ వాసవీ కన్యక పరమేశ్వరి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర కళా ప్రదర్శనను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చేనేత వస్త్రాలను, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని తాతయ్య కోరారు. కళాకారులు కళానైపుణ్యంతో నేసిన వస్త్రాలను, ఇతర వస్తువులను ఆసాంతం పరిశీలించి ప్రశంసించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, తాండవకృష్ణ, కె.సుధాకర్ పాల్గొన్నారు.



ప్రదర్శనను తిలకిస్తున్న తాతయ్య, కొండా తదితరులు

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 25, వంగ 22, వంగ (గుండ్రం)12, బెండ 12, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 26, కాకర 10, బీర 12, క్యాబేజి 20, క్యారెట్ 43, దొండ 15, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 21, గోరుచిక్కుళ్లు, 18, దోస 10, సొర 12/10, పొట్ల 12/10, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 42/26, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు2.50, కంద 24, బీట్‌రూట్ 24, కీర దోస 18, ఫ్రెంచ్ బీన్స్ 52, కాప్సికం 42, బఠాణి కాయలు--, ఆకాకర 120, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప --, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 16/14, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 14/7 పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8 కోడిగుడ్డు -1 రూ.3.85

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి

పల్లెనిద్రలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి

జగ్గయ్యపేటరూరల్: గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా లీడ్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గండ్రాయి గ్రామంలో పల్లె నిద్రకు వచ్చారు. గ్రామంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్, అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద డ్వాక్రా గ్రూపు మహిళలు, ఏఎన్‌ఎంలు అంగన్‌వాడీలు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఇండియన్ బ్యాంక్ సేవలను అడిగి తెలుసుకొన్నారు. వివిధ రుణాలు పొందే విధివిధానాలు సబ్సిడీలు, రుణ చెల్లింపుల మూలంగా కలిగే లబ్ధి తదితర అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కౌలు రైతులు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బూచవరం గ్రామంలో కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయ భూములలో ఇండ్లు నిర్మించుకున్నవారికి పట్టాలు అందజేయాలని కోరారు. తాగునీటి కోసం ఓవర్‌హెడ్ ట్యాంక్, అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లు, డ్రైన్‌లుగా చేయాలని కోరారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాలలో పర్సంటేజిని తగ్గించాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆయన నివేదికను జిల్లా కల్టెకర్‌కు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కనపర్తి నాగమణి, వీఆర్‌వో ఏలూరి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, స్థానిక బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

		15) సి	23) బి	31) ఎ	39) ఎ
1) బి	8) బి	16) డి	24) సి	32) సి	40) ఎ
2) బి	9) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
3) సి	10) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
4) ఎ	11) ఎ	19) సి	27) డి	35) ఎ	43) సి
5) డి	12) సి	20) బి	28) బి	36) ఎ	44) డి
6) సి	13) ఎ	21) ఎ	29) బి	37) డి	45) సి
7) సి	14) బి	22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.

ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.

స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఇఎ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఇబి), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్‌ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్‌ఒ, ఐఎన్‌జెఎస్‌ఒ, ఐఎన్‌పిహెచ్‌ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

విద్యాప్రమాణాల పెంపునకు హెచ్‌ఎంలు కృషి చేయాలి : ఎంఈవో

వీరులపాడు: ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేదిశగా ఉపాధ్యాయులు పని చేయాలని మండల విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌చంద్ అన్నారు. ఎంఆర్సీ భవన్‌లో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చూడాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఎంపీపీ జయపాల్, వెంకటనర్సమ్మ, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జీప్లస్‌త్రీ నిర్మాణంపై అసత్య ప్రచారం

స్థలాన్ని పరిశీలించిన ఏఎంసీ చైర్మన్, తహసీల్దార్

నందిగామ: పట్టణ పేదల కోసం ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన జీప్లస్-3 గృహసముదాయానికి రాఘవాపురం గట్టు వద్ద ఆక్స్‌ఫర్డ్ స్కూలు సమీపంలో ఐదు ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు సమాయత్తమైయ్యారు. ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు చెన్నుపాటి సాంబశివరావు తదితరులు రెవెన్యూ సిబ్బందితో బుధవారం గట్టు వద్ద గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. నందిగామ డీవీఆర్ కాలనీలో ఈ నిర్మాణాలు చేపట్టాలని తొలుత భావించినా అక్కడ నివాసం ఉంటున్న ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గృహాలను రాఘవాపురం వద్ద నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు స్థల పరిశీలన చేసిన రెవెన్యూ అధికారులు దీనిని గృహ నిర్మాణాలకు కేటాయిస్తూ తీర్మానం ఇవ్వాలని పంచాయతీ సర్పంచ్ అమరనేని శాంతి ప్రతూష, సిబ్బందిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించారు. అనంతరం చిరుమామిళ్ల మాట్లాడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టే పని ప్రభుత్వం చేయదని, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ఉనికి కోసం డీవీఆర్ కాలనీ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు కాలనీని ఇతర ప్రాంతాల్లో నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అవాస్తవ ప్రకటనలు నమ్మి డీవీఆర్ కాలనీ వాసులు ఆందోళన చెందవద్దని, అటువంటి వారిని నిలదీయాలని చిరుమామిళ్ల కోరారు.


జీప్లస్-3 గృహాల నిర్మాణం కోసం స్థల పరిశీలన

తెగుళ్లు సోకకుండా జాగ్రత్తలు అవసరం

ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్

కంచికచర్లరూరల్: పత్తిలో వేరుకుళ్లు, ఎండు తెగులు రాకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. రాష్ట్ర జలవనరుల అభివృద్ధి పథకం కింద బత్తినపాడులో పత్తి పంట సామూహిక సమగ్ర పంట యాజమాన్య ప్రదర్శన క్షేత్రాలను బుధవారం ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ బొప్పన ప్రసాద్, పథకం కన్సల్టెంట్ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ప్రదర్శనా క్షేత్రాలు అమలవుతున్న విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తిలో వేరుకుళ్లు, ఎండుతెగులు రాకుండ ట్రైకో డెర్మా విరిడిని వేయాలని సూచించారు. ఈ పథకంపై రైతుల అభిప్రాయాలు సేకరించారు. త్వరలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు కూడా వచ్చి పరిశీలిస్తారన్నారు. మండల వ్యవసాయాధికారి ఆర్.సురేష్, పీపీపీ వి.భాస్కరరావు పాల్గొన్నారు.


పత్తి పొలాన్ని పరిశీలిస్తున్న ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ తదితరులు


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మైనార్టీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ: మైనార్టీల అభ్యున్నతికి తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే సౌమ్య అన్నారు. తన నివాసంలో బుధవారం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును పట్టణానికి చెందిన షేక్ జిలానీకి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మైనార్టీలలో ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు రుణాలు అందించి ప్రోత్సహిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సత్కారం

నందిగామ కేవీఆర్ కళాశాలలో సుదీర్ఘకాలంగా లైబ్రరీయన్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన నరసింహారావును కళాశాల యాజమాన్యం బుధవారం ఘనంగా సత్కరించింది. ఎమ్మెల్యే సౌమ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు ఆయన్ను సన్మానించారు.

సంతాపం

ఇటీవల మృతి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ సంతాప సభను బుధవారం చైతన్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సౌమ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు అత్తులూరి నీలకంఠయ్య, నీరుకొండ నరసింహారావు, మండాది వెంకటేశ్వరరావు, పరుచూరి పిచ్చేశ్వరరావు, వాసుదేవరావు, కాపా రవీంద్రనాథ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేసిన వారిని ప్రజలు ఎప్పుడూ మరిచిపోరన్నారు. చైతన్య కళాశాల అధినేత అమరనేని రమేష్, మాజీ సర్పంచ్ అమరనేని జ్యోతి, రాఘవాపురం సర్పంచ్ శాంతి ప్రత్యూష, వైసీపీ నాయకుడు చిరుమామిళ్ల చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే 'మీఇంటికి - మీభూమి'

నందిగామ: భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం మీఇంటికి, మీభూమి కార్యక్రమం చేపట్టిందని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో బుధవారం మీఇంటికి, మీభూమి గ్రామసభ జరిగింది. రైతులు 39 దరఖాస్తులు అందజేశారు. రామలింగేశ్వరస్వామి ఆలయ ఈవో హేమలత ఆలయ భూములు ప్రయివేటు వ్యక్తుల అధీనంలో ఉన్నాయని, వీటిపై ఇప్పటికే నోటీసులు ఇచ్చామన్నారు. స్పందించిన తహసీల్దార్ రామకృష్ణ ఆలయానికి సంబంధించిన రికార్డులను సెప్టెంబరు ఐదున తన కార్యాలయానికి తీసుకురావాలని సూచించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

5వేల టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ: మార్కెట్ యార్డులో బుధవారం ఐదు వేల టిక్కీల మిర్చి కొనుగోలు చేశారు. అత్యధికంగా 82 వందలు, అత్యల్పంగా 36 వందల రూపాయల ధర లభించింది. మొత్తం 81 మంది మిర్చిని తీసుకువచ్చారు. 25 మంది బయ్యర్లు వేలంలో పాల్గొన్నారు. ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి దాసులు వేలం పరిశీలించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : ఎమ్మెల్యే

చందర్లపాడు: మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. తుర్లపాడు జిల్లా పరిషత్ పాఠశాల వద్ద బుధవారం మొక్కలునాటారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, సర్పంచ్ దాసరి నరసమ్మ, డీవైఈవో చంద్రకళ, మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్, ఎంపీటీసీ సభ్యుడు బొందల రామకృష్ణ, తెలుగుయువత నాయకుడు ఉన్నం నరసింహారావు, ఎస్సై దుర్గాప్రసాద్, బీసీనాయకుడు దాసరి ఏసుప్రభు పాల్గొన్నారు.

సీఐ సత్యకిషోర్ బదిలీ

కంచికచర్లరూరల్: నందిగామరూరల్ సీఐ వై.సత్యకిషోర్ విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించలేదు. బుధవారం రిలీవ్ అయిన సీఐ సత్యకిషోర్‌ను పలువురు సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు సన్మానించారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఏర్పాటు చేసిన వాణిజ్య గణపతిని ఆయన, ఎస్సై కె. ఈశ్వరరావుతో కల్సి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతులు వ్యవసాయశాఖ సూచనలు పాటించాలి

వీరులపాడు: పత్తిలో వేరుకుళ్ల తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని ఏవో సురేష్ అన్నారు. చౌటపల్లిలో పొలం పిలుస్తోందిని బుధవారం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ వేరుకుళ్ల తెగుళ్ల వల్ల పత్తిమొక్కలు వాడిపోయి ఎండిపోతాయన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి వనమా రవికుమార్, జి.రవీంద్ర, బహుళ ప్రయోజన విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

రిజర్వుడు పంచాయతీల అభివృద్ధికే సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుచేయాలి

వీరులపాడు: సబ్‌ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు గ్రామ పంచాయతీలకు కేటాయించాలని సర్పంచ్ మాతంగి విజయకుమారి అన్నారు. ఆమె బుధవారం మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసే సబ్‌ప్లాన్ నిధులు రిజ్వరేషన్‌లలో గెలుపొందిన పంచాయతీలకు కేటాయించడం ద్వారా అభివృద్ధి చెందుతాయన్నారు. మండలంలో రిజ్వరేషన్ కలిగిన పంచాయతీలను గుర్తించి ప్రభుత్వం వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు.

సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి

సర్పంచ్ లక్ష్మీనరసమ్మ

నందిగామరూరల్: సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని మాగల్లు సర్పంచ్ కొమ్మినేని వెంకట లక్ష్మీనరసమ్మ అన్నారు. పంచాయతీ భవన నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దశాబ్ద కాలంగా గ్రామంలో పంచాయతీ కార్యాలయం లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఈ రోజుతో ఆసమస్య తొలగిపోతుందన్నారు. పంచాయతీ నిధులు 1.50 లక్షలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ 13.50 లక్షలతో భవనాన్ని నిర్మించుకుంటున్నామన్నారు. ఎంపీపీ వల్లంకొండ భద్రకాళి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఎంపీడీవో సుమమాలిని, ఉప సర్పంచ్ గుంటి శాంతమ్మ, మాజీ సర్పంచ్‌లు గుంటి రాణెమ్మ, ఆవుల నాగేశ్వరరావు, వార్డుసభ్యులు, కార్యదర్శి సిద్ధారెడ్డి పాల్గొన్నారు.


పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ తదితరులు

పల్లగిరి పాఠశాలకు కంప్యూటర్ వితరణ

నందిగామరూరల్: పల్లగిరి ప్రాథమికోన్నత పాఠాశాలకు ఉపాధ్యాయురాలు చుండు విజయలక్ష్మి కంప్యూటర్‌ను బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్ది పుల్లారావుకు బుధవారం కంప్యూర్ అందజేశారు. పని చేస్తున్న పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన విజయలక్ష్మిని పాఠశాల సిబ్బంది అభినందించారు.


కంప్యూటర్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి

విద్యాప్రమాణాల పెంపునకు హెచ్‌ఎంలు కృషి చేయాలి : ఎంఈవో

వీరులపాడు: ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేదిశగా ఉపాధ్యాయులు పని చేయాలని మండల విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌చంద్ అన్నారు. ఎంఆర్సీ భవన్‌లో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చూడాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఎంపీపీ జయపాల్, వెంకటనర్సమ్మ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జీప్లస్‌త్రీ నిర్మాణంపై అసత్య ప్రచారం

స్థలాన్ని పరిశీలించిన ఏఎంసీ చైర్మన్, తహసీల్దార్

నందిగామ: పట్టణ పేదల కోసం ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన జీప్లస్-3 గృహసముదాయానికి రాఘవాపురం గట్టు వద్ద ఆక్స్‌ఫర్డ్ స్కూలు సమీపంలో ఐదు ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు సమాయత్తమైయ్యారు. ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు చెన్నుపాటి సాంబశివరావు తదితరులు రెవెన్యూ సిబ్బందితో బుధవారం గట్టు వద్ద గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. నందిగామ డీవీఆర్ కాలనీలో ఈ నిర్మాణాలు చేపట్టాలని తొలుత భావించినా అక్కడ నివాసం ఉంటున్న ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గృహాలను రాఘవాపురం వద్ద నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు స్థల పరిశీలన చేసిన రెవెన్యూ అధికారులు దీనిని గృహ నిర్మాణాలకు కేటాయిస్తూ తీర్మానం ఇవ్వాలని పంచాయతీ సర్పంచ్ అమరనేని శాంతి ప్రత్యూష, సిబ్బందిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించారు. అనంతరం చిరుమామిళ్ల మాట్లాడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టే పని ప్రభుత్వం చేయదని, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ఉనికి కోసం డీవీఆర్ కాలనీ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు కాలనీని ఇతర ప్రాంతాల్లో నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అవాస్తవ ప్రకటనలు నమ్మి డీవీఆర్ కాలనీ వాసులు ఆందోళన చెందవద్దని, అటువంటి వారిని నిలదీయాలని చిరుమామిళ్ల కోరారు.



జీప్లస్-3 గృహాల నిర్మాణం కోసం స్థల పరిశీలన



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మైనార్టీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ: మైనార్టీల అభ్యున్నతికి తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే సౌమ్య అన్నారు. తన నివాసంలో బుధవారం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును పట్టణానికి చెందిన షేక్ జిలానీకి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మైనార్టీలలో ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు రుణాలు అందించి పోత్సహిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సత్కారం

నందిగామ కేవీఆర్ కళాశాలలో సుదీర్ఘకాలంగా లైబ్రరీయన్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన నరసింహారావును కళాశాల యాజమాన్యం బుధవారం ఘనంగా సత్కరించింది. ఎమ్మెల్యే సౌమ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు ఆయన్ను సన్మానించారు.

సంతాపం

ఇటీవల మృతి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ సంతాప సభను బుధవారం చైతన్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సౌమ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు అత్తులూరి నీలకంఠయ్య, నీరుకొండ నరసింహారావు, మండాది వెంకటేశ్వరరావు, పరుచూరి పిచ్చేశ్వరరావు, వాసుదేవరావు, కాపా రవీంద్రనాథ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేసిన వారిని ప్రజలు ఎప్పుడూ మరిచిపోరన్నారు. చైతన్య కళాశాల అధినేత అమరనేని రమేష్, మాజీ సర్పంచ్ అమరనేని జ్యోతి, రాఘవాపురం సర్పంచ్ శాంతి ప్రత్యూష, వైసీపీ నాయకుడు చిరుమామిళ్ల చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే 'మీఇంటికి - మీభూమి'

నందిగామ: భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం మీఇంటికి, మీభూమి కార్యక్రమం చేపట్టిందని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో బుధవారం మీఇంటికి, మీభూమి గ్రామసభ జరిగింది. రైతులు 39 దరఖాస్తులు అందజేశారు. రామలింగేశ్వరస్వామి ఆలయ ఈవో హేమలత ఆలయ భూములు ప్రయివేటు వ్యక్తుల అధీనంలో ఉన్నాయని, వీటిపై ఇప్పటికే నోటీసులు ఇచ్చామన్నారు. స్పందించిన తహసీల్దార్ రామకృష్ణ ఆలయానికి సంబంధించిన రికార్డులను సెప్టెంబరు ఐదున తన కార్యాలయానికి తీసుకురావాలని సూచించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

5వేల టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ: మార్కెట్ యార్డులో బుధవారం ఐదు వేల టిక్కీల మిర్చి కొనుగోలు చేశారు. అత్యధికంగా 82 వందలు, అత్యల్పంగా 36 వందల రూపాయల ధర లభించింది. మొత్తం 81 మంది మిర్చిని తీసుకువచ్చారు. 25 మంది బయ్యర్లు వేలంలో పాల్గొన్నారు. ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి దాసులు వేలం పరిశీలించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : ఎమ్మెల్యే

చందర్లపాడు: మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. తుర్లపాడు జిల్లా పరిషత్ పాఠశాల వద్ద బుధవారం మొక్కలునాటారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, సర్పంచ్ దాసరి నరసమ్మ, డీవైఈవో చంద్రకళ, మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్, ఎంపీటీసీ సభ్యుడు బొందల రామకృష్ణ, తెలుగుయువత నాయకుడు ఉన్నం నరసింహారావు, ఎస్సై దుర్గాప్రసాద్, బీసీనాయకుడు దాసరి ఏసుప్రభు పాల్గొన్నారు.

సీఐ సత్యకిషోర్ బదిలీ

కంచికచర్లరూరల్: నందిగామరూరల్ సీఐ వై.సత్యకిషోర్ విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించలేదు. బుధవారం రిలీవ్ అయిన సీఐ సత్యకిషోర్‌ను పలువురు సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు సన్మానించారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఏర్పాటు చేసిన వాణిజ్య గణపతిని ఆయన, ఎస్సై కె. ఈశ్వరరావుతో కల్సి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతులు వ్యవసాయశాఖ సూచనలు పాటించాలి

వీరులపాడు: పత్తిలో వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని ఏవో సురేష్ అన్నారు. చౌటపల్లిలో పొలం పిలుస్తోందిని బుధవారం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ వేరుకుళ్లు తెగుళ్ల వల్ల పత్తిమొక్కలు వాడిపోయి ఎండిపోతాయన్నారు. వ్యవసాయ విస్తరాణాధికారి వనమా రవికుమార్, జి.రవీంద్ర, బహుళ ప్రయోజన విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

రిజర్వుడు పంచాయతీల అభివృద్ధికే సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుచేయాలి

వీరులపాడు: సబ్‌ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు గ్రామ పంచాయతీలకు కేటాయించాలని సర్పంచ్ మాతంగి విజయకుమారి అన్నారు. ఆమె బుధవారం మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసే సబ్‌ప్లాన్ నిధులు రిజ్వరేషన్‌లలో గెలుపొందిన పంచాయతీలకు కేటాయించడం ద్వారా అభివృద్ధి చెందుతాయన్నారు. మండలంలో రిజ్వరేషన్ కలిగిన పంచాయతీలను గుర్తించి ప్రభుత్వం వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు.

తెగుళ్లు సోకకుండా జాగ్రత్తలు అవసరం

ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్

కంచికచర్లరూరల్: పత్తిలో వేరుకుళ్లు, ఎండు తెగులు రాకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. రాష్ట్ర జలవనరుల అభివృద్ధి పథకం కింద బత్తినపాడులో పత్తి పంట సామూహిక సమగ్ర పంట యాజమాన్య ప్రదర్శన క్షేత్రాలను బుధవారం ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ బొప్పన ప్రసాద్, పథకం కన్సల్టెంట్ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ప్రదర్శనా క్షేత్రాలు అమలవుతున్న విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తిలో వేరుకుళ్లు, ఎండుతెగులు రాకుండ ట్రైకో డెర్మా విరిడిని వేయాలని సూచించారు. ఈ పథకంపై రైతుల అభిప్రాయాలు సేకరించారు. త్వరలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు కూడా వచ్చి పరిశీలిస్తారన్నారు. మండల వ్యవసాయాధికారి ఆర్.సురేష్, పీపీపీ వి.భాస్కరరావు పాల్గొన్నారు.



పత్తి పొలాన్ని పరిశీలిస్తున్న ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ తదితరులు

సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి

సర్పంచ్ లక్ష్మీనరసమ్మ

నందిగామరూరల్: సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని మాగల్లు సర్పంచ్ కొమ్మినేని వెంకట లక్ష్మీనరసమ్మ అన్నారు. పంచాయతీ భవన నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దశాబ్ద కాలంగా గ్రామంలో పంచాయతీ కార్యాలయం లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఈ రోజుతో ఆసమస్య తొలగిపోతుందన్నారు. పంచాయతీ నిధులు 1.50 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ 13.50 లక్షలతో భవనాన్ని నిర్మించుకుంటున్నామన్నారు. ఎంపీపీ వల్లంకొండ భద్రకాళి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఎంపీడీవో సుమమాలిని, ఉప సర్పంచ్ గుంటి శాంతమ్మ, మాజీ సర్పంచ్‌లు గుంటి రాణెమ్మ, ఆవుల నాగేశ్వరరావు, వార్డుసభ్యులు, కార్యదర్శి సిద్ధారెడ్డి పాల్గొన్నారు.



పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ తదితరులు

పల్లగిరి పాఠశాలకు కంప్యూటర్ వితరణ

నందిగామరూరల్: పల్లగిరి ప్రాథమికోన్నత పాఠాశాలకు ఉపాధ్యాయురాలు చుండు విజయలక్ష్మి కంప్యూటర్‌ను బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్ది పుల్లారావుకు బుధవారం కంప్యూర్ అందజేశారు. పని చేస్తున్న పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన విజయలక్ష్మిని పాఠశాల సిబ్బంది అభినందించారు.



కంప్యూటర్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : అర్జున్‌రెడ్డి
విజయ : వీఐపీ-2
మయూరి : వివేకం

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : వివేకం
స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	29 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	29 వరకు	275238	9848824365



పాత బస్టాండ్‌లో డ్రెయిన్‌పై ధ్వంసమైన చప్టాలు



డ్రెయిన్‌లో పారుదలలేక నిలిచిన మురుగు

వారి నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం

● హైవే, మునిసిపాలిటీల తీరుపై అసహనం ● డ్రెయిన్ల నిర్వహణ తీరు అధ్వానం ● మురుగుతో తీవ్ర దుర్గంధం

(నందిగామ)

పట్టణంలో జాతీయ రహదారి పక్కన గల డ్రెయిన్లు శుభ్రం చేయడంలో అటు హైవే అథారిటీ, ఇటు మునిసిపాలిటీ నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్ పరిధిలో అనాసాగరం నుంచి అంబారుపేట వై జంక్షన్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర హైవేకు ఇరువైపులా డ్రెయిన్లు ఉన్నాయి. పట్టణంలోని పలు డ్రెయిన్‌ల నుంచి వచ్చిన మురుగునీరు దీనిలో చేరుతుంది.పూడిక తీత పనులు చేపట్టకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. అలాగే పలు చోట్ల డ్రెయిన్లపై చప్టాలు విరిగి పోవడంతో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అదేవిధంగా డ్రెయిన్‌లో గడ్డి పెరిగి నీటి ప్రవాహాన్ని అడ్డుకుటుంది. డ్రెయిన్ పొడవునా నీరు, మురుగు నిలవడం వల్ల దోమల వృద్ధిచెందుతున్నాయి. హైవే అథారిటీ డ్రెయిన్లు నిర్వహణలు చేయించాల్సి ఉంది. ఏడాదిగా డ్రెయిన్‌లో పూడిక తీసిన పాపాన పోలేదు. దీనిపై పలు మార్లు 'మీకోసం'లో పట్టణ వాసులు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.

మాకు సంబంధంలేదు.. : మునిసిపాలిటి

డ్రెయిన్‌ను క్లీన్ చేయాల్సిన బాధ్యత తమది కాదని మునిసిపల్ అధికారులు భీష్మించుకు కూర్చున్నారు. దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హైవే అథారిటీతో హైవే పక్కన ఉన్న డ్రెయిన్లు క్లీన్ చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

గణనాథుని లడ్డూ రూ. 36 వేలు

కంచికచర్ల: గనిఆత్కూరులో గణనాథుని లడ్డూ 36 వేల రూపాయల ధర పలికింది. ఐదు రోజులు పూజలందుకుని మంగళవారం రాత్రి వేలం పాట నిర్వహించారు. తెలుగు యువత గ్రామ కమిటీ అధ్యక్షుడు చలపాటి హరీష్ అత్యధికంగా 36 వేల రూపాయలకు పాడుకున్నారు. ఊరేగింపు అనంతరం కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

పరిటాల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాథుడిని బుధవారం ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. లడ్డూకు వేలం పాట నిర్వహించగా, సీఎస్ఈ విభాగం గెలుచుకున్నది. కళాశాల సీఈవో డాక్టర్ కె.సాయిమనోజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ పి.చిరంజీవి పాల్గొన్నారు.



అమ్రిత సాయి కళాశాలలో లడ్డూ ప్రసాదంతో గణేష్ ఊరేగింపు



ఆకట్టుకుంటున్న చిన్నారుల కోలాటం

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	25	25
వంగ	24	22
బెండ	12	13
పచ్చిమిర్చి	20	18
బజ్జీ మిర్చి	23	24
కాకర	12	11
బీర	12	12
కాలిఫ్లవర్	19	19
క్యాబేజి	20	19
క్యారెట్	46	44
దొండ	18	14
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	20	21
గోరు చిక్కుళ్లు	18	22
దోస	10	11
సొరకాయ	10	10
అరటికాయ	10	8
చామ దుంప	26	25
మునగకాయ	5	5
కంద	24	25
బీట్‌రూట్	26	25
కీరదోస	20	18
బీన్స్	52	55
కాప్సికం	46	42
చిలకడ దుంప	26	28

మాగలులో మార్మోగిన గణపతి నామం

నందిగామరూరల్: మాగల్లు గ్రామం గణపతి మోరియా నామస్మరణతో మార్మోగింది. బొడ్డురాయి సెంటర్‌లో బుధవారం ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహావిష్ణునామాల లంబోధరునికి విశేష పూజలు జరిగాయి. సీతారామాంజనేయ భజన సమాజం హుస్సేన్‌రావు ఆధ్వర్యంలో సంకీర్తనా కార్యక్రమాలు జరిగాయి. అంబారుపేటలో బొడ్డురాయి సెంటర్‌లో గణనాథుడిని భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. చిన్నారుల కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా
ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ: ఆదర్శ పట్టణంగా నందిగామను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పదో వార్డులోని గీతామందిరం రోడ్డు చివరన ఐదు లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలోని ప్రధాన వీధులన్నీ సీసీ రోడ్లుగా అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సమీకరించి నూరు శాతం సిమెంట్ రోడ్లు ఉన్న పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. అభివృద్ధిపై ప్రభుత్వం విజన్‌తో ముందుకు సాగుతుందని, త్వరలోనే నందిగామను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే సౌమ్య అన్నారు. ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, కౌన్సిలర్‌లు పులవర్తి అంజమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కోటేశ్వరరావు, కొంగర కాళేశ్వరరావు, పులవర్తి కోటేశ్వరరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

పరిటాల రవికి ఘన నివాళి

నందిగామ: మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీఎన్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు కొంగర శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు నాదెండ్ల బ్రహ్మంచౌదరి, తెలుయువత నాయకులు దేవకోట నాగరాజు, నూతలపాటి నాగభూషణం, నెలకుర్తి దినేష్, బాచిలు రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరిటాల ఆశయ సాధన కోసం పని చేస్తామన్నారు.

కంచికచర్లలో..

కంచికచర్లరూరల్: మాజీ మంత్రి పరిటాల రవి జయంతిని కంచికచర్లలో తెలుగుదేశం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్‌పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెలగా శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుత్తా ఓంకార్, పరిటాల యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు మద్దినేని వెంకట్ చౌదరి, గోగినేని అమర్‌నాధ్, సొసైటీ అధ్యక్షుడు కోగంటి విష్ణు, అన్నదాత రామకృష్ణ, నన్నపనేని సీతారామరాజు, చాగంటి సీతారామయ్య, గుమ్మా శ్రీనివాసరావు, షేక్ జాని, చాపా మోహనరావు పాల్గొన్నారు.



పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం

2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారిసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్

3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంబన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్

4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం

5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్

6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్

7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ

8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిన్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు

9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు

10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం

11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2

12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్

13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్

14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఇథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్

15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్

16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ

17. ఆర్ధ్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్

18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా

19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు

20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ధ్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది

21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది

23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల

24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల బేధం

25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి

26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు

27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే

28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్

29. ఘనీభవించిన సరస్సుల్లో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం

31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో - 15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C

32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహకం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు

33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే ఆవరణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం

34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం

35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%

36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం

37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6

39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16

40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు

41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని

42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ధ్రత

43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి

44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్

45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బీసీఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఎ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్‌ఒ, ఐఎన్‌జెఎస్‌ఒ, ఐఎన్‌పిహెచ్‌ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటీ

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటీ)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏ/సీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,350 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,920 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.41,000 (కేజీ)

వైభవంగా వినాయక నవరాత్రోత్సవాలు


అన్నదానం ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్, నెట్టెం శివరామ్ తదితరులు


హోమ పూర్ణాహుతిలో పాల్గొన్న కౌన్సిలర్ ఇంటూరి హైమవతి రామారావు దంపతులు


నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథుడు




మక్కపేటలో...


టీడీపీ కార్యాలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ తదితరులు


పెనుగంచిప్రోలు కాకాని వారి వీధిలో...

జగ్గయ్యపేట: పట్టణంలో బంగారపు కొట్ల సెంటర్‌లో ఉన్న స్వయంభూ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి ఉండ్రాళ్ల, గరికతో ప్రత్యేక పూజలు నిర్వహించారు తొలుత స్వామికి పంచామృతాభిషేకాలు, హోమం నిర్వహించారు. షరాబు వర్తకసంఘం ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు టీవీ శ్రీనివాస్ పైకార్యక్రమాలు నిర్వహించారు.

అన్న సమారాధన

పట్టణంలో శ్రీముత్యాలమ్మ యూత్ ఆధ్వర్యంలో దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ వేదిక వద్ద వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిర్వహించారు. పట్టణ ప్రముఖ ఆకౌంటెంట్ చేడే శ్రీరంగం, కుమారులు, యూత్ ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో ఉత్సవాలు, అన్నసమారాధన నిర్వహించారు. చేడే లక్ష్మణ, మణికుమార్, మురళీ, ప్రసాద్, నాగరాజు, ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ మణికుమార్, రమేష్, వై.శ్రీనివాసరావులు పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

ఇన్‌చార్జ్ చైర్మన్, నెట్టెం శివరామ్ హాజరు

పట్టణంలో పదో వార్డులో మఠం బజార్‌లో భక్తబృందం ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ చైర్మన్ మహ్మద్ అక్బర్, నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు నెట్టెం శివరామ్‌తో కలిసి ప్రారంభించారు. ఉత్సవాల్లో అన్న సంతర్పణ చేయటం మంచి సంప్రదాయమన్నారు.

లక్ష్మీగణపతి హోమం

యాదవబజార్‌లో కౌన్సిలర్ ఇంటూరి హైమవతి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం లక్ష్మీగణపతి హోమం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్ ఇంటూరి హైమవతి రామారావు దంపతులతో పాటు, 13 జంటలు హోమంలో పాల్గొన్నారు. అంతకుముందు గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాంపురం, యాదవబజార్ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జోరుగా నిమజ్జనాలు

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాల నిమజ్జనాలు జోరుగా సాగాయి. స్థానిక వాసవీ లైబ్రరీ వీధిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహం నిమజ్జనం ఘనంగా జరిగింది. రంగస్వామి బజార్‌లో యూత్ ఏర్పాటు చేసిన విగ్రహ నిమజ్జనం ఊరేగింపు పట్టణంలో ప్రధాన వీధుల్లో సాగింది. నియోజకవర్గంలో మంగోల్లు, మక్కపేట, ఇతర గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలను ముక్త్యాల కృష్ణానదిలో నిమజ్జనం చేసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చాయి.

- **వత్సవాయి:** మక్కపేటలో పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసి గత ఐదురోజులుగా పూజలందుకుంటున్న గణనాథులు బుధవారం ఘనంగా నిమజ్జనానికి తరలివెళ్లారు. పెద్ద విగ్రహాలతోపాటు చిన్న విగ్రహాలు సైతం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ముక్త్యాల సమీపంలో కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. దాతల సహకారంతో వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాణాసంచా ముమ్మరంగా పేల్చి ఊరేగింపు నిర్వహించారు.

- **పెనుగంచిప్రోలు:** పెనుగంచిప్రోలులోని టీడీపీ మండల కార్యాలయం వద్ద గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల ఫ్యాన్సీ డ్రస్


శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఫ్యాన్సీ డ్రస్ పోటీలలో చిన్నారులు

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని శ్రీచైతన్యటెక్నో స్కూల్‌లో ఫ్యాన్సీ డ్రస్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రీ ప్రైమరీకి చెందిన చిన్నారులు పలురకాల దుస్తులతో ప్రత్యేక వేషధారణలో ప్రదర్శనలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి సీహెచ్ మహేశ్వరి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నిమజ్జనంలో అపశ్రుతి.... వ్యక్తికి తీవ్ర గాయాలు

వత్సవాయి: నిమజ్జన కార్యక్రమానికి తరలివెళుతూ ఒక భక్తుడు గాయపడిన సంఘటన బుధవారం జరిగింది. లింగాల నుంచి వినాయక ఊరేగింపుగా వెళుతున్న వాహనంపైనుంచి ప్రమాదవశాత్తు నాగరాజు రోడ్డుపై పడ్డాడు. తీవ్రంగా గాయపడిన నాగరాజును మక్కపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం జగ్గయ్యపేటకు తరలించారు.

కల్యాణ మండపంలో ఇసుక నిల్వలు

జగ్గయ్యపేటరూరల్: మండల కేంద్రంలోని చిల్లకల్లు పాలశీతల కేంద్రం కల్యాణ మండపం ఆవరణలో పెద్ద యెత్తున నిల్వ చేసిన ఇసుకపై గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల నిర్వాహణకు ఇసుక కావాలంటే సవాలక్ష అధారాలు చూపిస్తేనే ఒక ట్రక్కు ఇసుక ఇచ్చే అధికారులు పెద్దయెత్తున ఇసుక నిల్వచేసిన పట్టించుకోక పోవడం పై అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ పోలీసులు స్పందించి డంప్ ఇసుక వివరాలను సేకరించాలని ప్రజలు డిమాండ్ చేశారు.


చిల్లకల్లులోని పాలశీతల కేంద్రం కల్యాణ మండపం ఆవరణలో డంప్ చేసిన ఇసుక నిల్వలు

దోమల నివారణకు మందు పిచికారి

మండలంలోని షేర్ మహమ్మద్‌పేటలో దోమల నివారణ కోసం సోమవారం రాత్రి ఫాగింగ్ యంత్రాల ద్వారా మందును పిచికారి చేసినట్లు సర్పంచ్ బ్రహ్మం, కార్యదర్శి మాధవి తెలిపారు. స్థానికులు తమ ఇళ్లలో నీరు నిల్వకుండా ఉండకుండా చూసుకోవాలని సూచించారు.
-జగ్గయ్యపేటరూరల్



ఘనంగా ముగిసిన తెలుగు భాషా వేడుకలు

అన్నవరం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న తెలుగు భాషా వేడుకలు మంగళవారం ముగిశాయి. తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు తెలుగు పద్యాలు, తెలుగు భాషా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయిని రామవర్ధనిని విద్యార్థినీలు ఘనంగా సత్కరించారు. -జగ్గయ్యపేటరూరల్



మద్యం దుకాణం ఎత్తివేయాలి

జగ్గయ్యపేట/జగ్గయ్యపేటరూరల్: స్థానిక 9వ వార్డులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఎత్తి వేయాలని వార్డు కౌన్సిలర్ కొర్రకూటి సైదులు ఎక్సైజ్ సీఐకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆ ప్రాంతంలో ఉన్న సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు, కళాశాల, పాఠశాలల విద్యారులు మందుబాబుల చేష్టలతో భయభ్రాంతులకు గురవుతున్నారని, జనావాసాల మధ్య ఉన్న దుకాణాన్ని ఎత్తి వేయించాలని వినతి పత్రంలో కోరారు.


వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ సైదులు

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 25వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 25వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనే రాజు - నేనే మంత్రి
తిరుమల - వివేకం
సత్యనారాయణ - అర్జున్‌రెడ్డి
మినీసత్యనారాయణ - జై జానకి నాయక

ఎంఎన్‌పాలెంలో మీ ఇంటికి మీ భూమి

నూజివీడు రూరల్ : మండలంలో ఎంఎన్‌పాలెంలో బుధవారం తహసీల్దార్ డి.వనజాక్షి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ భూమి గ్రామసభను నిర్వహించారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని ఐదు అర్జీలు, అడంగల్ సవరణ కోసం పది అర్జీలు అందాయని తహసీల్దార్ వనజాక్షి తెలిపారు. ఆర్ఐ అనిల్, సర్వేయర్ రవీంద్ర, వీఆర్వో నాగేంద్రరావు, రైతులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవం, గోపూజ



నాగలికి ప్రత్యేక పూజలు చేస్తున్న రైతులు

నూజివీడు రూరల్ : భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో పల్లెర్లమూడి గ్రామంలో బుధవారం రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలికి, గోవులకు పూజలు చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రైతులను సంఘటిత పరిచి, అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సేంద్రియ రైతులు యనమదల శ్రీనివాసరావు (స్వామి), దేవేంద్ర స్వామి దత్తు, మేడసాని విజయభాస్కర్, యనమదల వెంకట్రావు, పి. సూర్య నారాయణ, పెదర్ల దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సుంకొల్లు ఎంపీయూపీ పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులకు సత్కారం

నూజివీడు రూరల్ : కష్టపడి పని చేస్తే ఎక్కడికి వెళ్ళినా గుర్తింపు లభిస్తుందని సుంకొల్లు ఎంపీయుపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సునీత అన్నారు. ఎంపీయుపీ పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యా యులు సిహెచ్‌ఎల్ ఇందిరా రాణి, ఎం.శ్యామ్‌బాబు, ఎల్. మణికుమారి, ఎం.సత్యానందం, ఎం.లావణ్య, వి.సాయి సుధలను బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు దుశ్శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యా ర్థులు, విద్యార్ధినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చెక్కపల్లిలో 39 మందికి ఎన్టీఆర్ ఇళ్ల మంజూరు

ముసునూరు : చెక్కపల్లి గ్రామంలో 39 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ఇళ్ల మంజూరు పత్రాలను జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు బుధవారం అందజేశారు. సర్పంచ్ డోలా లక్ష్మికాంతమ్మ, వైస్ సర్పంచ్ కాటేపల్లి సత్యనారాయణ, జన్మభూమి కమిటీసభ్యులు కాటేపల్లి నాగేశ్వరరావు, కంచర్ల సత్యనారాయణ, కాపు సమాఖ్య అధ్యక్షులు గిరిబాబు పాల్గొన్నారు.

తహసీల్దార్ శోభనాపురం సందర్శన

నూజివీడు రూరల్ : శోభనాపురం గ్రామాన్ని బుధవారం తహసీల్దార్ డి.వనజాక్షి సం దర్శించారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ప్రజలు ఫిర్యాదు చేయడంతో ఆమె సందర్శించారు. రోడ్డుపక్కన వర్షపు నీరు నిల్వ ఉండి, రోడ్డుపక్కన వేసిన పేడకుప్పల వల్ల భరించలేని దుర్గంధం వస్తోందని స్థానికులు ఆమెకు వివరించారు. గ్రామకార్యదర్శి సిహెచ్ వనితతో తహసీల్దార్ డి.వనజాక్షి పారిశుధ్యం సమస్యపై మాట్లాడి పలు సూచనలు చేశారు. పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



శోభనాపురంలో పారిశుధ్య పరిస్థితిని పరిశీలిస్తున్న తహసీల్దార్ డి.వనజాక్షి

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమావేశం నేడు

నూజివీడు రూరల్ : విద్యుత్ కార్మికుల సమస్యలను చర్చించేందుకు నూజివీడులో గురువారం సమావేశం ఏర్పాటు చేసినట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ రీజనల్ అధ్యక్షుడు ఎస్.డి మూసా పిలుపునిచ్చారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 30వ తేదీ తరువాత నిరవధిక సమ్మెలోకి వెళ్ళటానికి అన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు అసోసియేషన్లు ఈనెల 6వ తేదీన విజయవాడలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించాయన్నారు. దీనిలో భాగంగా గురువారం నూజివీడు డీఈ ఆనంద్‌బాబుకు సమ్మె నోటీసు ఇవ్వనున్నట్లు తెలిపారు.



కుర్చీల వితరణ

చాట్రాయి : పోతనపల్లి యూపీ స్కూల్‌కు హెచ్‌ఎం తిరుపతయ్య రూ.4వేలు విలువైన పది కుర్చీలను వితరణగా అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాలు, పెన్నుల పంపిణీ

చాట్రాయి : చనుబండ జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు వాసవీక్లబ్, వనితాక్లబ్, సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వాసవీక్లబ్ సభ్యులు సుధాకర్, వనితాక్లబ్ అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో ఎంఆర్ వ్యాక్సినేషన్

విస్సన్నపేట : పాఠశాలల విద్యార్థులకు బుధవారం ఎం.ఆర్. వ్యాక్సిన్ వేశారు. ఏఎన్‌ఎం బుజ్జి ఆధ్వర్యంలోఎం.ఆర్ వ్యాక్సిన్ వేయగా, ఆశా వర్కర్లు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేత



ఆగిరిపల్లి : సూరవరం, కొమ్మూరు గ్రామాల్లో జరిగిన మీ ఇంటికి మీభూమి గ్రామ సభల్లో మూడు దరఖాస్తులు అందాయి. తహసీల్దార్ సిహెచ్ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఇద్దరు రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేశారు. ఆగిరిపల్లి దేవస్థానం ఈవో రాంబాబు, ఆర్ఐ పి.విజయలక్ష్మి, వీఆర్వో గణేష్ పాల్గొన్నారు.

పేదల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

ఆగిరిపల్లి : పేదల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని మండల సీపీఎం కార్యదర్శి సత్తుకోటేశ్వరరావు హెచ్చరించారు. సుందరయ్య నిలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా టీడీపీ ప్రభుత్వం ప్రజలను వం చించిందని ఆరోపించారు. ఆగిరిపల్లి గ్రామంలో 40 ఏళ్ళుగా దేవస్థానం భూములు ఆక్రమించుకున్న పేదలకు ఇళ్ళపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటవీ భూముల్లో సాగుదారులుగావున్న పేదలందరికీ పట్టాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా సీపీఎం కార్యవర్గ సభ్యులు జి.రాజు, ఎన్.ఎస్. శంకర్‌రావు, ముత్యాల నరేష్, సిహెచ్ శివ నాగరాజు, ఎస్.కెసుభానీ తదితరులు పాల్గొన్నారు.

మర్లపాలెంలో పొలం పిలుస్తోంది



చాట్రాయి: మర్లపాలెం, కొత్తగూడెం గ్రామాల్లో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏవో చిన్నసూరిబాబు రైతులతో కలిసి వరిపొలాలను పరిశీలించి జింకులోపం గమ నించారు. జింకు సల్ఫేట్ రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్గి తెగులు నివారణకు మెర్జిన్ 200 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని, ఉల్లికోడు నివారణకు కార్బోఫ్యూరాన్‌త్రీజీ గుళికలు 6 నుంచి 8 కిలోలు పొలంలో చల్లుకోవాలన్నారు. ఏఈవోలు రామకృష్ణనాయక్, సురేష్, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

చైనా వస్తువుల్ని బహిష్కరించాలి

విస్సన్నపేట : చైనా తదితర విదేశీ వస్తువులను బహిష్కరించాలని కోరుతూ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రిన్సిపాల్ ఎస్.కె సైదులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చైనా వస్తువులు వాడకం తగ్గించి, స్వదేశంలో తయారైన వస్తువులు వాడటం వల్ల దేశానికి ఆదాయం సమకూరుతాయన్నారు. ర్యాలీని హెడ్‌కానిస్టేబుల్ అన్వర్‌బాషా ప్రారంభించారు.

వంట ఏజెన్సీల ధర్నా

ముసునూరు : వంట ఏజెన్సీల నిర్వాహకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దుర్గంపుల్లారావు మాట్లాడుతూ 15 ఏళ్ళుగా కష్ట నష్టాలను ఓర్చుకుంటూ విద్యార్థులకు వండిపెడుతున్న మధ్యాహ్నం భోజన పథకం వంట ఏజెన్సీ నిర్వాహకులు, కార్మికులు కఠిన నిబంధనల మధ్య నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వంట ఏజెన్సీల సమస్యలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని తహసీల్దార్ కె.బిసీతారామ్‌కు అందజేశారు. పి.రమేష్, తోటా సత్యవతి, పుట్టపు చిట్టెమ్మ, జె.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

వరిలో ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు

ముసునూరు : గోపవరం, కాట్రేనిపాడుగ్రామాల్లో బుధవారం ఏవో బి.శివశంకర్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గోపవరంలో వరిలో ఉల్లికోడు, కాండం తొలుచు పురుగుఉన్నట్లుగా గుర్తించారు. ఉల్లికోడు నివారణకు కార్బొఫ్యూరాన్ త్రీజీ గుళికలు ఎకరానికి 8కేజీల నుంచి 10 కేజీలు వేయాలని, కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 మి.మి లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు పిచికారీ చేయాలన్నారు. కాట్రేనిపాడులో జిప్సం వేసిన వేరుశెనగపంట దిగుబడిని, వేయని పంట దిగుబడిని ఏవో పరిశీలించారు. జిప్సం వేసిన వేరుశెనగపంట అధిక దిగుబడి రావడంతో పాటు కాయల్లో నాణ్యత పెరిగిందని రైతులకు వివరించారు. ఏఈవో మురళీకృష్ణ, మీనాకుమారి, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

అగ్ని బాధితునికి అట్లూరి ట్రస్ట్ సాయం

ముసునూరు : గుళ్ళపూడి గ్రామానికి చెందిన అగ్నిబాధితుడు ఎం.సీతారామయ్యకు అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరి వెంకటరవీంద్ర రూ.5 వేలు విలువగల వంట సామాగ్రి, 25 కేజీలు బియ్యం, వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. టీడీపీ నాయకులు మందలపు బుజ్జియ్య, లక్కపాము కాంతారావు, ఊరకర్ణం జగన్‌మోహన్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వలసపల్లి రామచంద్రప్రసాద్ (రాముడు) తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 21	పచ్చిమిర్చి - రూ.22	కంద - రూ.27
బెండ - రూ. 13	బంగాళదుంప - రూ.16	క్యారెట్ - రూ.28
బీర - రూ.15	చామదుంప - రూ.28	దొండ - రూ.21
కాకర - రూ.14	ఉల్లిపాయలు - రూ.23	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.31	దోస - రూ.15	చిక్కుడు - రూ.30
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60

మృతుని కుటుంబానికి సీఎం సాయం

విస్సన్నపేట : ఉడతా వెంకటేశ్వరరావు మృతి చెందగా సీఎం సహాయనిధి నుంచి రూ.20 వేలు మంజూరైంది. మంజూరు పత్రాన్ని తహసీల్దార్ రాజ్యలక్ష్మి బుధవారం ఆమెకు అందజేశారు.

ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తేడాపై ఆగ్రహం

ఎవరికీ అన్యాయం జరగకుండా చూడాలి



ముస్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బసవా రేవతి

నూజివీడు టౌన్ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ హౌసింగ్ లబ్ధిదారుల విషయంలో అర్హులకు అన్యాయం జరిగే విధంగా అధికారులు జాబితాలు సిద్ధం చేయడంపై మున్సిపల్ కౌన్సిల్ భగ్గుమంది. నూజివీడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఛైర్‌పర్సన్ బసవా రేవతి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఎంఆర్ అప్పారావు కాలనీలో 25 ఎకరాల్లో చేపట్టనున్న జీ+3 అపార్ట్‌మెంట్‌ల లబ్ధిదారులకు సంబంధించి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వేర్వేరు జాబితాలు పెర్కొన టంపై కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వాస్తవంగా ఎమ్మార్అప్పారావు కాలనీలో ఇందిరమ్మ మూడో విడత కింద 1200 మంది లబ్ధిదారులకు నివేశన స్థలాలు మంజూరు చేయగా వాటిని రెవెన్యూ అధికారులు నేటికి చూపలేదు. ప్రస్తుతం జీ+3 అపార్ట్‌మెంట్ నిర్మాణానికి సంబంధిత భూమిని తిరిగి తీసుకున్న రెవెన్యూ అధికారులు సదరు 1200 మంది లబ్ధిదారులకు నివేశన స్థలాలు ఉన్నాయంటూ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణంలో వారిని అనర్హులుగా చూపటం తగదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నూజివీడు మున్సిపల్ పరిధిలో నివేశన గృహాలు కోరుతూ దాఖలైన దరఖాస్తుల్లో 4,200 మంది అర్హుల జాబితాను రూపొందించి రెవెన్యూ అధికారులకు పంపించగా కేవలం 3,866 మాత్రమే మంజూరయ్యాయని నూజివీడు తహసీల్దార్ పేర్కొన్నారు. మరోవైపు సర్వసభ్య సమావేశానికి తహసీల్దార్‌కు బదులుగా ఒక్కోసారి ఒక్కో అధికారిని పంపిస్తూ సమాధానాలు దాటవేయడాన్ని సైతం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, కౌన్సిలర్లు ఇందుపల్లి సత్యప్రకాష్, తవిడిశెట్టి అశోక్, శీలం రామయ్యారావు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్రసమాచారాన్ని ఇవ్వాల్సిన అధికారులు ఈ విధంగా వ్యవహరించడం తగదని వాస్తవంగా నిరుపేదలకు లబ్ధి చేకూర్చాల్సిందిపోయి విచారణల పేరుతో పథకాన్ని నీరుగార్చేలా చేయ కూడదని హితవుపలికారు. ఈ సమావేశంలో నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ అన్నే మమత, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, ఆర్‌ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



22 మందికి సీఎం సాయం చెక్కులు

నూజివీడు : ఆగిరిపల్లి మండలానికి చెందిన 22 మందికి సీఎం సహాయ నిధి నుండి రూ.7,83,290 సంబంధించిన చెక్కులను నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు బుధవారం నూజివీడు పార్టీ కార్యాలయంలో అందజేశారు. జిల్లా తెలుగురైతు అధ్యక్షులు శివ రామకృష్ణ, ఆగిరిపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు కొండా మంగయ్య, ఎన్.రామారావు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ

బెల్ట్‌షాపుల నివారణకు స్పెషల్ డ్రైవ్

జె.శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ (నూజివీడు రూరల్)



ప్రశ్న : నూజివీడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్టుషాపుల నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : ప్రభుత్వ పాలసీ ప్రకారం గతంలో బెల్టు కేసుల్లో నిందితులుగా ఉన్న 250 మందిని బైండోవర్ చేశారు. అనధికార మద్యం విక్రయాలు చేస్తున్న కొందరు అనుమానితులపై 109 ప్రకారం కేసులు నమోదు చేస్తున్నాం. బెల్టుషాపుల నివారణ కు ఆగిరిపల్లి, ముసునూరు, నూజివీడు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకడ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న: ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో ఎన్ని మద్యం షాపుల్లో పర్మిట్ రూమ్‌లు ఉన్నాయి?

జవాబు : నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు మండలాల్లో 13 మద్యం దుకాణాల్లో పర్మిట్ రూమ్‌లు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.5లక్షలు కట్టించుకుని అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. మద్యం షాపులు అనధికార మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు కూడా రద్దుచేస్తాం.

ప్రశ్న : నూజివీడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్ని బార్లు, మద్యం దుకాణాలు ఉన్నాయి?

జవాబు : ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆగిరిపల్లి, ముసునూరు, నూజివీడు మండలాల పరిధిలో 13 మద్యం దుకాణాలు, మూడు బార్లు ఉన్నాయి. గత ఏడాది కంటే వీటి ద్వారా 30.99 శాతం ఆదాయం పెరిగింది.



చవితి పందిరిలో అన్నదానం

భారీ అన్న సమారాధన

నూజివీడు టౌన్: గణపతి నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని నూజివీడు ఆర్.ఆర్.పేటలోని పి.వి. నరసింహారావు పార్కులో సోమవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆర్.ఆర్.పేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు నాలుగు వేల మందికి అన్నదానం చేశారు. నూజివీడు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు బర్మావతు మల్లేశ్వరరావు, శేషు, దుర్గాశ్యామ్, బాణావతు కోటి, రంగారావు, సాయి, నాగు, బాలాజీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంఏవై, జీ+3 ఇళ్లు పేదలకు భారం కాకూడదు



గృహాల మంజూరుపై ఆర్డీవోతో చర్చిస్తున్న నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్

నూజివీడు : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పీఎంఏఐ), ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ఇళ్ల పేదలకు భారం కాకూడదని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. నిరుపేదలు లక్షలాది రూపాయలు తమ వాటాలుగా చెల్లించాల్సిన పరిస్థితిలో ఆ పథకాలు నిర్వీర్యమయ్యే పరి స్థితి ఉందని ఆయన సోమవారం ఆర్డీవో రంగయ్య దృష్టికి తీసుకు వచ్చారు. ఎంఆర్ అప్పారావు కాలనీలో నిర్మించ తలపెట్టిన జీ+3 ఇళ్ల నిర్మాణం విషయమై ఆర్డీవోతో ఆయన సమావేశం అయ్యారు. ఎం ఆర్ అప్పారావుకాలనీలో నివేశన స్థలాలను కోల్పోతున్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదే సందర్భంలో 300, 460 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు విభాగాలుగా చేపట్టిన అపార్ట్‌మెంట్‌ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారుల తన వాటా చెల్లింపులో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. నూజివీడు పట్టణంలో భారీగా నివాస గృహాల మంజూరు కోరుతూ దరఖాస్తులు రాగా, అపార్ట్‌మెంట్‌ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. అయితే లబ్ధిదారుల వాటా కింద కట్టాల్సిన మొత్తానికి బ్యాంకు నుంచి రుణాలు అందించటం జరుగుతుందని ఆర్డీవో రంగయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కు వివరించారు. ఈ సమావేశంలో నూజివీడు మున్సిపల్ కో-ఆప్షన్‌సభ్యులు, మాజీ ఛైర్మన్ బసవా భాస్కరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు సురేష్, రూత్‌మెర్సీ, వైసీపీ నాయకులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కండెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.

ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.

స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఇఏ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఇబి), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్‌ఎఓ, ఐఎన్‌బిఓ, ఐఎన్‌సిహెచ్‌ఓ, ఐఎన్‌జెఎస్‌ఓ, ఐఎన్‌పిహెచ్‌ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-అర్జున్‌రెడ్డి
న్యూప్యాలెస్ - నేనేరాజు నేనే మంత్రి
శ్రీకృష్ణా - వివేకం
వెంకట్రామా - జయ జానకి నాయక



సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు



కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

14 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

తిరువూరు : చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి అధ్యక్షతన బుధవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో 14 అంశాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపల్ అత్యవసర సమావేశం బుధవారం పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించారు. ప్రతిపక్ష వైసీపీ సభ్యులు సస్పెన్షకు గురైన తర్వాత జరిగిన ఈ సమావేశంలో ఎటువంటి చర్చ లేకుండానే దాదాపు అన్ని అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం గమనార్హం. గతనెల జరిగిన మున్సిపల్ సమావేశంలో సమావేశం జరగకుండ అడ్డుకుంటున్నారని, అధికార కౌన్సిలర్ల పట్ల అమర్యాదగా ప్రవర్తించారని పేర్కొంటూ చైర్‌పర్సన్ ప్రతిపక్ష వైసీపీ సభ్యులు ఐదుగురిని మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు. సస్పెండైన ప్రతిపక్ష కౌన్సిలర్లు సభకు హాజరై సభకు అటంకం కల్గిస్తారనే అనుమానంతో పాలకవర్గం పోలీసు రక్షణ కోరడంతో ఇన్ చార్జి ఎస్సై మోహనరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అక్రమ ట్యాప్ కనెక్షన్లు, తాగునీటి పైపులైను రిపేర్లు, కంపోస్ట్ ఎరువు, బయోగ్యాస్ ఉత్పత్తి తదితర అంశాలపై సభ్యులు చర్చించారు. కమిషనర్ జి.రఘుకుమార్, ఏఈ వెంకటేశ్వరరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపర్చాలి

పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడంతో ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని సీపీఎం నాయకులు బుధవారం కమిషనర్ రఘుకుమార్‌కు వినతిపత్రం అందించారు. పట్టణంలో డ్రైనేజిలు లేకపోవటం సుందరయ్యకాలనీ, భగత్‌సింగ్ నగర్, జన్మభూమి రోడ్డు తదితర ప్రాంతాల్లో మురుగు నీరు నిలిచి పరిసరాలు దుర్గంధ భరితంగా మారాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈప్రాంతాల్లో ప్రతి ఇంటిలో జ్వరపీడితులు ఉన్నారన్నారు. మునిసిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, పట్టణంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. సీపీఎం నాయకులు ఎస్‌వి.భద్రం, నూకల సత్యనారాయణ, లక్ష్మణ, పంతంగి శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు తదితరులు కమిషనర్‌కు వినతి పత్రం అందించారు.



సమావేశపు హాల్ వద్ద పోలీస్ బందోబస్తు

లింగాల, గంపలగూడెంలో మీ ఇంటికి మీ భూమి



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ వై.వి.ప్రసన్నలక్ష్మీ

గంపలగూడెం : లింగాల, గంపలగూడెంలలో కార్యాలయాల వద్ద రెవెన్యూ అధికారులు బుధవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహించారు. రైతులు లింగాలలో 21, గంపల గూడెంలో 20 అర్జీలను రెవిన్యూ అధికారులకు అందజేశారు. తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ పాస్ పుస్తకాలకు సంబంధించి తప్పు ఒప్పులు ఏమైనా ఉంటే గ్రామసభల్లో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్ సురేష్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు, సర్పంచ్ విశ్వేశ్వరరావు, రేగళ్ళ వీరారెడ్డి, వీఆర్వో షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి నిమజ్జనం



వినాయకుడి ఊరేగింపు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్ తదితరులు

తిరువూరు : స్థానిక మునిసిపల్ కార్యాలయం ఆవరణలో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మట్టిగణపతి విగ్రహానికి బుధవారం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, కమిషనర్ రఘుకుమార్, ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. డప్పుకళాకారులు విన్యాసం మధ్య ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాళ్ళా లక్ష్మి, రామవరపు లక్ష్మణరావు, మురళి, షేక్ కరీమ్, మునిసిపల్ కార్యాలయం సిబ్బంది, శానిటరి వర్కర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ విద్యాలయం రేపటి నుంచి

గంపలగూడెం : సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ విద్యాలయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలల్లో సమయపాలన పాటించడం లేదనే సమాచారం ఉన్నందున ప్రత్యేక తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్‌విధానంలో హాజరువేసి ఉపాధ్యాయులు బయట తిరుగుతున్నట్లు తెలుస్తోందని, పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వారానికి తప్పనిసరిగా మూడు గుడ్లు ఇవ్వాల్సిందేనని, అందులో ఎలాంటి మినహాయింపు లేదన్నారు. కౌన్సెలింగ్‌లో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సలహాలు తీసుకుని వాటిని అమలుచేసి మంచి ఫలితాలు రాబట్టాలని ఆయన కోరారు. ఎంఈవో సోమశేఖరనాయక్, సీఆర్పీలు అచ్చారావు, గోపాలకృష్ణ, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



క్వార్టర్స్ పిచ్చిమొక్కల తొలగింపు

ఎ.కొండూరు : పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో పేరుకు పోయిన చెత్తను ఎస్సై ఎం. కన్నప్ప రాజు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం తొలగించారు. ప్రభుత్వం పిలుపుమేరకు తమ పరిసరాలను తామే పరిశుభ్రం చేసుకోవాలనే లక్ష్యంతో క్వార్టర్స్‌లోని సిబ్బంది పిచ్చిమొక్కలు తొలగించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది రమేష్, శంకర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందజేస్తున్న ఎంపీపీ, ఎంఈవో

ప్రతిభ అవార్డుల అందజేత

ఎ.కొండూరు : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక జీపీఏ సాధించి విద్యార్థులకు ప్రతిభ అవార్డులను స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంపీపీ వాసం మునియ్య చేతుల మీదుగా అందజేశారు. ఆరుగురు విద్యార్థుల ట్యాబ్‌లను ఎంపీపీ వాసం మునియ్య అందజేశారు. మునియ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మంచి విద్య అందుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు కార్పోరేట్ పాఠశాలలపై మోజు తగ్గించుకోవాలని సూచించారు. లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ఎంఈవో ఎం.రాజశేఖర్, సీఆర్పీలు నాగపండు, పాపారావు, తదితరులు ఉన్నారు.



పరీక్ష పర్యవేక్షిస్తున్న ఎంఈవో రామకృష్ణ

చేతి రాత సామర్థ్య పరీక్ష

తిరువూరు : ఆంజనేయపురం మండల పరిషత్ పాఠశాలలో చిట్టి చేతులు-చక్కని రాతలు కార్యక్రమంలో భాగంగా బుధవారం చేతివ్రాత సామర్థ్యం పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షను ఎంఈవో సిహెచ్.రామకృష్ణ పర్యవేక్షించారు. ఇటువంటి పరీక్షలు నైపుణ్యం పెంచుతాయన్నారు. పాఠశాల హెచ్‌యం.జె.రాంబాబు, ఉపాధ్యాయినీ జయ తదితరులు పాల్గొన్నారు.



సంగీత విభావరి నిర్వహిస్తున్న చిన్నారులు

శ్రీవాహినిలో సంగీత విభావరి

తిరువూరు : గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన గణపతి పందిరిలో చిన్నారులు భక్తిగీతల సంగీత విభావరి నిర్వహించారు. సాయితేజ సంగీత అకాడమి విద్యార్థులు కీబోర్డుపై పలు భక్తిగీతాలు ఆలపించారు. గురువారం సాయంత్ర శ్రీవేంకటేశ్వరస్వామి గానామృతం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రంగానాగేంద్రబాబు తెలిపారు.